ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 117 పేజీలు: 10+4 వెల: 6.50



ఎక్సైజ్ శాఖలో బదిలీలకు రంగం సిద్ధం 5లో

50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం: కెటిఆర్ 7లో


# విజేత కోల్‌కతా

## ఐపిఎల్ -17 ఫైనల్లో 8 వికెట్ల తేడాతో ఘన విజయం

### హైదరాబాద్ ఘోర ఓటమి

### 113 పరుగులకే ఆలౌట్ అయిన ఆరెంజ్ ఆర్మీ



**చెన్నై, మే 26:** ఐపిఎల్ 17వ సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ విజేతగా నిలిచింది. అటుబౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌లలో తన సత్తాచూపించిన కోల్‌కత్తాజట్టు చేపాక్ స్టేడియంవేదికగా జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఏకపక్షంగా విజయం సాధించింది. స్వల్పఛేదనలో వెంకటేశ్ అయ్యర్ 52 పరుగులతో మెరుపు అర్థసెంచరీచేసాడు. ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందిన కోల్‌కత్తాకు ఐపిఎల్ >>2

# రూ.200 కోట్లతో కొంటే 2వేల కోట్ల అవినీతి ఎలా?

## ఆధారాలు చూపకపోతే ఊరుకోను

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరిక



**హైదరాబాద్, మే 26,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్ళు చేసింది ఇప్పటి వరకు రూ.200 కోట్లు అయితే రూ.2వేల కోట్ల అవినీతి ఎలాసాధ్యమవుతుంది, బిజెపి,బిఆర్‌ఎస్ డిఫాల్టర్ మిల్లర్లతో కుమ్మక్కై మా ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని పౌరసరఫరాలు,నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రంలో తాలు తరుగు పేరుతో బిజెపి పాలిత రాష్ట్రాలో దగా చేస్తున్నారని రైతుకున్యాయం చేయడానికి కృషిచేస్తున్న నేను వెయ్యికోట్లు తీసుకున్నానని >>2

## 'కూటమి'వస్తే రైతుకు

# మేలు

### కనీస మద్దతు ధర అందిస్తాం: డిప్యూటీ సిఎం భట్టి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే26:** ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చట్టబద్ధంగా రైతులకు కనీస మద్దతు ధర అందిస్తామని తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో ప్రసంగించారు. దేశంలో వరి,పత్తి,చెరకు రైతులకు మద్దతు ధర లభించడం లేదని, ప్రధాని మోడీ నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతుల ధనాన్ని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశంలోని నిరుద్యోగులకు అప్రెంటిషిప్ హక్కు కల్పిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తామన్నారు. దేశంలోని పట్టభద్రులు,డిప్లొమా చేసిన వారందర్నీ ఈ పరిధిలోకి తీసుకొస్తామన్నారు. దేశంలోని పబ్లిక్,ప్రైవేటు సెక్టార్లలో సుమారు 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఆగస్టు 15లోపు ఇండియా కూటమి ఈ ఉద్యోగాలను భర్తీ చేస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.ప్రభుత్వం కార్యాలయాలు, ప్రభుత్వ వర్సిటీలు, కళాశాలు,పాఠశాలలు,ఆసుపత్రుల్లో నిరుద్యోగులకు >>2

# ఈదురు గాలులు.. వర్ష బీభత్సం

## రాష్ట్రంలో 11 మంది మృత్యువాత



ఆదివారం వనస్థలిపురలో ఈదురుగాలులకు కారు, ఆటోపై కూలిన చెట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే26:** తెలంగాణని పలు జిల్లాల్లో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు,ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వర్షాలకు వేర్వేరు ఘటనలో 11 మంది మృతి చెందారు. ఈదురు గాలులకు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఏడుగురు మృత్యువాత పడ్డారు. మేడ్చల్‌లో చెట్టుకూలి ఇద్దరు మృతి చెందారు. సిద్దిపేట జిల్లాలోనూ వర్షాలకు గోడకూలి మరో ఇద్దరు ప్రణాలు వదిలారు. నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కూలి పదేళ్ల చిన్నారి సహా నలుగురు మృతి చెందారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరులో జరిగింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలు కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు శివారులో సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో వ్యవసాయ పొలంలో నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కిందకు అక్కడే పని చేస్తున్న 9 మంది వెళ్లారు. గాలి బలంగా వీయడంతో షెడ్డుపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ఒక్కసారిగా నిర్మాణంలో ఉన్న గోడ కూలిపోయింది. దీంతో గోడ పక్కనే ఉన్న యజమాని మల్లేష్,అతని పదేళ్ల కుమార్తె సహా అక్కడ పనిచేసే మరో ఇద్దరు కూలీలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి గాయాలు కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో విషాధ ఛాయలు చోటు చేసుకున్నాయి. మృతదేహాలను జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఇదే జిల్లాలో తెలకపల్లి మండలం కేంద్రంలో లింగాల రోడ్డులో పిడుగుపాటుకు గురై 13 ఏళ్ల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరోవైపు బిజినెపల్లి మండలం నందివడ్డేమాన్ గ్రామంలో కూడా పిడుగుపాటుకు మరో వ్యక్తి చనిపోయారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మంతటి చౌరస్తాలో కారులో కూర్చున్న వేణుగోపాల్‌పై పక్కనే ఉన్న రేకుల షెడ్డు కూలి ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మరోవైపు మేడ్చల్ జిల్లా కీసర మండలంలోనూ గాలులు >>2

### నాగర్‌కర్నూల్, మేడ్చల్, సిద్దిపేటలో ప్రాణనష్టం


### కామారెడ్డిలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలమట్టం

# నేడు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

## మల్లన్న, ప్రేమేందర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి మధ్య పోటీ

### బరిలో 52 మంది అభ్యర్థులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే26:** నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నేడు(సోమవారం) పోలింగ్ జరగనుంది. ఉమ్మడి జిల్లాలైన వరంగల్,ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించిఉన్న ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో మొత్తం 4.63లక్షల మంది పట్టభద్రులు తమ ఓటుు హక్కును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బిజెపి తరఫున ప్రేమేందర్‌రెడ్డి,బిఆర్‌ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్‌రెడ్డి బరిలోకిదిగిన విషయం తెలిసిందే. మొత్తం 52 మంది పోటీలో ఉన్నారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ కూడా విస్తృతంగా ప్రచారం చేశారు. 27వ తేదీ ఉదయం >>2



చెన్నైలో ఆదివారం జరిగిన ఐపిఎల్ ఫైనల్లో గెలుపు అనంతరం కోల్‌కతా జట్టు సభ్యులు

# విజేత కోల్‌కతా

>> సీజన్‌లో మూడో టైటిల్ దక్కించుకుంది. తొలుత ఆండ్రూ రస్సెల్, మిచెల్‌స్టార్క్ బంతితో బెంబేలెత్తించారు. ఐపిఎల్ ఫైనల్‌లో అత్యల్ప స్కోరుకు హైదరాబాద్ ఆలౌట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన కోల్‌కత్తాజట్టులో ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ 39 వెంకటేశ్ అయ్యర్ 52 పరుగులుచేసి నాటౌట్‌గా సుడిగాలి ఇన్నింగ్స్ ఆడారు. దాంతో ఐపిఎల్ ఫైనల్ చరిత్రలోనే అతితక్కువ స్కోరింగ్ నమోదయిన మ్యాచ్‌లోకోల్‌కత్తా విజయభేరిమోగించి ట్రోఫీని కైవసంచేసుకుంది. 57 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని నమోదు చేయడం విశేషం. జట్టులో సునీల్ నరైన్ 11 పరుగులవద్ద ఔట్ కాగా 102 పరుగులవద్ద రహనుల్లా గుర్బాజ్ ఔట్ అయ్యారు. తదనంతరం వచ్చిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఆరుపరుగులుచేయడంతోనే మ్యాచ్ పూర్తయింది. ఫైనల్‌వరకూ దూసుకువచ్చిన సన్‌రైజర్స్‌కు ఫైనల్ మ్యాచ్‌లో భంగపాటు తప్పలేదు. ఓపెనర్‌గా వచ్చిన అభిషేక్‌శర్మ రెండుపరుగులకే ఔట్‌కాగా ట్రావిస్‌హెడ్ డకౌట్ అయ్యారు.తర్వాత వచ్చిన రాహుల్‌త్రిపాఠి తొమ్మిదిపరుగులు మాత్రమే చేయగలిగారు. మిచెల్‌స్టార్క్ బతింలో రమన్‌దీప్ అద్భుత క్యాచ్‌కు ఔట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఎయిడెన్ మార్‌క్రమ్23 బంతుల్లో 20 పరుగులువరకూ చేసినా ఆండ్రీ రస్సెల్ విసిరిన బంతికి భారీ పరుగుచేయబోయి మిచెల్ స్టార్క్‌కు క్యాచ్ ఔట్ అయ్యాడు. తెలుగు యువకుడు నితీష్‌కుమార్‌రెడ్డి పది బంతుల్లో 13పరుగులుచేసి వర్షిత్‌కిదొరికిపోయాడు. అయితే హర్షిత్‌రాణా బౌలింగ్‌లో రహమానుల్లాగుర్బాజ్ చేతికిచిక్కి ఔట్ అయ్యాడు. తదనంతరం వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ 17 బంతుల్లో 16 పరుగులుచేసినా రాణా బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అలాగే షహబాజ్ అహ్మద్ ఎనిమిది పరుగులవద్దనే సునీల్‌నరైన్‌చేతికి చిక్కాడు. అబ్దుల్‌సమద్ నాలుగు బంతుల్లో నాలుగేనాలుగుపరుగులుచేసి రహమానుల్లాగుర్బాజ్‌క్యాచ్‌కు పెవిలియన్‌చేరాడు. ఇక కెప్టెన్ పాట్‌కమిన్స్ 19 బంతుల్లో 24 పరుగులుచేసాడు. ఆండ్రూరస్సెల్ బంతికి మిచెల్‌స్టార్క్‌క్యాచ్ ఔట్ అయ్యాడు. ఇక జయదేవ్ ఉనద్కత్ అయితే సునీల్ నరైన్ బంతికి ఎల్బీగా ఔట్ అయ్యాడు. చివరగా వచ్చిన భువనేశ్వర్‌కుమార్ పరుగులుతీసేలోపే ఆలౌట్ కావడంతో మ్యాచ్‌ఫలితం ఫైనల్‌లో ఆయిందని తెలిపోయింది. కోల్‌కత్తా నైట్ రైడర్స్ జట్టు ఆడుతూ పాడుతూ ట్రోఫీని కైవసంచేసుకోగలిగింది. సన్‌రైజర్స్ జట్టులో ఎయిడెన్‌మార్క్‌రమ్ 20, నితీష్‌కుమార్‌రెడ్డి 13,హెన్రిచ్‌క్లాసెన్ 16, కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ 24 పరుగులు మినహా ఇతర బ్యాటర్లందరూ తీవ్ర నిరాశకు గురిచేసారు. ఎన్నో ఆశలతో స్టేడియం క్రిక్కిరిసిన సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌ను ఈసారి ఆరెంజ్ ఆర్మీ నిరాశకు గురిచేసింది. 17వ సీజన్‌లో ఎన్నో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు జరిగాయి. చివరి ఓవర్‌ట్రిల్లర్లు అనేకం చోటుచేసుకున్నాయి. దాంతో ఫైనల్ మ్యాచ్‌అనగానే పవర్ హిట్టర్లవిధ్వంసం చివరి ఓవర్ ఉత్కంఠ రికార్డ్‌ఛేజింగ్ ఉంటుందని భావించినఅభిమానులను హైదరాబాద్ జట్టు తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. చేపాక్‌స్టేడియంలో కోల్‌కత్తా బౌలర్లు రికార్డుబ్రేకర్ సన్‌రైజర్స్‌జట్టును ఒక ఆట ఆడుకున్నారు. దీనితో హైదరాబాద్ తొలుత బ్యాటింగ్‌చేపట్టి 113 పరుగులకే కుప్పకూలింది. తదనంతరం బ్యాటింగ్‌కుదిగిన కెకెఆర్ జట్టు బ్యాటర్లు ఆరెంజ్ ఆర్మీని ఓ ఆట ఆడుకున్నారు. తొమ్మిది ఓవర్లకే వందపరుగులు దాటించేసారు. పవర్‌ప్లే తర్వాతకూడా గుర్బాజ్, అయ్యర్‌లు జోరు తగ్గించలేదు. షాబాద్ బౌలింగ్‌లో గుర్బాజ్ సిక్సర్ బాదడంతో కోల్‌కత్తా స్కోరు వంద దాటింది. తర్వాత బంతికే గుర్బాజ్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. కోల్‌కత్తా విజయానికి12 పరుగులు కావాల్సి ఉంది. షాబాజ్ వేసిన 11వ ఓవర్‌మూడో బంతికి వెంకటేశ్ సింగిల్‌తీసాడు. దాంతో ఎనిమిది వికెట్లతో కోల్‌కత్తా విక్టరీనమోదుచేసి ట్రోఫీ చేజిక్కించుకుంది. ఐసిసి ట్రోఫీల కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ సారథ్యంలో కప్పుకొట్టాలనుకున్న సన్‌రైజర్స్ ఆశలునెరవేరలేదు. జట్టు సిఇఒ కావ్యామారన్ తీవ్ర నిరుత్సాహానికి గురయింది.

## వారం - వర్జ్యం

తేది : 27-05-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
చవితి సా.4.54,
పూర్వాషాఢ ఉ.10.13
వర్జ్యం సా.5.59-7.33
దు.మ.12.39-1.31, 2) మ.3.15-4.07
శుభసమయం ఉ.9.00-9.30,
సా.7.45-8.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన విషయాలను తెలుసుకుంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** ఋణ వత్తిడుల నుండి బయట పడతారు.నూతన మిత్రులు పరిచయమై మాట సహాయం అందిస్తారు.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం :** కుటుంబంలో సమస్యలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం పొందుతారు.

**కన్య :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. అనుకోని అహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** సన్నిహితులలో ఏర్పడిన తగాదాలు తీరతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**మకరం:**విందు, వినోదాలలో ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు..

**మీనం :** ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేడు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

>> 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. మొత్తం 4లక్షల 63వేల,839 మంది పట్టభద్రులు ఓటర్లుగా ఉన్నారు. వీరిలో పురుషులు 2,88,189 మంది, మహిళలు 1,75,645 మంది కాగా ఇతరులు ఐదుగురు ఉన్నారు. ఎమ్మెల్సీ స్థానంలో పాగా వేసేందుకు గట్టిగా అభ్యర్థులు ప్రచారాలు నిర్వహించుకున్నారు. తీన్మార్ మల్లన్న గెలిపించేందుకు కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్,నల్లగొండ,ఖమ్మం జిల్లాల్లో కాంగ్రెస్ అత్యధికంగా ఎమ్మెల్యే సీట్ల సాధించిన నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను గెలవడం కూడా అవసరంగా భావిస్తోంది. శాసనమండలిలో కాంగ్రెస్ సభ్యులు తక్కువ సంఖ్యలో ఉన్నారు. దీంతో ఎమ్మెల్సీ సంఖ్య పెంచుకోవడం కాంగ్రెస్ అత్యవసరంగా భావిస్తోంది. కాంగ్రెస్ తరఫున 12 జిల్లాల పరిధిలో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి మద్దతు కోరుతూ లెఫ్ట్ పార్టీలు,తెలంగాణ జన సమితి నేతలతో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించారు. బిఆర్‌ఎస్‌కు కూడా అంతే అవసరం. అసలు ఈ ఎన్నికల వచ్చింది పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో, ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బిఆర్‌ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. మాజీ మంత్రులు కెటిఆర్,హరీశ్‌రావులు ప్రచారం చేశారు. బిజెపి తరఫున బరిలోకి దిగిన ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా ఏకంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కూడా ప్రచారం చేశారు. ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలనే నినాదాన్ని రెండు పార్టీలు అందుకున్నాయి. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలోపై చేయి సాధించాలని మూడు పార్టీలు తీవ్ర యత్నాలు చేస్తున్నాయి. జూన్ 5న ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలక్షన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఎడమ చేతి చూపుడు వేలుకు సిరా గుర్తు అలాగే ఉంది. అయితే, క్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎడమ చేయి మధ్య వేలికి సిరా గుర్తు వేయాలని ఈసీ పోలింగ్ సిబ్బందికి సూచించింది. బ్యాలెట్ పత్రాలపై ఉండే అభ్యర్థులను ప్రాధాన్య క్రమంలో ఎంచుకోవాల్సి ఉంటుంది.

# ఈదురు గాలులు.. వర్ష బీభత్సం

>> ఉద్ధృతంగా వీచాయి. గాలి దుమారంతో కూడిన వర్షాల కారణంగా రోడ్డు పక్కన ఉన్న చెట్లు విరిగిపోయి మీద పడటంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. తిమ్మాయిపల్లి గ్రామ సమీపంలోని కిసర నుంచి షామీర్‌పేట వైపు వెళ్లే రోడ్డు పక్కన ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. వారిపై చెట్టు పడింది. దీంతో వారిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆ వ్యక్తిని ఈసిఐఎల్‌లోని ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. వారిద్దరూ యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలానికి చెందిన నాగిరెడ్డి రామ్‌రెడ్డి(48), ధనుంజయ(45)లుగా గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతులు శామీర్‌పేటలోని ఓ న్యాయవాదిని కలిసేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. అలాగే మరోవైపు కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంతో పాటు మండలంలోని బోర్ల,తాడ్కోల్ బుడిమి,కొత్తబాది తదితర గ్రామాలలో వీచిన ఈదురు గాలులకు తీవ్రనష్టం వాటిల్లింది. ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులతో గ్రామాలలోని పలు నివాసపు గుడిసెలు,ఇళ్ల పైకప్పులు,రేకుల షెడ్లు పైకి లేచిపోయాయి. భారీ వృక్షాలు నేల మట్టం అయ్యాయి. బోర్ల గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగి నేలపై పడ్డాయి. విద్యుత్ అధికారులు సరఫరా నిలిపివేయడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ప్రజలు మాత్రం తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హైదరాబాద్ నగరంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది, ఎల్బీనగర్,,కాచిగూడ,నల్లకుంట,ఉప్పల్,మన్సురాబాద్,మల్కాజిగిరిలలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. హయత్‌నగర్ ప్రాంతంలో ఈదురుగాలుల ధాటికి రేకులు,గుడిసెలు ఎగిరిపోయాయి. రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంలో భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఈ ఘటనలో గణేష్ దేవాలయం ప్రాంగణంలోని చెట్టు పడటంతో కారు,ఆటో స్వల్పంగా ధ్వంసం అయ్యాయి. అదే విధంగా ఎన్జీవోస్ కాలనీ ప్రధాన రహదారిపై,రైతు బజార్ సమీపంలో పార్క్,గుడాసాయినగర్,సత్యనగర్‌లలో భారీ చెట్లు పడిపోవడం,పలు చోట్ల ఈదురుగాలులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జిహెచ్‌ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. గాలి దుమారం,ఉరుములు మెరుపులతో కూడిన వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమయంలో బయట ఎవరూ తిరగవద్దని అధికారులు కోరుతున్నారు.



కీసరలో రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టును తొలగిస్తున్న దృశ్యం

మరోవైపు పడమర,వాయువ్య దిశల్లో తక్కువ ఎత్తులో గాలులు వీస్తున్నట్లు ఐఎండి వెల్లడించింది. శనివారం ఆగ్నేయ రాజస్థాన్‌లో ప్రారంభమై మధ్యప్రదేశ్,విదర్భ మీదుగా తెలంగాణ వరకు సముద్ర మట్టానికి 0.9 కి.మీ. ఎత్తులో కొనసాగిన ద్రోణి క్రమేపీ ఆదివారం బలహీనపడింది. దీని ఫలితంగానే రాష్ట్రంలో ఈదురు గాలులు వీచాయి. కాగా,నైరుతి రుతుపవనాలు నైరుతి,ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

# క్షీరసాగర్ గ్రామంలో గోడ కూలి ఇద్దరు మృతి

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:** అకాల వర్షం ఈదురు గాలులకు రెండు నిండు ప్రాణాలు బలైపోయిన సంఘటన క్షీరసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది.ములుగు మండలం ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన గౌరి శంకర్ (36),భాగ్యమ్మ (34)తో పాటు గంగా మాధవి,శ్వేత,ఇంద్రజ,సునితలు కలిసి ఆదివారం చుట్టపు చూపుగ మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామానికి చెందిన బలిజ శ్రీనివాస్ ఇంటికి వచ్చారు.ఇంటి వద్ద నుండి పొలం వద్దకు వెళ్లగా సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో పొలం వద్ద నుండి ఇంటికి వెళు_న్న క్రమంలో మార్గమధ్యంలో ఉన్న పౌల్ట్రీ ఫామ్ వద్ద వర్షానికి తడవకుండా నిలబడ్డారు.దీంతో తీవ్రమైన గాలులు,వర్షం కురవడంతో పౌల్ట్రీఫార్మ్ రేకులతో సహా గోడ కూలడంతో అక్కడే ఉన్న గౌరి శంకర్,భాగ్యమ్మ అక్కడికక్కడే మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని వెంటనే సమీపంలోని ఆర్‌వీఎం ఆసుపత్రికి తరలించారు.ఇందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం దీంతో క్షీరసాగర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



రాజ్‌కోట్ గేమింగ్‌జోన్‌లో జరిగిన అగ్ని ప్రమాద శిథిలాలను ఆదివారం తొలగిస్తున్న సిబ్బంది

# ‘నిమ్స్’ పేదల దేవాలయం

## బాణం తొలగింపు ఘటనపై సిఎం రేవంత్ ఆసక్తికర ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే26:** ప్రమాదవశాత్తు ఛాతిలో బాణం దిగి దాదాపు గుండెకు దగ్గరగా చేరిన ఆ బాణంను తొలగించి ఒక ఆదివాసీ యువకుడిని ప్రాణాపాయస్థితినుంచి నిమ్స్ వైద్యులు కాపాడారు. చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌కుచెందిన గుత్తికొయ గిరిజన తెగకు చెందిన సోదినందాకు ప్రమాదవశాత్తు ఛాతిలో బాణం గుచ్చుకోగా మొదట భద్రాచలం ఏరియా ఆసుపత్రి,అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు,గాంధీకి రాగా చివరికి నిమ్స్‌డాక్టర్లు ఆపరేషన్ చేసి బాణాన్ని తొలగించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం కుదుటపడుతున్నట్లు సమాచారం.అయితేనిమ్స్ వైద్యులు అతనిని ప్రత్యేక కేసుగా పరిగణించి ఫ్రీగా ట్రీట్‌మెంట్ చేశారు. దీంతో వైద్యులపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ సైతం నిమ్స్ వైద్యులపై ప్రసంశలు కురిపించారు. ప్రాణాపాయం లేకుండా చాకచక్యంగా బాణాన్ని తొలగించారని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కితాబు ఇచ్చారు. గిరిజన యువకుడు సోదినంద ఛాతి భాగం లో దిగిన బాణాన్ని చాకచక్యంగా అత్యంత నిపుణతతో తొలగించి నిండు ప్రాణం కాపాడిన నిమ్స్ వైద్య బృందానికి సిఎం అభినందనలు తెలిపారు. సామాన్య ప్రజల్లో నిమ్స్ ఆసుపత్రి పట్ల ఉన్న నమ్మకాన్ని మరోసారి రుజువు చేశారన్నారు. భవిష్యత్‌లో నిమ్స్ మరింత విస్తృతంగా వైద్య సేవలు అందించి, పేదల దేవాలయంగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# ‘కూటమి’వస్తే రైతుకు మేలు

>> ఉపాధి కల్పిస్తామన్నారు. కోట్లాది మంది నిరుద్యోగుల ఖాతాల్లో ఏడాదికి రూ.లక్ష నగదును జమ చేస్తామన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు ఇస్తున్న రోజువారి కూలీ... రూ.250ని రూ.400కు పెంచడంతో పాటు ఆశా వర్కర్ల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పారు. గత పదేళ్ల వ్యవధిలో ప్రధాని మోడీ 25 మందికి సంబంధించిన రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని, ఆ డబ్బుతో 24 ఏళ్ల పాటు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయొచ్చని చెప్పారు. బిజెపి ప్రభుత్వం 25 మందిని కుబేరులని చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది దేశ ప్రజల్ని లక్షలాధికారులను చేస్తుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్‌ను చూసి బిజెపి భయపడుతోందని అందుకే కాంగ్రెస్ నేతల్ని టార్గెట్ చేస్తూ మోదీ విమర్శలు చేస్తున్నారని అన్నారు.

# జయ జయహే తెలంగాణ గీతంలో స్వల్ప మార్పులు

## కీరవాణి స్టూడియోకు వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే26:** రాయదుర్గంలోని ఎంఎం కీరవాణి స్టూడియోను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శించారు. 'జయ జయహే తెలంగాణ' గీతంలో స్వల్ప మార్పులు,చేర్పులు చేస్తున్నందున అందుకు సంబంధించి ప్రముఖ కవి అందెశ్రీ,సంగీత దర్శకులు కీరవాణితో చర్చించేందుకు సిఎం... నేరుగా ఆయన స్టూడియోకు వెళ్లారు. ఇప్పటి వరకు ఉన్న తెలంగాణ గీతంలో స్వల్ప మార్పులు.. చేర్పులు చేసే కార్యక్రమం కొనసాగుతోంది. అందులో జిల్లాల ప్రస్తావనతో పాటు మరికొన్ని అంశాలు ఉండటంతో వాటి స్థానంలో ఏయే అంశాలు ఉండాలి.. అన్నదానిపై చర్చించినట్లు తెలుస్తోంది. సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి వెళ్లిన రేవంత్‌రెడ్డి... ఆ పాటను ఒకటికి రెండుసార్లు విని... అందులోని అంశాలపై చర్చించినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండటంతో గతంలో పది జిల్లాలు అన్న పదాన్ని తొలిగించినట్లు సమాచారం. ఆ స్థానంలో పద పద అన్న పదాన్ని చేర్చినట్లు తెలుస్తోంది. మొత్తానికి జయ జయహే అన్న తెలంగాణ గేయం భవిష్యత్తులో ఎలాంటి మార్పులు,చేర్పులు చేయాల్సిన అవసరం లేకుండా ఉండేటట్లు ప్రస్తుతం ఉన్న గేయాన్ని మార్చినట్లు తెలుస్తోంది. ఈ గేయం అన్ని అంశాలతో మొత్తం నిడివి 13 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిని రెండు,మూడు నిమిషాలు నిడివి ఉండేటట్లు అందులో ముఖ్యమైన అంశాలు ఉండేటట్లు కూర్పు చేస్తున్నట్లు సమాచారం.

# రూ.200కోట్లతో కొంటే 2వేల కోట్ల అవినీతి ఎలా?

>> నీచపు మాటలు మాట్లాడుతున్నారని బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్‌రెడ్డిపై మాజీ మంత్రి కెటిఆర్‌పై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ పాలకులు రైస్ మిల్లర్లవద్ద 20వేల కోట్ల ధాన్యం వదిలేశారని సివిల్ సప్లయ్‌శాఖను అస్తవ్యస్తంగా చేశారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవేదన చెందారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఓవర్ టేక్ చేయాలని మహేశ్వర్‌రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఉత్తమ్ ఆరోపించారు. ఢిల్లీకి డబ్బులు పంపి ఫ్లోర్‌లీడర్ పదవి ఆయన కొనుక్కున్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కెటిఆర్, మహేశ్వర్‌రెడ్డి తెలిసి తెలియకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని బాధ్యత రాహిత్యమైన ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బిఆర్‌ఎస్ బిజెపి చేస్తున్న విమర్శలలో నయాపైసా నిజంలేదని గతం ప్రభుత్వం సివిల్ సప్లయ్ డిపార్టుమెంట్‌పై రూ.58వేల కోట్లు అప్పులు చేసిందని చరిత్రను విప్పిచూపారు. సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ పై 11వేల కోట్లు గత ప్రభుత్వం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం కంటే ముందే ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించామని తడిసిన ధాన్యంను ఎంఎస్‌పి ధరకు కొనాలని విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నామని ఆయన చెప్పారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యంను కనీసమద్దతు ధరకు కొనుగోలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని ఆయన తెలిపారు.డిఫాల్టర్ రైస్‌మిల్లర్ల కోసమే బిఆర్‌ఎస్ మాట్లాడుతోందన్నారు మిల్లర్లపై చర్యలుతీసుకోవడంలేదని విమర్శిస్తున్న నేతలే మిల్లర్లను ఇబ్బంది పెడతున్నారని అంటున్నారని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. బయట ధాన్యం గురించి మాట్లాడి లోపల భూమల విషయం మాట్లాడే సంస్కారం తమది కాదని అన్నారు. మిల్లర్ల వద్ద దగ్గర డబ్బులు తీసుకోవడం కాదు కదా కనీసం వాళ్ళని తాను కలవడలేదని తేల్చిచెప్పారు. తనలాంటి నిజాయితీపరుడిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరైంది కాదని ఉత్తమ్ అన్నారు. సన్నబియ్యం ఒక్క గింజకొనలేదని అంటున్నారు రూ.42కు కిలో సన్నబియ్యం అమ్మితే ప్రభుత్వం వెంటనే కొంటుందని తెలిపారు. టెండర్లో ఉన్న కండిషన్స్‌కి ఒప్పుకొంటే ఎంతధాన్యం అమ్మినా కొంటుందని తెలిపారు. మిల్లర్లపై ఇంత కఠినంగా ఉన్న ప్రభుత్వం తమదేనని ఉత్తమ్ స్వోత్కర్షలు చెప్పుకున్నారు. మిల్లర్లు తప్పుచేస్తే చర్యలుతీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు విసయంలో రైతులకు న్యాయం చేస్తున్నామని ఉత్తమ్ వివరించారు. తాలు తరుగు విషయంలో అవినీతి చేస్తేఅధికారులపై కఠినం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చాకటెండర్లు జపితే దొడ్డుబియ్యంకు క్వింటాక్‌కు 2007 రూపాయలు,సన్నబియ్యంకు క్వింటాల్‌కు 2400రూపాయలు ధరపెట్టికొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చారని ఆయన గుర్తుచేశారు. ఇదే గతంలో 1700క్వింటాల్ చొప్పన ఉప్పుపుట్నాలకు బియ్యం అమ్మి ప్రభుత్వంకు నష్టం చేయాలని చూశారని ఆయన ఆరోపించారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 641584
2nd Prize Rs.7000/- 42287
3rd Prize Rs.3500/-
06756 16188 34356 47772 55282
62184 72134 84491 93137 95931
4th Prize Rs.200/-
0589 0670 0782 1333 2041 3164 4212
6515 8755 9937
5th Prize Rs.100/-
1747 1782 2259 2394 2412 3170 5058
5509 6605 8898
6th Prize Rs.50/-
0195 1415 2983 4914 6301 7667 9476
0260 1607 3040 5077 6419 7713 9566
0271 1805 3202 5133 6472 7875 9582
0293 1957 3782 5325 6554 7886 9616
0330 1980 3966 5353 6601 7944 9710
0482 1991 4193 5717 6811 7970 9829
0485 2004 4266 5740 6961 8310 9846
0489 2058 4267 5809 7146 8332 9879
0557 2098 4314 5874 7175 8337 9908
0682 2231 4563 5888 7236 8432 9963
0732 2523 4614 5907 7335 8442
0796 2689 4658 6015 7387 8604
1133 2785 4667 6100 7432 8962
1155 2787 4693 6118 7481 9072
1215 2911 4706 6256 7585 9102

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 356803
2nd Prize Rs.7000/- 50291
3rd Prize Rs.3500/-
00419 01671 04629 12447 19836
44757 51704 51885 75425 94798
4th Prize Rs.200/-
0251 1430 2091 2144 2396 5638 7398
9089 9200 9605
5th Prize Rs.100/-
0179 0618 4377 5204 5370 5710 6091
6799 7888 9312
6th Prize Rs.50/-
0019 1766 3474 4959 6643 7748 8665
0152 1959 3502 5038 6702 7752 8672
0271 2008 3800 5051 6712 7754 8791
0413 2026 3930 5115 6721 7899 8794
0431 2325 3944 5137 6904 7964 8946
0522 2383 3969 5174 7041 8083 9397
0571 2521 4022 5196 7074 8084 9755
0604 2546 4257 5243 7102 8213 9771
0743 2730 4383 5798 7167 8254 9845
0762 2882 4445 5814 7236 8280 9975
0849 3026 4542 5959 7372 8428
0965 3061 4563 5972 7545 8465
0974 3119 4570 6313 7576 8510
1377 3374 4734 6366 7735 8597
1748 3410 4826 6490 7746 8606

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 568257
2nd Prize Rs.7000/- 59660
3rd Prize Rs.3500/-
02914 14125 26055 29705 32942
46237 71060 84921 89170 91680
4th Prize Rs.200/-
0349 0907 1986 2172 2717 2898 4526
6171 6337 7701
5th Prize Rs.100/-
1234 1901 3016 3323 4917 5156 5221
5775 6910 8278
6th Prize Rs.50/-
0166 1921 3973 4829 6109 7297 9192
0191 1982 4101 4847 6242 7386 9282
0199 2349 4146 4887 6286 7597 9284
0498 2586 4210 4952 6389 7781 9390
0533 2642 4218 5000 6420 7841 9453
0733 2973 4347 5066 6424 7920 9546
0848 3017 4368 5178 6469 8059 9836
0982 3035 4433 5256 6529 8191 9913
1051 3102 4441 5307 6622 8323 9951
1149 3347 4538 5500 6724 8329 9997
1231 3465 4706 5552 6745 8451
1528 3516 4719 5629 6804 8681
1643 3627 4745 5754 7022 8848
1704 3720 4757 5861 7080 9142
1846 3872 4775 5962 7268 9169

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 522736
2nd Prize Rs.7000/- 22892
3rd Prize Rs.3500/-
10936 18381 26566 27124 41972
46121 60086 77244 77451 91926
4th Prize Rs.200/-
0659 2221 2371 2374 4677 6668 6780
7075 7108 7833
5th Prize Rs.100/-
1300 2287 2740 3076 4771 5221 5241
8469 8845 8875
6th Prize Rs.50/-
0064 1493 3659 5459 6738 7788 9075
0104 1665 3952 5497 6917 7812 9238
0107 1714 4095 5582 6942 7893 9468
0125 1746 4119 5598 6963 7978 9515
0190 1831 4196 5609 7020 8028 9540
0281 1980 4360 5850 7088 8049 9574
0387 2059 4577 6161 7245 8115 9716
0662 2597 4615 6214 7351 8307 9755
0804 2798 4678 6347 7377 8489 9919
0822 2958 4773 6381 7447 8552 9970
1123 3004 5146 6390 7450 8712
1279 3111 5217 6399 7502 8737
1287 3124 5290 6417 7521 8740
1385 3271 5312 6613 7660 8915
1455 3359 5337 6731 7720 8999

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 786119
2nd Prize Rs.7000/- 17980
3rd Prize Rs.3500/-
01770 02041 27993 31859 46375
50586 54907 64580 75893 85464
4th Prize Rs.200/-
1470 1934 2424 3191 3644 6049 6968
7151 7567 7826
5th Prize Rs.100/-
0661 1929 2481 2592 4108 4239 5043
5513 5622 9158
6th Prize Rs.50/-
0235 1154 2994 4905 5865 7196 9136
0299 1171 3151 4931 5908 7324 9212
0335 1323 3217 5007 5918 7329 9320
0370 1379 3326 5067 6033 7624 9339
0442 1768 3354 5097 6040 7714 9371
0479 1805 3797 5098 6055 7722 9448
0652 1834 4063 5180 6079 7973 9458
0659 1946 4086 5297 6089 8011 9518
0769 2110 4107 5438 6483 8160 9567
0783 2168 4230 5515 6558 8194 9585
0944 2251 4290 5594 6694 8317
0959 2436 4567 5686 6819 8558
0981 2805 4621 5711 6932 8575
1031 2833 4690 5730 6950 8778
1099 2976 4804 5734 7020 8870

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 475532
2nd Prize Rs.7000/- 59314
3rd Prize Rs.3500/-
05263 24498 26511 28490 29242
41839 45523 55442 80071 99732
4th Prize Rs.200/-
0059 0645 0651 0745 2071 5995 6213
6889 7238 9340
5th Prize Rs.100/-
0692 1661 1804 2008 3155 6044 7790
8539 9130 9867
6th Prize Rs.50/-
0167 1888 3098 4089 6015 7037 8781
0537 1939 3141 4103 6136 7097 8803
0591 1977 3242 4493 6160 7140 9014
0637 2067 3281 4564 6272 7207 9135
0734 2143 3285 4632 6273 7469 9224
0835 2218 3311 4803 6275 7911 9471
1107 2247 3466 5193 6333 8030 9660
1248 2264 3484 5251 6531 8040 9704
1331 2527 3519 5306 6666 8069 9841
1483 2539 3562 5388 6671 8139 9895
1527 2568 3607 5470 6685 8189
1605 2599 3632 5522 6735 8324
1704 2863 3813 5807 6778 8331
1731 2958 3932 5911 6800 8538
1814 2985 4004 5930 6909 8666

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 425825
2nd Prize Rs.7000/- 68307
3rd Prize Rs.3500/-
00814 09042 21383 28794 36813
40083 60747 90656 91065 91121
4th Prize Rs.200/-
0182 1639 2770 3508 3650 6525 7116
7505 7654 8746
5th Prize Rs.100/-
0784 2159 2173 2672 3013 4400 4423
5819 8892 9671
6th Prize Rs.50/-
0104 2017 3586 4960 6545 7910 8911
0118 2110 3705 5087 6567 7976 8985
0191 2187 3818 5355 6820 8198 9119
0217 2337 3993 5536 6846 8238 9215
0354 2339 4026 5544 7057 8338 9361
0396 2373 4132 5556 7159 8343 9499
0467 2417 4141 5573 7214 8375 9824
0563 2473 4212 5607 7266 8418 9914
0933 2736 4290 5627 7285 8425 9981
1203 2755 4295 5952 7368 8438 9985
1331 2863 4330 6058 7443 8459
1561 2940 4353 6100 7550 8528
1687 3242 4742 6105 7568 8689
1790 3248 4833 6226 7736 8727
1921 3376 4863 6312 7837 8770

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 929774
2nd Prize Rs.7000/- 94798
3rd Prize Rs.3500/-
03033 23980 33316 38056 77266
83989 84114 84562 96262 96651
4th Prize Rs.200/-
0424 0649 0704 0807 4084 5660 5744
6756 7410 7927
5th Prize Rs.100/-
0563 0960 1743 1991 2252 3126 3224
4482 6139 6223
6th Prize Rs.50/-
0165 1352 3308 4580 5740 6981 8778
0374 1603 3347 4729 5864 7189 8905
0392 1814 3532 4742 5891 7194 9070
0448 1852 3616 4792 5999 7490 9086
0567 1947 3623 4810 6003 7581 9271
0645 1972 3768 4866 6024 7716 9515
0838 2342 3854 4914 6214 7867 9673
0846 2705 3997 4920 6293 7903 9729
0891 2732 4025 4930 6354 8199 9744
0997 2822 4221 5050 6420 8201 9932
1073 2825 4225 5054 6422 8393
1167 2908 4229 5291 6456 8436
1181 2940 4373 5398 6683 8521
1201 3037 4523 5683 6786 8621
1202 3265 4528 5727 6858 8653

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 782789
2nd Prize Rs.7000/- 52678
3rd Prize Rs.3500/-
10771 15885 16367 16535 36937
52001 59977 60587 85503 86244
4th Prize Rs.200/-
0104 1221 1385 1570 1733 3134 4246
4302 6701 6815
5th Prize Rs.100/-
1826 3114 4111 4472 6920 7151 7681
9369 9517 9957
6th Prize Rs.50/-
0354 2436 4382 5371 6467 7854 9081
0432 2446 4396 5381 6591 7867 9094
0457 2541 4479 5498 6798 7874 9130
0820 2626 4732 5561 6853 7947 9253
0992 2637 4780 5649 6903 8081 9315
1211 2657 4836 5659 6908 8332 9399
1300 3098 4863 5910 6918 8478 9618
1482 3586 4889 6051 6996 8578 9809
1636 3675 4982 6079 7000 8580 9921
1649 3734 5000 6155 7190 8661 9986
1723 3750 5080 6192 7288 8691
1889 3769 5223 6231 7514 8866
1979 3773 5243 6284 7607 8969
1989 4161 5246 6389 7666 9022
2120 4346 5305 6459 7797 9075

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 534480
2nd Prize Rs.7000/- 83411
3rd Prize Rs.3500/-
07661 21401 25530 52591 54425
55496 58149 66295 91269 95317
4th Prize Rs.200/-
0861 0884 1254 2279 3249 3624 7383
7568 8281 8287
5th Prize Rs.100/-
0198 0520 0914 4084 4482 4678 7467
7842 8175 9815
6th Prize Rs.50/-
0059 1318 2219 4216 5545 7717 9093
0113 1319 2395 4253 5578 7743 9127
0210 1356 2505 4346 5690 7831 9317
0254 1435 2629 4497 5719 7833 9336
0439 1514 2659 4640 6306 8082 9343
0441 1544 2721 4686 6365 8161 9509
0553 1622 2945 4807 6426 8223 9574
0634 1630 2990 4843 6445 8299 9585
0689 1655 3080 4939 6918 8451 9651
0717 1673 3103 4947 6991 8571 9757
0761 1688 3369 4977 7163 8604
0886 1835 3552 5198 7195 8751
1130 1997 4017 5390 7237 8898
1171 2028 4048 5434 7507 9053
1281 2184 4086 5497 7534 9064

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 843400
2nd Prize Rs.7000/- 21995
3rd Prize Rs.3500/-
19428 21579 32851 43890 54313
54819 65800 76613 87393 98446
4th Prize Rs.200/-
2309 2403 3135 3252 4256 4753 5537
7192 7747 8449
5th Prize Rs.100/-
0037 0687 3887 4058 7533 7553 8935
9045 9374 9630
6th Prize Rs.50/-
0142 1261 2625 4151 6300 7892 9096
0173 1400 2677 4552 6450 7960 9123
0207 1465 2771 4829 6574 8062 9132
0443 1469 2875 4971 6633 8078 9138
0539 1725 2889 5001 6707 8149 9185
0586 1755 2933 5050 6726 8179 9192
0601 1786 2966 5070 6790 8201 9194
0762 1797 3030 5262 7224 8312 9310
0795 1891 3063 5417 7319 8321 9329
0828 1896 3232 5451 7415 8435 9445
0878 2045 3424 5458 7596 8566
1025 2294 3823 5728 7695 8579
1032 2311 3931 6107 7755 8725
1041 2595 4103 6132 7790 8850
1240 2605 4109 6143 7843 8919

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 153151
2nd Prize Rs.7000/- 64937
3rd Prize Rs.3500/-
18711 29400 29948 31886 42420
53441 64602 75535 86129 97353
4th Prize Rs.200/-
0853 2302 5273 5550 7046 8499 8525
8582 8978 9366
5th Prize Rs.100/-
0111 1029 1316 1581 4571 4725 6935
7864 8284 9012
6th Prize Rs.50/-
0054 1430 3055 4758 5847 7837 8896
0104 1603 3130 4808 6061 7862 8960
0140 1805 3287 4883 6176 7936 8989
0314 1941 3358 5009 6179 7956 9273
0404 2151 3386 5081 6222 7995 9305
0494 2240 3449 5154 6239 8277 9414
0729 2266 3454 5238 6398 8367 9552
0855 2303 3615 5449 6828 8420 9601
0856 2353 3854 5464 7060 8432 9632
0864 2388 3998 5556 7375 8437 9981
1027 2545 4246 5577 7509 8508
1050 2595 4304 5604 7583 8634
1079 2754 4375 5683 7602 8776
1124 2935 4437 5728 7784 8808
1174 3003 4730 5797 7801 8812

## గుట్కా, పాన్‌మసాలా తయారీ, విక్రయాలపై నిషేధం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గుట్కా, పాన్‌మసాలా తయారీ, విక్రయాలపై సర్కారు నిషేధం విధించింది. ఈ మేరకు ఆదివారం ఆదేశాలు వెలువడ్డాయి. కుళ్లిపోయిన పొగాకు, నాసిరకం, వక్కలు, రసాయనాల మిశ్రమాలతో గుట్కాతోపాటు పాన్‌మసాలాలు తయారు చేస్తుండడంతోపాటు వీటిని పాన్ డబ్బాలు, చిన్నపాటి కిరాణా దుకాణలలో కొందరు వ్యాపారులు, స్మగ్లర్లు అమ్ముతుండడం తెలిసిందే. వాస్తవానికి గుట్కా, పాన్‌మసాలాలు ఎక్కువగా మహారాష్ట్ర, ఢిల్లీల్లో తయారుచేస్తుంటారు. ఇటీవల కాలంలో కర్ణాటకతోపాటు ఆ రాష్ట్రంతో సరిహద్దులు కలిగిన తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోనూ వీటిని తయారుచేస్తున్నట్లు పలుమార్లు పోలీసుల దాడుల్లో వెలుగుచూశాయి.

కర్ణాటకతోపాటు ఆ రాష్ట్ర సరిహద్దులో తయారవుతున్న గుట్కా, పాన్‌మసాలాలు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాలకు స్మగ్లర్లు తరలిస్తుంటారు. గుట్కాతో పాటు కొన్నిరకాల పాన్‌మసాలాలను కేంద్రం ఇప్పటికే నిషేధించగా తాజాగా రాష్ట్ర సర్కారు ఆదివారం దీనిపై నిషేధం విధించింది. ఈ నిషేధం మే 24వ తేదీ నుంచి యేడాదిపాటు అమల్లో ఉంటుందని అధికారవర్గాలు తెలిపాయి.

## ఎపి ప్రభుత్వ టీచర్ హైదరాబాద్‌లో అనుమానాస్పద మృతి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఏపీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాజాగా చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే, అన్నమయ్య జిల్లా రాయచోటిలో జయప్రకాశ్ నారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో ఉంటూ పోటీ పరిక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాయచోటికి వెళ్తున్నట్లు సన్నిహితులకు చెప్పి బయలుదేరిన అతడు మియాపూర్ ప్రాంతంలో ఓయో లాడ్జిలో దిగారు. ఐతే రోజంతా అతడు గది నుంచి బయటకు రాకపోవడంతో లాడ్జి నిర్వాహకులకు అనుమానమొచ్చి తలుపులు తట్టారు. ఎంత సేపటికీ తలుపులు తెరవకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి వచ్చి తలుపులు తెరవగా, లోపల జయప్రకాశ్ నారాయణ విగత జీవిగా కనిపించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ఆయన మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా ఇది ఆత్మహత్యా, లేక హత్యా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎక్సైజ్ శాఖలో బదలీలకు రంగం సిద్ధం

**కిందిస్థాయి నుంచి ఉన్నతాధికారుల దాకా..**

**ఎన్నికల కోడ్ ముగియగానే చర్యలు షురూ**

**బదలీలపై ఇప్పటికే సంకేతాలిచ్చిన మంత్రి జూపల్లి**




**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఎక్సైజ్ శాఖలో మరోమారు బదిలీలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఆ తరువాత పార్లమెంటు ఎన్నికలకు ముందు ఈ శాఖలో బదిలీలు జరిగినప్పటికీ పూర్తి స్థాయి ప్రక్షాళన జరగలేదు. నిబంధనల మేరకు మూడేళ్లకు పైగా ఒకే స్థానంలో పని చేస్తున్న అధికారులను పక్కన బెట్టి కొందరికే స్థాన చలనం కల్పించారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం ఆ శాఖ ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బదిలీలకు ఎందరు అర్హులు, ఎందరిని బదిలీ చేశారో పూర్తి వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన బదిలీల వివరాలనూ పంపాలని సూచించారు. ఎక్సైజ్ శాఖలో ఎలాంటి తప్పిదాలు జరగొద్దనీ, పొరపాట్లు జరిగితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. తాజాగా, ఎక్సైజ్ శాఖలో పని చేసే కొందరు అధికారులపై వరుసగా ఫిర్యాదులు వస్తుండటంతో మరోసారి ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనపై మంత్రి జూపల్లి మరోమారు దృష్టి సారించినట్లు సమాచారం. దీంతో బదిలీలకు సంబంధించి ఫిర్యాదులు ఎక్కువగా ఉన్న అధికారులను తప్పించి వారి స్థానంలో కీలక మార్పులు చేర్పులు చేయాలని నిర్ణయించినట్లుగా సమాచారం. దీనికి తోడు ఎక్సైజ్ శాఖలో జరిగిన బదిలీల వ్యవహారంలో ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించలేదని ఫోరం ఫర్ డెమొక్రటిక్ తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేసింది. దీనికి సంబంధించి కొన్ని ఆధారాలను సైతం అందజేసింది. ఈ వివరాలను సైతం అధికారుల ద్వారా తెప్పించుకున్న మంత్రి జూపల్లి ఈమేరకు సంబంధిత అధికారులపై బదిలీ వేటు పడనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా, ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి మద్యం ప్రవేశించకుండా అడ్డుకట్ట వేయడం ఎలా అన్న దానిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగానే అవినీతి ఆరోపణలు ఉన్న కొందరు అధికారులపై బదిలీ వేటు వేసి పని చేసే అధికారులకు కీలక స్థానాల్లో పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ శాఖలోని అవినీతి అధికారుల చిట్టా ప్రభుత్వం వద్దకు చేరినట్లుగా తెలిసింది. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఈమేరకు ఎక్సైజ్ శాఖను పూర్తి స్థాయి ప్రక్షాళన చేయనున్నట్లు సమాచారం. కాగా, తెలంగాణ ఎక్సైజ్ శాఖలో గతంలో 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు, ఇద్దరు ఉప కమిషనర్లు, 9 మంది సహాయ కమిషనర్లను బదిలీ చేశారు. అలాగే, మల్టీజోన్ 1లో 64 మంది, మల్టీజోన్ 2లో 85 మంది ఎక్సైజ్ సిఐలకు స్థానచలనం కల్పించింది. గడచిన నాలుగేళ్ల కాలంలో మూడేళ్లుగా ఒకే రెవెన్యూ జిల్లాలో పని చేస్తున్న వారి విషయంలో ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ బదిలీల్లోనూ అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందాయి. గత అసెంబ్లీ ఎన్నికల ముందు, ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీలను సమగ్రంగా సమీక్షించడంతో పాటు సుదీర్ఘ కాలంగా ఒకే చోట పని చేస్తున్న అధికారులు, అవినీతి ఫిర్యాదులు ఎక్కువగా అందిన అధికారులపై ఎన్నికల కోడ్ ముగియగానే బదలీ వేటు పడనున్నట్లు సమాచారం.

# కఠినంగా గణితం ప్రశ్నలు.. సాధారణంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ

**ప్రశాంతంగా ముగిసిన జెఇఇ అడ్వాన్స్‌డ్-2024 పరీక్ష**

**1.91 లక్షల మంది దరఖాస్తు.. 85 శాతం హాజరు**

**31న అందుబాటులోకి రెస్పాన్స్ షీట్స్..**

**జూన్ 2న ప్రాథమిక కీ విడుదల**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో ఇంజినీరింగ్ సీట్ల ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) అడ్వాన్స్‌డ్- 2024 పరీక్ష ఆదివారం దేశవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. పేపర్-1 లోని గణితం ప్రశ్నలు కఠినంగా ఉన్నట్టు విద్యా ర్థులు, నిపుణులు చెబుతున్నారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రశ్నలు సాధారణంగా ఉన్నట్టుగా చెబుతున్నారు. పేపర్-1లో ప్రతి సబ్జెక్ట్ నుంచి 17 ప్రశ్నల చొప్పున 51 ప్రశ్నలను ఇచ్చారు. మొత్తం 180 మార్కులకు పేపర్-1ను నిర్వహించారు. పేపర్-1 ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగింది. ఐఐటీ మద్రాస్ జెఇఇ అడ్వాన్స్‌డ్- 2024 పరీక్షను నిర్వహించింది. దేశంలోని అన్ని ఐఐటీల్లో కలిపి సుమారు 17,385 బిటెక్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ యేడాది 2,50,284 మంది జెఇఇ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించగా.. వారిలో 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 85శాతం మంది హాజరైనట్టు తెలుస్తోంది. పరీక్షకు ఎపిలో 26 కేంద్రాలను, తెలంగాణలో 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ నుంచి 24,121 మంది అర్హత సాధించగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి 21,844 మంది అర్హత సాధించారు. మొత్తం అర్హత సాధించిన వారిలో రెండు తెలుగురాష్ట్రాల నుంచి 45,965 మంది ఉండగా.. అర్హత సాధించిన వారిలో 18.3 శాతం మంది ఉన్నారు.

**అడ్వాన్స్‌డ్‌కు 2,50,284 మంది అర్హత..**

జెఇఇ అడ్వాన్స్‌డ్-2024కు ఏప్రిల్ 27 నుంచి మే 7 వరకు స్వీకరించారు. జెఇఇ అడ్వాన్స్‌కు ఏప్రిల్ 25న ప్రకటించిన మెయిన్ ఫలితాల అనంతరం కటాఫ్ మార్కులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. జనరల్ కేటగిరి విద్యార్థులకు 93.23 పర్సంటైల్, ఇడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 81.32 పర్సంటైల్, ఒబిసి కేటగిరిలో 79.67 పర్సంటైల్, ఎస్సీ కేటగిరిలో 60.09 పర్సంటైల్, ఎస్టీ కేటగిరిలో 46.69 పర్సంటైల్, దివ్యాంగులకు 0.0001గా నిర్ణయించారు. జెఇఇ మెయిన్-2024లో రెండు సెషన్‌ల్లో పైన తెలిపిన కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2,50,284 మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించగా.. 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

**జూన్ 9న ఫలితాలు..**
**10 నుంచి జోసా కౌన్సెలింగ్**

జెఇఇ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలను జూన్ 9న విడుదల చేయనున్నారు. 10 నుంచి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నారు. ఈ నెల 31న అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్ అందుబాటులో ఉంచనున్నారు. జూన్ 2న ప్రాథమిక కీ ని విడుదల చేయనున్నారు. జూన్ 3 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. జూన్ 9న తుది కీ ని విడుదలచేసి అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు.

## గాలివానకు విరిగిన చెట్టు.. ఒకరి మృతి

**కీసర, మే 26, ప్రభాతవార్త:** ఈదురుగాలి వానకు చెట్టు విరిగి ఓవ్యక్తిపై పడటంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా కీసర మండలంలో చోటుచేసుకుంది. కీసర మండలం తిమ్మాయిపల్లి నుంచి శామీర్‌పేట్ వెళ్లే దారిలో ఆదివారం సాయంత్రం వీచిన బలమైన గాలి దుమారానికి ఓచెట్టు విరిగి పడింది. ఆదారిలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిపై చెట్టుకొమ్మ విరిగిపడటంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా మృతుని ఆచూకిని పోలీసులు గుర్తించారు. యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారంకు చెందిన నాగిరెడ్డి రాంరెడ్డి బైక్‌పై వెళ్తూ చెట్టువిరిగి పడి మృత్యువాత పడ్డాడు. ఈమేరకు పోలీసులు, పంచాయతీ అధికారులు చేరుకొని మృతుని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి రోడ్డుపై పడిన చెట్టుకొమ్మలను జేసీబీతో తొలగించారు. గాలి దుమారం, వాన వస్తున్న సమయంలో ప్రజలు చెట్ల కింద ఉండకూడదని అధికారులు సూచించారు.

## 280 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ పత్తి విత్తనాలు జోరుగా విక్రయాలు సాగుతున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, శాలిగౌరారం మండలాల్లో అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి వ్రితనాలను పట్టుకున్నాయి. మిర్యాలగూడ పట్టణంలో నకిలీ విత్తనాలు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడిచేసి 260కిలోల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకు న్నాయి. అలాగే శాలిగౌరారంలో ఒకరి నుండి 20 కిలోల నకిలీ పత్తి విత్త నాలు పట్టుకున్నాయి. మొత్తం పత్తివిత్తనాలను పరీక్షకోసం ల్యాబ్‌కు పంపించాయి.

## బిఆర్ఎస్ ఖాతాను వెంటనే ఫ్రీజ్ చేయాలి

### ఇసిని కోరిన బిజెపి నేత రఘునందన్‌రావు



**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ బ్యాంకు అకౌంట్‌లను వెంటనే ఫ్రీజ్ చేయాలని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు ఎన్నికల ప్రధానాధికారి ఫిర్యాదు చేస్తూ ఎన్నికల సంఘానికి లేఖ రాసారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓట్లను కొనుగోలు చేస్తుందని ఆరోపించారు. అందుకోసం రూ.30కోట్ల రూపాయలను సిద్ధం చేసిందన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అకౌంట్‌ను ఫ్రీజ్ చేయకుంటే కోట్లాది రూపాయలు ఓట్ల కొనుగోలుకు ఉపయోగిస్తారన్నారు. కెనరా బ్యాంక్‌లోని బిఆర్ఎస్ అధికార ఖాతా నుంచి 34 మంది ఎన్నికల ఇంచార్జులకు నగదు బదిలీ జరిగిందని ఆరోపించారు. బ్యాంకు అకౌంట్‌ల వివరాలను ఎన్నికల సంఘానికి రాసిన లేఖతో జతపరిచినట్లు తెలిపారు. దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని, బిఆర్ఎస్ అకౌంట్‌ను ఫ్రీజ్ చేయాలన్నారు.

## నిర్లక్ష్యపు మూల్యాంకనంతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలి

### ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఇంటర్ బోర్డు పర్యవేక్షణ లోపం కారణంగా నష్టపోయిన విద్యార్థులకి న్యాయ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిర్లక్ష్యపు మూల్యాంకనానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. ఒక విద్యార్థికి లాంగ్వేజ్ సబ్జెక్టులో మొదట 21 మార్కులు వచ్చి ఫెయిల్ అయితే రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోగా.. 91 మార్కులు వచ్చాయని వారు గుర్తు చేశారు.

మరో కామర్స్ విద్యార్థి ఆన్‌లైన్‌లో పేపర్ డౌన్‌లోడ్ చేసుకుంటే తొలిసారి 77 మార్కులు వచ్చిన విద్యార్థికి మొదట 97 మార్కులు వేసి మళ్లీ 77 మార్కులు మార్చినట్టు పేపర్‌లో వచ్చిందని ఇలాంటి వాటిని జరగకుండా చూడాలన్నారు. ఇంటర్ బోర్డు వైఫల్యం కారణంగా నిర్లక్ష్యంగా ప్రశ్నాపత్రాలు మూల్యాంకనం చేయడం ద్వారా నష్టపోయిన విద్యార్థులకు ఎటువంటి రుసుం లేకుండా రీవెరిఫికేషన్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## వానకాలం నుండి రూ.7,500 రైతు భరోసా

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** వచ్చే నెలలో ప్రారంభమయ్యే వానాకాలం సీజను నుండి రైతు భరోసాను అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల్లో భాగంగా ఎకరానికి 7,500 రూపాయలు చొప్పున రైతులకు పెట్టుబడి సాయంగా ఇవ్వనుంది.

మరోపక్క రైతు బంధు పథకం అమలు విషయంలో తెలంగాణ సర్కార్ ఇంకో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రైతు బంధులో సీలింగ్ మొదలు పెట్టిన ప్రభుత్వం రైతు భరోసా పథకంలో రాష్ట్రంలో 7 శాతం రైతులకు ఈ పథకాన్ని కట్ చేసేందుకు సిద్ధ మవుతున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడు శాతంలో పాడుబడ్డ, సాగు చేయని భూములు, ట్యాక్స్ పేయర్లు, పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు ఉన్నట్లు సమాచారం. వీరి భూములకు రైతు బంధు నిలిపివేసేందుకు ఇటీల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సైతం ఆమోదం తెలిపినట్లు వెల్లడైంది.

## కారుణ్య మృతిపై న్యాయవిచారణ జరిపించాలి

### భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :** మారుతీ నర్సింగ్ కాలేజీ విద్యార్థిని పడిగపల్లి కారుణ్య మృతిపై న్యాయ విచారణ జరిపించి అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మావోయిస్టు భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే -ఏఎస్ఆర్) కార్యదర్శి ఆజాద్ ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. కారుణ్య మృతికి పూర్తి బాధ్యత డా.ఎస్.ఎల్.కాంతారావునే వహించాలని, కాలేజీలో అసలు ఏం జరిగింది అన్న విషయాన్ని గోప్యంగా ఉంచి ఆడపిల్ల ప్రాణం తీసేందుకు కాలేజీ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలన్నారు.

కాలేజీలో చదువుతున్న విద్యార్థుల బలన్మరణాలు కొత్తేమి కాదని, గతంలో ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన అమన్ అనే విద్యార్థి ఇలాగే చని పోయాడని, ఆ విద్యార్థి మరణానికి అనారోగ్యమే కారణమని, కుటుంబ సభ్యులను బెదిరించి విషయం బయటకు రాకుండా చేశారన్నారు. దుమ్ముగూడెం మండలానికి చెందిన ఓ గిరిజన విద్యార్థిని కాలేజీలో జీఎన్ఎం చదువుతూ మరుసటి రోజే ఇంటికి వచ్చి ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని, ఆ విద్యార్థి మరణానికి కారణాలు ఏంటో నేటికి తెలియదని ఆరోపించారు. మహబూబాబాద్‌కు చెందిన ఒక విద్యార్థి బీఎస్సీ నర్సింగ్ చదువుతూ ఇంటికి వెళ్ళి చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయారని, ఇలా పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎందరో పేద విద్యార్థుల మృతికి కారణం అవుతుంది మారుతీ నర్సింగ్ కాలేజీ. వీటన్నింటికి కాలేజీ మేనేజ్‌మెంట్ అయిన డా.ఎస్.ఎల్. కాంతారావు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.

భద్రాచలం ఏజెన్సీలో గిరిజనులపై ఆధిపత్యం చేలాయిస్తూ అధికారులను, ప్రభుత్వాలను మేనేజ్ చేస్తూ నర్సింగ్ విద్యార్థుల పేరుతో వ్యాపారం చేస్తున్న యాజమాన్యంపై ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని, ఇప్పటి వరకు జరిగినా విద్యార్థుల ఆత్మహత్యల వెనుక కారణాలు ఎంటో ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించి నిజాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కాలేజీలో పిల్లలకు సరైన వసతులు, నాణ్యమైన విద్య భోజనం అందడం లేదని విద్యార్థి సంఘాలతో పాటు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, కులసంఘాలు ఆరోపిస్తు న్నాయి. వారిని సామ దాన భేద దండోపాయాలతో ఈ ఆరోపణలను కొట్టి పారేస్తూ వ్యవస్థలను మానేజ్ చేయడం మారుతీ నర్సింగ్ కాలేజీ మేనేజ్‌మెంట్‌కు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. కళాశాలలో చదువుతున్న విద్యార్థినుల నుంచి ఫీజులు కట్టించుకుని, అట్టి రశీదులు ఇవ్వకుండా కట్టిన ఫీజు కట్టలేదని అబద్దాలు ఆడుతూ తిరిగి డబ్బులు చెల్లించాలని తల్లిదండ్రుల నుంచి అనేకసార్లు ఆరోపణలు వచ్చాయన్నారు. పేద విద్యార్థుల పట్ల, తల్లిదండ్రుల పట్ల కాలేజీ యాజమాన్యం అమర్యాదగా ప్రవర్తిస్తూ ఇష్టానుసారంగా దుర్భాలాడుతున్నారని ఆరోపించారు.

కాలేజీలో చదువు పూర్తి అయిన తరువాత సర్టిఫికేట్‌లు ఇవ్వ డానికి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు అక్రమ వసూలు చేస్తున్నారని, పేద విద్యార్థులు అట్టి డబ్బులు కట్టలేక మనస్తాపానికి గురైన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు.

**భారత ప్రభుత్వం**
**విద్యా మంత్రిత్వ శాఖ**
**ఉన్నత విద్యా విభాగం**
**హేమ్‌వతి నందన్ బహుగుణ గర్వాల్ యూనివర్సిటీ యొక్క వైస్-ఛాన్సలర్ నియామకం (ఒక కేంద్ర విశ్వవిద్యాలయం)**

హేమ్‌వతి నందన్ బహుగుణ గర్వాల్ యూనివర్సిటీ యొక్క వైస్-ఛాన్సలర్ ఉద్యోగ నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. వైస్-ఛాన్సలర్, విద్యా సంబంధిత మరియు పాలనా నిర్వహణ హెడ్ కావడంతో ఈ క్రింది విధంగా:

- అత్యున్నత స్థాయి సామర్థ్యం, నిజాయితీ, నైతికత మరియు సంస్థాగత అంకిత భావం.
- ఒక యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా కనీసం 10 సంవత్సరాల అనుభవంతో ఘనత గల విద్యావేత్త లేదా పేరొందిన పరిశోధనలో 10 సంవత్సరాల అనుభవం మరియు/లేదా విద్యా సంబంధిత నాయకత్వం నిరూపించే రుజువులతో విద్యా సంస్థాగత పాలన సామర్థ్యం.
- ఈ ప్రకటనకు దరఖాస్తుల స్వీకరణ ముగింపు తేదీ నాటికి అభ్యర్థికి 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు ఉండని ప్రాధాన్యత.

**వేతనం మరియు సర్వీస్ నిబంధనలు**

- ఈ ఉద్యోగానికి నెలకు రూ.2,10,000/- (ఫిక్స్‌డ్) చెల్లింపు ఉంటుంది. ప్రత్యేక అలవెన్స్ రూ.11,250/-తో మరియు ఇతర మామూలు సాధారణ అలవెన్స్‌లు ఉంటాయి.
- సర్వీస్‌ల నియమ నిబంధనలు యూనివర్సిటీ యొక్క ఆర్డినెన్స్‌లతో మరియు శాసనాలలో చట్ట నిర్దేశితంగా ఆ ప్రకారం ఉంటాయి.

**నియామకానికి విధానం**

- యూనివర్సిటీ చట్టం యొక్క ఏర్పాట్లు క్రింద నియమించబడిన కమిటీచే సిఫార్సు పొందిన పేర్లు ఉన్న ప్యానల్‌లోంచి నియామకం చేయబడుతుంది.
- వెబ్‌సైట్స్ *http://www.education.gov.in* మరియు *https://www.hnbgu.ac.in*పై ఈ ప్రకటన అందుబాటులో ఉంచడమైనది.
- అభ్యర్థులు విద్యా మంత్రిత్వ శాఖ SAMARTH పోర్టల్‌పై క్రింద ఇవ్వబడిన లింక్ ప్రకారం **"APPLY ONLINE ONLY"**కు చేయవలసి ఉంది.

**https://vcrec.samarth.ac.in/index.php/**

- పై లింక్ 27.05.2024 ఉ.10.00 గం. నుండి 26.06.2024 సా.17.00 గం. వరకు యాక్టివ్‌గా ఉంటుంది.

CBC 21201/12/0001/2425

## మహేశ్వర్‌రెడ్డి.. లీడర్ కావాలనే కోరికతో నిజాలు దాస్తావా?

### పౌర సరఫరాల అప్పలకు కేంద్రమే కారణం: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరబాద్, మే 26, ప్రభాతవార్త:** లీడర్ కావాలని కోరికతో నిజాలను మహేశ్వర్‌రెడ్డి నిజాలను దాస్తావా? నీకు ఇంత బుద్ధి వచ్చిందా ? పేపర్లో వస్తేచాలు అని ఏదైనా మాట్లాడుతావా? అంటూ ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు.

మిల్లర్ల విషయంలో ఇప్పటికే మార్పులు తెచ్చామని వారి అక్రమాలకు చెక్ పెట్టామని ఆయన తెలిపారు. సివిల్ సప్లయ్ అప్పుల్లోకి పోవడనికి కేంద్రప్రభుత్వం కారణం కాదా అని మహేశ్వర్‌రెడ్డిని ప్రశ్నించారు.

ఎక్కువ మాట్లాడితే పెద్దలీడర్ కారు వాస్తవాలు మాట్లాడు అని ఆయన అన్నారు. మిల్లర్లు చేసిన తప్పుకు ప్రభుత్వంను బద్నాం చేయడం తగదు అని ఆయన అన్నారు. మేం ఐదునెలలో రుణమాఫి చేస్తున్నాం కేసిఆర్‌ఐదేండ్లు తీసుకున్నాడని జీవన్ అపహాస్యం చేశారు.

**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం - కార్యాలయం: యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ అవెన్యూ, అంథేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, ఛాకలా, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093
INDOSTAR

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.
అందువలన ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫాసీ చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతోసహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే IHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/ అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/రుణఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | హైదరాబాద్ L B నగర్ LNLBN0HL-08200013926 | బాల రాజు మద్దూర్ (రుణగ్రహీత) శివ ప్రసాద్ మద్దూరి (సహ-రుణగ్రహీత) పుష్పా M (సహ-రుణగ్రహీత) శివ రామ్ మద్దూరి (సహ-రుణగ్రహీత) | 10-మే-2024 | రూ.15,66,626/- (రూపాయలు పదిహేను లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ఇరవై ఆరు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, GHMC కాప్రా సర్కిల్ క్రింద మీర్‌పేట్ పాత గ్రామం వద్ద ఉన్న సర్వే నం.50 & 51 (బ్లాక్ నం.1 క్రింద)లో ఎసిసి షీట్స్‌తో, ప్లింత్ ఏరియా 100 చ.అడుగులు కలిగిన 186.67 చ.గజాలు లేదా 156.05 చ.మీటర్లు ఏరియా విస్తీర్ణం ఇ.నం.5-1-30 కలిగిన ఆస్తి మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: **తూర్పు:** 5-1-30 ఇ.నం. యొక్క భాగం, **పడమర:** పొరుగువారి ఇల్లు, **ఉత్తరం:** 20' అడుగుల వెడల్పు రోడ్, **దక్షిణం:** ఇ.నం.5-1-24. |
| 2. | హైదరాబాద్ L B నగర్ LNLBN0HL-02220022268 | శ్వేతా హర్కరా (రుణగ్రహీత) భాస్కర్ రావు బసవరాజు (సహ-రుణగ్రహీత) అశోక్ మీరాల (హామీదారు) | 15-మే-2024 | రూ.14,10,432/- (రూపాయలు పద్నాలుగు లక్షల పది వేల నాలుగు వందల ముప్పై రెండు మాత్రమే) | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట మండలం, బృందావన్ కాలనీ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న విస్తీర్ణం 916.8 చ.గజాలు మొత్తంలో 22 చ.గజాలు యొక్క విస్తీర్ణ వాటా యొక్క అవిభాజ్య భూమితో మరియు సర్వే నం.1230 పార్ట్‌లో, ప్లాట్ నం.16పై, 1000 చ.అడుగుల ఒక సూపర్ బిల్ట్-అప్ ప్రాంతంతో మొదటి అంతస్తులో నివాసిత ఫ్లాట్ నం.108 యొక్క మొత్తం అదంతా. సరిహద్దులు ఈ క్రింది విధంగా: **తూర్పు:** బహిరంగం, **పడమర:** ఫ్లాట్ నం.107, **ఉత్తరం:** కారిడార్ & ఫ్లాట్ నం.101, **దక్షిణం:** బహిరంగం. |
| 3. | సంగారెడ్డి LNSGRLAP-11220026987 | సాయి కుమార్ గోరుంట్ల (రుణగ్రహీత) హారికా బత్తుల (సహ-రుణగ్రహీత) | 15-మే-2024 | రూ.7,82,214/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల పద్నాలు మాత్రమే) | మేడ్చల్-మల్కాజ్‌గిరి, ఉప్పల్ మండలం, GHMC ఉప్పల్ సర్కిల్ క్రింద ఉప్పల్, శ్రీనగర్ కాలనీ, బ్లాక్ నం.11 వద్ద ఉన్న 68 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం.748 & 749లో, ప్లాట్ నం.147 పార్ట్ కలిగిన ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: ప్రహారీ గోడ, పడమర: ప్లాట్ నం.147 పార్ట్, ఉత్తరం: ప్రహారీ గోడ, దక్షిణం: 30' వెడల్పు రోడ్. |
| 4. | బోడుప్పల్ LNBOD0HL-02230029189 | శ్రీకాంత్ దుబాసీ (రుణగ్రహీత) పద్మా దుబాసీ (సహ-రుణగ్రహీత) | 15-మే-2024 | రూ.10,62,979/- (రూపాయలు పది లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | యాదాద్రి భువనగిరి Z. P. P., రాజపేట M. P. P., సర్వపూర్ G.P., నల్గొండ రిజిస్ట్రర్ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం, సర్వపూర్ గ్రామం, గ్రామకంఠం వద్ద ఉన్న, ప్లింత్ ఏరియా యొక్క 556 చ.అడుగులు RCC పైకప్పుతో, 244 చ.గజాలు లేదా 203.984 చ.మీటర్లుకు సమానమైన ఏరియా విస్తీర్ణం, (అసెస్‌మెంట్ నం.38) నం.1-38 కలిగిన గ్రామ పంచాయతీ ఇల్లు, మొత్తం అదంతా. సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: రామగల్ల మల్లేష్ యొక్క ఇల్లు, పడమర: పబ్లిక్ రోడ్, ఉత్తరం: ఎల్లమ్మ యొక్క ఇల్లు, దక్షిణం: దుబ్బాసి యాదయ్య యొక్క ఇల్లు. |

ప్రదేశం : హైదరాబాద్, తెలంగాణ
తేది : 27.05.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

# ప్రహారీ కూలి నలుగురు కార్మికులు మృతి

## నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్రవిషాదం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 26. ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం ఆకారణంగా కురిసిన వర్షానికి రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి చెందడంతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్ర శివారులో అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో బెల్లె మల్లేష్ వ్యవసాయ పొలంలో డైరీ షెడ్డును నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం భారీగా ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో గాలికి రేకులు ఎగిరి పడటంతో నిర్మాణంలో ఉన్న గోడ కూలింది. వర్షం వస్తున్న తరుణంలో ఆ గోడ చాటుకు నిలబడి ఉన్న 8 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందాడు. తాడూర్ మండల కేంద్రానికి చెందిన షెడ్డు యజమాని రైతు బెల్లె మల్లేష్ (38), ఆయన కుమార్తె బెల్లె అనూష (10), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కూలీలు సల్వాజీ రాములు (35) అతని భార్య సల్వాజి చెన్నమ్మ (34)అక్కడికక్కడే మృతి చెందారు. బెల్లె రాజు (14), బిల్లె మల్లేష్ భార్య పార్వతమ్మ, మేస్త్రీలు చిన్న నాగులు, కుర్మయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో చిన్న నాగులు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈదురుగాలులకు గోడ కూలి నలుగురు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషచాయలు అలుముకున్నాయి.

**పిడుగుపాటుకు ఇద్దరు మృత్యువాత**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 26, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వ ృక్షాలు నేలకొరిగాయి. పలువార్డుల్లో రేకుల షెడ్లు నేలమట్టమయ్యాయి. పలు కాలనీలు రాత్రి 10గంటల వరకు అంధకారంలో ఉండిపోయాయి. బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్ గ్రామంలో పిడుగుపాటుకు గోపాల్‌రెడి ్డ(45) మ ృతిచెందాడు. అదేవిధంగా తెలకపల్లి మండల కేంద్రంలో పిడుగుపాటుకు ల క్ష్మణ్(13) మ ృత్యువాత

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్

# తైవాన్‌పై యుద్ధమేఘాలు!

ఆసియా ఖండంలోని రెండు దేశాల మధ్య నెలకొంటున్న వివాదం ఇప్పుడు ప్రపంచ దేశాలను కలవరపెడుతోందనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్ర బిందువుగా మారిన తైవాన్ జలసంధి ఇప్పుడు చైనా పరం అవు తుందంటే ప్రపంచదేశాలు సైతం అంగీకరించే విషయం కానేకాదు. దీనికితోడు తైవాన్ ఎప్పటినుంచో స్వతంత్ర దేశంగా కొనసాగాలని శతవిధాలా కృషి చేస్తోంది. అందుకు తగ్గట్టుగా ఇతర అగ్రరాజ్యాల మద్దతును కూడగట్టింది కూడా. తైవాన్ అనేది చైనాలోని అంతర్భాగమని, ఈ ద్వీపదేశం తమనుంచి విడిపోయిన ప్రావిన్స్ అని చైనా ఆధిపత్యంతోనే కొనసాగుతుందని చైనా వాదిస్తోంది. చివరికి తమదేశంలో ఎప్పటికైనా భాగమేనని, సైనిక చర్యతో అయినా సరే చైనాలో విలీనం చేసుకుంటామని జిన్‌పింగ్ నేతృత్వంలోని చైనా ప్రకటిం చింది. మరోపక్క తైవాన్‌కు ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలకు గట్టి బలం చేకూర్చే విధమైన పార్టీ గెలి చింది. అధ్యక్షుడుగా విలియంలై బాధ్యతలు చేపట్టారు. మా ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం అలవాటు చేసుకోం డని తైవాన్ కొత్త అధ్యక్షుడు ఇచ్చిన పిలుపుపట్ల చైనా తీవ్ర ఆగ్రహావేశాలతో ఊగి పోయింది. శతాబ్దాల క్రితం తమ నుంచి పరారయి వేరుకుంపటి పెట్టుకున్నంత మాత్రాన ప్రత్యేక దేశం అయిపోదని, అంతర్జాతీయంగా తైవాన్‌కు గుర్తింపులేదని వాదిస్తున్న చైనా ఈసారి తన మిలిటరీ విన్యాసాలను మరింత తీవ్రం చేసింది. తరచూ తైవాన్ భూభాగం చుట్టూ సైనిక విన్యాసాలతో భయ పెడుతున్న చైనా నయాన్నో భయాన్నో తన దారికి తెచ్చుకోవాలని ఈ చిన్న ద్వీపకల్ప దేశంపై లెక్కలేనన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఏ చిన్న సాకు లభించినా తైవాన్‌పై సైనిక విన్యాసాలతో ఆదేశాన్ని కలవరపెడుతోంది. ఇప్పుడు కొత్తగా అధ్యక్షుడు ఎన్నికైన తర్వాత మళ్లీ తన ప్రయ త్నాలను ముమ్మరం చేసింది. తైవాన్ గగనతలంపై సైనిక విమానాలు కవాతు నిర్వహించాయి. సముద్ర జలాల్లో చైనా యుద్ధనౌకలు విన్యాసాలు చేస్తూ కనిపించాయి. అయినా కూడా తైవాన్ మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేస్తోంది. నిన్నమొన్నటివరకూ భారత్‌లోని ఈశాన్యప్రాంతంలో ఉన్న అరుణాచల్‌ప్రదేశ్ చైనా అంతర్భాగమని వాదిస్తూ వస్తున్న చైనా ఇదే తరహాలో ఉత్తరాఖండ్‌లోని మూడు భూభాగాలను నేపాల్‌ను రెచ్చగొట్టి తమ ప్రాంతాలుగా ప్రకటించుకునేలా చేసి ఇరుదేశాల మధ్య చిచ్చుపెట్టి తన విస్తరణ కాంక్షను అమలు చేస్తోంది. అక్కడితో ఆగకుండా నేపాల్ సరిహద్దుల్లోని గ్రామాల్లో చైనాభాషను బలవంతంగా రుద్దుతోంది. అక్కడి గ్రామాలకు చైనా బోర్డులు పెట్టి మరీ తమ భూభాగంగా చెప్పుకునేందుకు సకల చర్యలు చేసింది. తన విస్తరణ కాంక్షలో భాగంగానే ఇప్పుడు తైవాన్‌పై పట్టుకోసం పాకులాడుతోంది. అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటన సందర్భంలో కూడా ఇదేవిధంగా సైనిక విన్యాసాలు, యుద్ధవిమానాలు గాలిలో ఎగురుతూతైవాన్ పౌరులను భయకంపితులను చేసే ప్రయత్నం చేసాయి. ఈద్వీపదేశాన్ని పాత చరిత్రను ప్రస్తావించి తమ దేశంలో అంతర్భాగంగా మలుచుకుంటే అంతర్జాతీయ రవాణా వ్యవస్థపై పట్టుసాధించవచ్చన్న కుయ్యేత్తులు చైనా వేస్తోంది. ఈ ధోరణి ముందుగానే పసిగట్టిన తైవాన్ దౌత్య పరంగా 13కుపైగా దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తోంది. మరోపక్క తైవాన్‌ప్రభుత్వాన్ని గుర్తించకుండా ప్రపంచదేశాలపై చైనా ఒత్తిడిని కూడా పెంచుతోంది. అందువల్లనే ఇప్పుడు కేవలం 13 దేశాలు మాత్రమే తైవాన్‌కు మద్దతిచ్చే దేశాల్లో ఉన్నాయి. వీటిలోప్రధానిగా ఐరోపా కూటమి దేశాలున్నాయి. వీటితోపాటే అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి దేశాలమద్దతు పుష్కలంగా లభిస్తోంది. పైగా తైవాన్‌పై సైనిక చర్యను ప్రతిఘటిస్తామని, అవసరమైతే తైవాన్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని అమెరికా ప్రకటించేసింది కూడా. ఈ పరిణామాల నేపథ్యంలోనే తైవాన్‌కు ఉన్న చైనా ముప్పు కొంతవరకూ బ్రేక్‌పడిందనే చెప్పాలి. అంతర్జాతీయంగా కూడా తమకు నిరసన తప్పదని భావించిన చైనా కేవలం సైనిక విన్యాసాలతోనే సరిపెట్టింది. తన విన్యాసాలను వేర్పాటువాద చర్యలకు బలమైన శిక్ష అని ప్రకటించిచైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సమర్థించుకుంది. ఎంతలేదని భావించినా చైనా నుంచి ఎప్పటికైనా తనకు ముప్పు తప్పదని భావిస్తున్న తైవాన్‌కు ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర దేశాలతో సయోధ్యకు వెళ్లడం మంచిది. చైనాను వ్యతిరేకించే దేశాల మద్దతు పొందడం కూడా అనివార్యమైన పరిస్థితులు ఇప్పుడు ఏర్పడ్డాయి. ఐక్యరాజ్యసమితి సంపూర్ణ మద్దతును పొందగలిగితే సైనిక చర్య వంటి వాటినుంచి తప్పించుకోవచ్చన్న భావన ఆదేశ పౌరుల్లో వ్యక్తం అవుతోంది. ఇప్పటికిప్పుడు ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు ఇజ్రాయిల్ గాజాస్ట్రిప్, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను చూస్తున్న ప్రజలు యుద్ధాలను కోరుకోవడంలేదు. శాంతియుత సామరస్యవాతావరణంలో తమకు స్వయంప్రతిపత్తి ఉన్న సర్వసత్తాక సార్వభౌమత్వం ఉన్న దేశంగా భాసిల్లాలనే తైవాన్ పౌరులు కోరుకుంటున్నారు. శాంతియుత జీవనం, వాణిజ్యఆర్థికాభివృద్ధి పెరగాలంటే యుద్ధభయాలను తైవాన్‌ప్రజలు విడనాడాలి. ఆ దిశగా ఆ దేశ పాలకులుసైతం నిర్విరామంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అదేలేని పక్షంలో పక్కలో బల్లెంలా చైనానుంచి నిరంతర ఆక్రమణ ముప్పును ఎదుర్కొనక తప్పదని ప్రస్తుత చైనా విన్యాసాలు చెప్పకనే చెపుతున్నాయి. అందుకు ధీటుగా అంతర్జాతీయ గుర్తింపును సాధించడమే తైవాన్ ముందున్న కింకర్తవ్యం అని నిస్సందేహంగా చెప్పాలి.


ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.

మహాత్మాగాంధీ


అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.


ఆడమ్ స్మిత్

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరేమిటి?

**కర్ణాటకలో బిసి కమిషన్‌కు చట్టబద్ధత ఇచ్చిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిసిలకోసం 25వేల కోట్లు నిధులు కేటాయించారు. కొత్తరాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌ల్లో సిఎం జగన్మోహన్ రెడ్డి బిసి కమిషన్‌కు చట్టబద్ధత కల్పించారు. బిసిల అభ్యున్నతికి గత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వానికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో దీనిని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన తర్వాత కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసినారు. కానీ రాష్ట్రంలో కులగణాంకాలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుచూపుగా కులగణాంకాలు చేస్తారా లేదా అనేది వారి విజ్ఞతకే విడిచిపెడదాం. బిసి రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో చేస్తానన్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు చేస్తుందో లేదో! రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత పాలకులనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది.**


మన్నారం నాగరాజు

బడుగుజనంపై బాధ్యత మరుస్తున్న ప్రభుత్వాలకు బలహీన వర్గాలు ప్రతిక్షణం గుణపాఠం చెబుతాయని చరిత్ర చెబుతున్న సత్యం. ఎందుకంటే ఎంతో మంది అమర వీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బలహీనవర్గాల ప్రజానీకం ఇంకా చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో బిసిలఆర్థిక, రాజకీయ సామాజిక అభ్యున్నతిలో ప్రభుత్వ విధానం సరిగా లేదని చెప్పాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక బిసి రిజర్వేషన్ల పట్ల తీవ్ర అభ్యంతరకర వైఖరిని అవలంబించింది. గత ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చట్టాలను తమకి అనుకూలంగా మార్చుకుంటున్న దుస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. బడుగు బలహీనవర్గాలకు చెందిన వారి రిజర్వేషన్లను అమలు చేసే అంశం దొడ్డిదారిన ఆర్డినెన్స్ ద్వారా బిసిసామాజిక వర్గాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. గతంలో గత ముఖ్యమంత్రి కెసిఆరే స్వయంగా ఆ రాష్ట్రంలో బిసిల పెండింగ్ సమస్యలను పరిష్కారిస్తామని, రిజర్వేషన్లు 50శాతమే ఉండాలని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కానీ నేడు రాష్ట్రంలో పరిస్థితి మాత్రం అందుకు పూర్తిభిన్నంగా ఉంది. బిసిలకు రిజర్వేషన్లు తక్కువ ఉండాలని చెప్పడానికి కోర్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాగీరు కాదని కెసిఆర్ బహిరంగంగానే ప్రకటించిన విషయం మరువరాదు. రాష్ట్రంలో బిసిలసంఖ్య దాదాపు 56శాతం ఉన్నట్లు కెసిఆర్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తేలింది. అందుకే తమిళనాడు తరహాలో మన రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లను 61 శాతానికి వీలవుతుందని గత ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించి, నేడు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణం. కాగా గత జులైలో అసెంబ్లీలో మున్సిపల్ చట్టానికి సవరణ చేస్తూ బిల్లు ప్రవేశపెట్టారు. చట్టంలో బిసిలకు ఇంతవరకు కొనసాగిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు వల్ల తగ్గించాల్సి వస్తుందని రిజర్వేషన్లు పెంచకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ 34శాతం నుంచి 22 శాతానికి రిజర్వేషన్లనూ తగ్గిస్తూ తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల బిసిలు తీవ్రంగా నష్టపోవలసి వచ్చింది. సాధారణంగా రాష్ట్రంలో సర్పంచుల్లో 1900, ఎంపిటిసిల్లో 972, జెడ్పిటిసిలో9, ఎంపిపిలో 8-8, జెడ్పీ ఛైర్మెన్లలో ఆరు స్థానాలను బిసిలు కోల్పోవలసి వచ్చిందని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అప్పుడు జరిగిన తప్పిదాన్ని పురపాలక ఎన్నికల్లో అయినా మారుస్తారని బిసి సమాజమంతా ఆశించింది. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లిన విధంగా పాతచట్టాన్నే ఆధారం చేసుకుని మున్సిపల్ ఎన్నికలకు వెళ్లడంతో బిసిలు ఈఎన్నికల్లో కూడా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే సందర్భంగా సవరించిన బిసిగణన వివరాలు సమర్పించి తగు ఆధారాలతో కేసు వాదించకుండా కేసు ఉపసంహరించుకోవడం విడ్డూరం. ఆ విధంగా బిసిల అవకాశాలను దెబ్బకొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం వల్ల బిసిలు రాజకీయంగా నష్టానికి గురయ్యేపనిచేసింది. మున్సిపాలిటీ ఎన్నికలు ప్రకటనల నేపథ్యంలో హడావిడిగా రెండు రోజులు అసెంబ్లీ నిర్వహించి బిల్లు ఆమోదించుకోవడం వల్లసామాజికన్యాయానికి తూట్లు పొడిచినట్లు కాదా? అని అధికార పార్టీ తనకు తానే ప్రశ్నించుకోవాలి. అప్పుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రవర్తించడం లేదు. బిసిలను రాజకీయంగా దెబ్బకొట్టడం ద్వారా తన పార్టీ ప్రయోజనాలు నెరవేరుతాయని కెసిఆర్ భావించారు. బిసిలు ఎంత మందిఉన్నారు? అందులో ఏ కులం వారు ఎంత మంది ఉన్నారు? వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? తదితర వివరాలు తెలుసుకునేందుకు రాష్ట్రం




లో మరోసారి ఇంటింటి గణన చేపడుతామని గతంలోనే చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలన్న పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు గతంలో బిసిల గణన చేపట్టాలని ఉత్తర్వులు విడుదల చేసింది. బిసి కమిషన్ ద్వారా మరోసారి కులాల వారీగా లెక్కింపు చేపట్టాలని ఆదేశించింది. కోర్టుచెప్పినా కూడా బిసి జనగణన పూర్తికాలేదు. రిజర్వేషన్లు తగ్గింపు ఆలోచనలో స్పష్టమైన వైఖరిలేదు. 2014 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అమలు చేసిన80.66 శాతం రిజర్వేషన్లలో బిసిలకు 34 శాతం కేటాయించారు. పంచాయతీ ఎన్నిక కోసం2018 జూన్, జులై నెలల్లో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల్లో ఈ గణాంకాలనే పొందుపర్చారు. ఇప్పుడేమో పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్న నిబంధనలను సవరించేందుకు ఆర్డినెన్స్ ద్వారా ప్రత్యేక క్లాజ్ను రూపొందించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని చెబుతున్న ప్రభుత్వానికి మైనార్టీకి 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 50 శాతం దాటుతుందని తెలియదా? బిసిలకు 10 శాతం రిజర్వేషన్లు తగిస్తూ ఆర్డినెన్స్ జారీచేయడం సరైనదా? 2014 లో 3600 గ్రామాలను బిసిలకు కేటాయించారు. అందులో 90 శాతం స్థానాలను బిసిల్లో 112 కులాల్లో కేవలం 5,6 కులాలే కైవసంచేసుకున్నాయి. రాష్ట్రంలోని సుమారు12,751 నగ్రామ పంచాయతీలకు గానూ ఆనాడు సకల జనుల సర్వేలో ప్రభుత్వం గుర్తించిన బిసిలని ప్రామాణికంగా పరిగణించాలి. ఇక నేడు ఎంబిసిలు ఆత్మగౌరవం కోరుకోవడమనేది అతి ముఖ్యమైనది. ఎంబిసిలు అత్యంత వెనుకబడిన అల్ప సంఖ్యాక కులస్తులు దేశ జనాభాలో 20శాతంగా ఉన్నారు. మనిషిని కులంతో గుర్తించి కులంతో లెక్కించి కులంతోనే ఆదరించే సమాజంలో మనం ఉన్నాం. సంచార కులాల వారు తమ కులం పేరు చెప్పుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితి ఉంది. కులాలవారీగా చూస్తే వీరి జనసంఖ్య తక్కువైనా నేటికీ ఎంబిసిలకి రాజకీయాల్లో కులం పేరు చెప్పుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితి ఉంది. కులాల వారీగా చూస్తే వీరి జన సంఖ్య తక్కువ అయినా నేటికీ ఎంబిసిలకి రాజకీయాల్లో 75 సంవత్సరాలు ప్రాతినిధ్యం లేదు. వీరు తమ ఉక్కుపాదాల కింద నలిగిపోతుండాలని పాలకవర్గాలు, కులపరంగా, అధికులమనుకునే వారు భావిస్తున్నారు. మొత్తం 105 కులాలుగా, ఎంబిసి సంచార కులాలు బిసి జాబితాలో 349గా ఉన్నారు. వీరు ఎలాంటి గుర్తింపునకు నోచుకోకుండా కటిక దరిద్రంతో బతుకుతున్నారు. వీరికున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, అంటరానితనాన్ని పాలకులు గుర్తించాల్సిన అవసరం ఉంది. స్థానికసంస్థల్లో బిసి రిజర్వేషన్లను ఎ,బి.సి.డిలుగా వర్గీకరించి అన్ని కులాలకు ఎన్నికల్లో పాల్గొనే అవకాశం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపైనే ఉందనే విషయాన్ని మరువరాదు. పురపాలక సంఘాల్లో రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని సుప్రీంకోర్టు ధృవీకరించింది. రాజ్యాంగ అధికరణ 15(4) ప్రకారం బిసిలకు రాష్ట్రప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పించవచ్చు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టానికి ఇదే అధికరణ వర్తిస్తుంది. బిసిల రిజర్వేషన్లపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అత్యున్నత న్యాయస్థానం సూచించినప్పటికీ ప్రభుత్వం ఖాతరు చేయలేదు. ఈ నేపథ్యంలో బిసి రిజర్వేషన్లను మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటికే ఉన్న 33 శాతం అమలుపరిచిన వర్గాల వారీగా ఎబిసిడిలుగా అమలు చేయాలని ప్రజాప్రతినిధులు, మేధావులు, బిసిలు, ఎంబిసిలు ప్రభుత్వంపై పెద్దఎత్తున ఒత్తిడితేవాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిసిలకు ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చింది. చేతివృత్తుల సంక్షేమంకోసం పాటుపడుతామని ఆధునిక పద్ధతిలో వృత్తులను మారుస్తామని ప్రగల్భాలు పలికింది. కెసిఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత యేడాది తిరగక ముందే తాను ప్రవేశపెట్టిన తొలిబడ్జెట్లో వెనుకబడిన తరగతుల కార్పొరేషన్‌కి, వివిధ ఫెడరేషన్లను నిధులులేకుండాచేశారు. కొన్ని రోజులు బిసి కమిషన్ సమయం అయిపోయి దాదాపు మూడు నెలలు కావొస్తున్నా బిసి కమిషన్ ఏర్పాటు చేయలేదు. కర్ణాటకలో బిసి కమిషన్‌కు చట్టబద్ధత ఇచ్చిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిసిలకోసం 25వేల కోట్లు నిధులు కేటాయించారు. కొత్తరాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌ల్లో సిఎం జగన్మోహన్ రెడ్డి బిసి కమిషన్‌కు చట్టబద్ధత కల్పించారు. బిసిల అభ్యున్నతికి గత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వానికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో దీనిని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన తర్వాత కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసినారు. కానీ రాష్ట్రంలో కులగణాంకాలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుచూపుగా కులగణాంకాలు చేస్తారా లేదా అనేది వారి విజ్ఞతకే విడిచిపెడదాం. బిసి రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో చేస్తానన్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు చేస్తుందో లేదో! రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత పాలకులనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. •

# దళితుల అభివృద్ధికి కేటాయింపులు సరే..ఖర్చు ఏదీ?

**గుర్రం రామోహన్ రెడ్డి**

దళితుల ఆర్థిక పురోభివృద్ధికి నిధులు కేటాయించడం తప్ప ఖర్చు మాత్రం చేయడం లేదు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న దళితుల ఆర్థిక ప్రగతికి బాటలు వేయడానికి దళితుల సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఖర్చు చేయడంలో చిత్తశుద్ధి పూర్తిగాలోపించింది. రాష్ట్ర బడ్జెట్‌లో షెడ్యూల్ కులాలకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చుచేసే వ్యవస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటుఅయింది. ఎస్సీల ప్రత్యేక అభివృద్ధి నిధికి కేటాయించిన నిధులు 54 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దళితుల ప్రగతి కోసం ఒక సంవత్సరం ఖర్చు చేయని నిధులు మరుసటి సంవత్సరం ఖర్చు చేయాలన్న యోచన పాలకుల్లో సన్నగిల్లింది. ఒక వైపు నిధులు కేటాయించి ఖర్చుచేయకపోవడం, మరోవంక కేటాయించిన నిధులను ప్రభుత్వాలు ఇతర పథకాలకు దారి మళ్లించడం పరిపాటి అయింది. గడిచిన దాదాపు 10 యేళ్ల కాలంలో నిధుల ఖర్చును పరిశీలిస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. ఎస్సీకులాల అభివృద్ధి శాఖతోపాటు మరో 42 ప్రభుత్వ శాఖలకు కేటాయింపులు జరుగుతాయి. 2014-15నుంచి2022-23 ఆర్థిక సంవత్సరాలను పరిశీలిస్తే ఎన్ని నిధులు కేటాయించారు. ఎంత ఖర్చు చేశారో విశదమవుతుంది. ఎస్సీ కులాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి కింద ఒకలక్షా 41వేల 160.37వేల కోట్లు కేటాయించగా 78.008.27 కోట్లు అంటే 55శాతం మాత్రమే ఖర్చుచేశారు. ఖర్చు చేయకుండా రూ.63,152.10కోట్లు. గతప్రభుత్వంలో 7,579.15 కేటాయించగా, విడుదల చేసింది మాత్రం 3,235.16 కోట్లు కాగా ఖర్చుచేసింది. 2,936.19 కోట్లు. 2015-16 సంవత్సరంగాను, 8,089.24కోట్లు కేటాయించగా, విడుదల చేసింది 4,380.80 ఖర్చుచేసింది. 4,682.48 ఖర్చు చేయనిమొత్తం 3,408.76 కోట్లు. 2016-17 సంవత్సరంలో 10,483.96 కోట్లుగా విడుదల చేసింది. 5,257.61 కోట్లు కాగా ఖర్చు చేయని మొత్తం 5,226.35 కోట్లు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది. 2017-18 సంవత్సరంలో 14,375.13 కోట్లు కాగా విడుదలచేసింది 9,990.22 కోట్లు ఖర్చు చేయని మొత్తం 4,384.91 కోట్లు. అంటే దళితుల పట్ల ఎంత నిబద్ధత ఉందో స్పష్టం అవుతుంది. 2018-19 సంవత్సరంగాను 16,452.79 కోట్లు కాగా విడుదల చేసింది 11,077.26 కోట్లు. ఖర్చుచేసింది 10,989.18కోట్లు ఖర్చుచేయని మొత్తం 5,463 కోట్లు. 2019-20 సంవత్సరంలో 12,400.22 కోట్లు కాగా విడుదల చేసింది 13,778.88, ఖర్చు చేసింది 10,744.79 కాగా ఖర్చు చేయని మొత్తం 1655.43 కోట్లు. అంటే దళితుల అభివృద్ధి పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుస్తుం ది. 2020-21 సంవత్సరంలో 16,534.97 కాగా, విడుదల చేసింది 10,223.99, ఖర్చు చేసింది 11,474.80 కోట్లు ఖర్చు చేయని మొత్తం 5,060.17కోట్లు. 2021-22 సంవ త్సరంలో 21,306.85 కోట్లు కాగా, విడుదల చేసింది. 19,180.60 కోట్లు, ఖర్చుచేయని మొత్తం 5,629.17కోట్లు, 2022-23 సంవత్సరంలో 33,937.76 కోట్లు కాగా విడుదలచేసింది. 26,817.75 కోట్లు ఖర్చు చేసింది. ఖర్చు చేసింది 6,225.25 కోట్లు ఖర్చు చేయని మొత్తం 27,712.01కోట్లు. కేటాయింపులు, విడుదల చేయడం తప్ప ఖర్చు చేసే విషయంలో గత ప్రభుత్వం దళితుల వర్గాల పట్ల ఎంత నిబద్ధత ఉందో తేటతెల్లం అవుతుంది. తెలంగాణ ఎస్సీ, అభివృద్ధి శాఖకు 2014-2023 వరకు 37,781.16 బడ్జెట్‌లో నిధులు కేటాయించగా ఖర్చుచేసింది మాత్రం 16,458.41కోట్లు మాత్రమే అంటే 21,322.75 కోట్లు ఖర్చు చేయని దుస్థితిదాపురించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దళితులు తీవ్ర అలక్ష్యానికి గురయ్యారని పుంకానుపుంఖాలుగా ప్రకటనలు కురిపించిన గతప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ, అభివృద్ధి శాఖ నిధులను పూర్తిస్థాయిలో ఎందుకు ఖర్చు చేయలేదని ఆవర్గాలు గట్టిగా ప్రశ్నిస్తున్నాయి. •

# మాతృభాషలో పొరపాట్లు, ఆంగ్ల భాషతో అగచాట్లు

**ననుబోలు రాజశేఖర్**

మానవుడు అనాగరిక దశ నుంచి నాగరికుడిగా రూపాంతరం చెందడంలో మానవుడు సృష్టించుకున్న భాష కీలక పాత్ర పోషించిందని చెప్పడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. మానవులు తమ ఆలోచనలను, భావావేశాలను సంజ్ఞలు ద్వారా వ్యక్తీకరించే దశ నుంచి ఒక భాష ద్వారా వ్యక్తపరుచుకునే పరిపక్వతను సాధించిన తర్వాత, మానవుల మధ్య సంబంధాలు మెరుగుపడి వారి అభివృద్ధి మొదలైంది. భాష మానవ జాతికి గొప్పఆవిష్కరణ. ప్రపంచంలోని ప్రతి మనిషి తన ఆలోచనలను ఇతరులకు తెలియచేయడానికి, ఇతరుల ఆలోచనలను తెలుసుకోవడానికి ఉపయోగించే మాధ్యమమే భాష. భాషకు లిపి, భాషాసూత్రాలు, వ్యాకరణం, సాహిత్యం ముఖ్యమైన అంశాలు. ప్రపంచంలోని మానవ భాషల సంఖ్య సుమారు ఏడువేల వరకు ఉండవచ్చని అంచనా. మన భారతదేశంలో 3,372 భాషలు మాట్లాడేవారున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఇన్ని భాషలు మాట్లాడే దేశం కానరాదంటే అతిశయోక్తి కాదు. మనిషి మనసులోని భావాలను ఎదుటి వారికి అర్థం అయ్యేటట్లుగా మాటల రూపంలో చెప్పడానికి అలాగే ఎదుటివారి భావాలను మాటల రూపంలో విని అర్థం చేసుకోవడానికి భాష ఉపయోగపడుతుంది. ఒక విషయం మాట్లాడటానికి, చదవడానికి రాయడానికి, వినడానికి భాష అనేది చాలా ప్రధానం. భాష తెలిసి ఉండడం వలన ఒక విషయం గురించి కూలంకషంగా అధ్యయనం చేయవచ్చును. సైగల ద్వారా మనిషి మనసులోని భావాలను వ్యక్తం చేయడం కూడా ఒక భాషే. యావత్తు ప్రపంచ మానవాళిని అనుసంధానం చేయగల దివ్యమైన సృష్టి ఈ భాష. పుట్టిన బిడ్డ అమ్మఒడిలో ఉగ్గుపాలతో పాటు అమ్మ నేర్పే భాషను నేర్చుకుంటుంది. ఉగ్గుపాలతో పాటు అమ్మ నేర్పిన భాషనే మాతృభాష అంటారు. అలాగే బిడ్డ ఎదిగే కొద్దీ తన చుట్టూ ఉన్న ప్రపంచంతో తన ఆలోచనలను అనుసంధానం చేసుకొని అభివృద్ధిని సాధించడానికి అవసరమైన ప్రామాణిక భాషలను నేర్చుకోవలసిన అవశ్యకత ఉంటుంది. ఒక వ్యక్తి ఏ భాషనైనా నేర్చుకోవడానికి పునాది మాతృభాషే. అలాంటి మాతృభాషను నేర్చుకునే దశలో పొరపాట్లు జరిగితే ఆ వ్యక్తి మరే ఇతర భాషలోనూ పరిపూర్ణత సాధించలేడని చెప్పడంలో అవాస్తవం లేదు. ఒక భాషను నేర్చుకుని దానిపై పట్టు సాధించడం అంటే ఆ భాషను అర్థం చేసుకోగలగడం. వ్యాకరణ, ఉచ్చరణ దోష రహితంగా మాట్లాడగలగడం, చదవగలగడం, రాయగలగడం. ఈ నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా నేర్చుకోగలిగితే ఏ భాషలోనైనా పట్టుసాధించవచ్చు. అయితే నేటి యువతకు ఈ నాలుగు నైపుణ్యాలపై తగినంత తర్ఫీదు అవగాహన లేకపోవడం వల్ల వారు భాషపై పట్టునుకోల్పోతున్నారు. ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో అర్హతలు ఉన్నవారెవరైనా ప్రపంచంలో ఎక్కడికెళ్లైనా ఉద్యోగాన్ని సంపాదించి హాయిగా జీవించవచ్చు. అయితే నేటి ప్రపంచంతో పోటీ పడాలంటే ప్రపంచంలో సుమారు 60కిపైగా దేశాల్లో 135 కోట్లకుపైగా ప్రజలు మాట్లాడుతున్న 'యూనివర్సల్ లాంగ్వేజ్' ఆంగ్ల భాషను ముందుగానే నేర్చుకోవలసిన అవశ్యకత ఉంది. ఈ కారణం చేతే విద్యార్థులు ప్రాథమిక విద్య నుంచే ఆంగ్ల మాధ్యమంలో చదువుతూ, మాతృభాషను మొక్కుబడిగా చదువుతున్నారు. కానీ ప్రాథమిక విద్య నుండి డిగ్రీ విద్య వరకు ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్నా, విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించకపోగా మాతృభాషపై కూడా పట్టును కోల్పోతున్నారు. ప్రాథమిక విద్య నుంచి నేర్చుకుంటున్నా కూడా ఆంగ్ల భాషపై పట్టు సాధించలేకపోవడానికి, మాతృభాషపై పట్టుకోల్పోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా విద్యార్థులు ఈ భాషలకు సంబంధించిన కోర్సులను నేర్చుకునే సమయంలో వాటిని పరీక్షల్లో ఉత్తీర్ణత కోసం చదివే కోర్సులుగానే భావించడమనేది ఒక కారణం. అలాగే ప్రతి విద్యార్థికి తన మాతృభాషలోఏకాగ్రతగా వినగలిగే, వ్యాకరణ, ఉచ్చరణ దోషరహితంగా మాట్లాడగలిగే, చదవగలిగే, రాయగలిగే నైపుణ్యాలను నేర్పి మాతృభాషలో పటిష్టమైన పునాది ఉన్న ఏ విద్యార్థి అయినా ఇతర భాషలను స్పష్టంగా నేర్చుకోగలుగుతాడనేది అక్షర సత్యం. అలాగే మనిషి అభివృద్ధికి భాషకూ మధ్య ఉన్న సహసంబంధాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలాగా వివరించలేకపోవడం వేరొక కారణం. అంతేకాదు నేటి యువతను పరిశీలించినప్పుడు వారు మాతృభాషపైన తెలుగులో మాట్లాడిన దానిని తెలుగు అక్షరాల రూపంలో రాయలేకపోతున్నారు. అలాగే ఆంగ్ల భాషలో వ్యాకరణ దోషాలు లేకుండా ధారాళంగా మాట్లాడలేకపోతున్నారు. నేటి యువత వాట్సాప్ మెసెజ్ కల్చర్‌ని చూస్తుంటే వారుతెలుగులో అనుకున్న భావాన్ని ఇంగ్లీష్ అక్షరాల రూపంలో రాయడానికి అలవాటుపడుతున్నారు. అంటే తెలుగు, ఇంగ్లీష్ రెండూ మిక్స్ చేసిన ఒక లాంగ్వేజ్‌ని వారు ఉపయోగిస్తున్నారు. ఈ మిక్స్‌డ్ లాంగ్వేజ్‌ని మనం సరదాగా తెంగ్లీష్ అని అనవచ్చు. అందుకే నేటి యువత ఆంగ్ల భాషతోపాటుగా మాతృభాషపై కూడా పట్టుకోల్పోతున్నారు. యువత ఈ మిక్స్‌డ్ లాంగ్వేజ్ నుంచి వెంటనే బయటపడాలి. లేకపోతే వారికి మాతృభాషలో పొరపాట్లు, ఆంగ్లభాషతో అగచాట్లు తప్పవు. మనిషిలోని వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేది భాషే. భాషపై పట్టు సాధించని వ్యక్తి తనలోని సృజనాత్మక శక్తిని ప్రపంచానికి పరిచయం చేసుకోలేడు. అందుకే ప్రాథమిక విద్య నుండే తప్పనిసరిగా అమ్మనేర్పిన కమ్మని మాతృభాషలో విద్యార్థులకు గట్టి పునాది వేయాలి. ఆ పునాదే ఇతర ప్రామాణిక భాషలను నేర్చుకోవడానికి ఆసక్తిని కలిగిస్తుంది. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా వినడం, మాట్లాడం, చదవడం, రాయడంపై చక్కటి తర్ఫీదిస్తూ భాషపై మంచి ఆసక్తిని కలిగించాలి. ఈ నాలుగు నైపుణ్యాలను అలవాటుగా మార్చుకున్న విద్యార్థి ఏ భాషలోనైనా పట్టు సాధించగలరు. మన మాతృభాష కాని ఆంగ్ల భాషను విద్యార్థులు సమర్థవంతంగా నేర్చుకోవాలంటే అందుకు అవసరమైన వాతావరణాన్ని విద్యాసంస్థలు సృష్టించగలగాలి. ప్రాథమిక విద్య నుండి మాతృభాషలో మాధ్యమంలో చదవాలా లేక ఆంగ్ల భాష మాధ్యమంలో చదవాలా అనే మీమాంస అవసరం లేదు. మన ప్రవృత్తికి మాతృభాష ఎంత అవసరమో మన వృత్తికి నేడు ఆంగ్ల భాష కూడా అంతే అవసరం. •

# ప్రజావాక్కు



## చేనేత పార్కుల ఏర్పాటు

కేంద్రం ప్రకటించిన ఏడు చేనేత పార్కులలో ఒక టెక్స్టైల్ కార్ఖానాగాఇండియా అవతరించబోతోంది. అంత మాత్రమే కాకుండా కేంద్రం ప్రకటించిన ఏడు పార్కులు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ అన్ని నదితీర రాష్ట్రాలు కావడం ముఖ్యం. తెలంగాణ మహారాష్ట్రాలలో శ్రేష్టమైన పత్తి పండడం గమనించవచ్చు. ముఖ్యంగా కర్ణాటకలో పెట్టబోయే పార్క్‌కి హైదర్ అలీ పేరుసముచితంగా ఉంటుంది. ఎందుకంటే సేనాధిపతిగా పనిచేసి సర్వస్వతంత్రాన్ని ప్రకటించుకున్నాడు. అంతమాత్రమేకాదు తనరాజ్యాన్ని మద్రాస్ నుండి శాంతోమువరకు విస్తరించినవాడు. దేశ పారిశ్రామిక ప్రగతిలో14శాతం వాటాను, జిడిపిలో నాలుగుశాతం వాటాను ఆక్రమిస్తున్న ఈరంగానికి మరిన్ని ఇంసెంటివేస్ ఇవ్వాలి.

-భారత అవినాష్, జనగామ

## కొరవడిన నిఘా

భద్రత విషయంలో ఒక్క సిసికెమెరా వందమంది పోలీసులతో సమానమని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం వీటినిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధాన రహదారుల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో, జనావాసాలు ఎక్కువగా ఉన్నప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు, పసిపిల్లలు, ఎవరైనా వ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

- కె.శ్రావణ్, హైదరాబాద్

## సామాన్యుడి కష్టాలు

సార్వత్రిక ఎన్నికలు అనంతరం రౌడీషీటర్ల కారణంగా పోలీసు వారినిబంధన ప్రకారంపెట్రోల్‌బంక్‌లో ఖాళీసీసాలోపెట్రోల్ నింపడాన్ని నిషేధించారు. ఈ ప్రక్రియ వలన శాంతి భద్రత చర్యలు సక్రమంగా నడవవచ్చు. కానీ అత్యవసర పరిస్థితులలో వాహనం ఇంధనం లేక ఆగిపోయినప్పుడు ఇబ్బందులు సామాన్యుడికి మాత్రమే. పోలీసు వారు ముందస్తు చర్యలో భాగంగా రౌడీషీటర్లను బైండోవర్ కేసులతో ముందస్తు అరెస్టుతో నివారించవచ్చు.

-ఎస్‌కె. మీరా, రాజమండ్రి

## గృహ సందర్శన వృత్తిలో భాగం

ఎపి విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీన్‌ప్రకాశ్ ఇటీవల నిర్వహించిన డెస్క్ ఫ్రంద్రిన్సిపల్ సెక్రటరీ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఏడాదిలో రెండుసార్లు విద్యార్థుల ఇళ్లను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, ప్రవర్తన, అభ్యసన సామర్థ్యాల గురించి తల్లిదండ్రులతో చర్చించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ఎందరో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇప్పటికే ఈకార్యక్రమాన్ని అమలుపరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవారు ఎక్కువగా పేద, వెనుకబడిన వర్గాలవారు. సాధారణంగానే ఈ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంటూ సమయపాలన పాటించరు. ప్రభుత్వ ఉపాధ్యాయులు నిత్యం అటువంటి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడడం ద్వారా పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధ్యమైంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## బెట్టింగ్‌లను నిషేధించాలి

ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థి పెడుతున్న ఖర్చు రూ. 50 నుంచి రూ.100 కోట్ల వరకు, ఎంపి అభ్యర్థులైతే రూ.వందలకోట్లల్లో ఖర్చు చేసారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ అనారోగ్యకర ఒరవడి అభ్యర్థుల గెలుపోటములపై సాగుతున్న బెట్టింగ్‌ల్లోకి చొరబడింది. గతంలో బెట్టింగ్‌లంటే రూ.వేలల్లో నగదు రూపంలో ఉండగా తాజాగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడై కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వెబ్‌సైట్లు, ఆన్‌లైన్‌లు, యాప్‌ల వంటి డిజిటల్ వ్యవస్థలతోపాటు పెద్దఎత్తున ఆఫ్‌లైన్, మాన్యువల్ బెట్టింగులూ సాగుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పర్యావరణంపై అవగాహన కల్పించాలి

నేడు ప్రజలలో కొద్దో గొప్పో పర్యావరణ స్పృహ వచ్చింది. రాబోయే కాలంలో ఇంకాస్పృహ పెరిగే అవకాశముంది. సాధారణ ప్రజానీకంతోపాటు రాజకీయ పార్టీలలో కూడా పర్యావరణం పట్ల అవగాహన ఉండాలి. ఎన్నికల ప్రచారాలలో అటవీ విస్తీర్ణం, పచ్చదనం గురించి ఏ ఒక్కరూమాట్లాడడం లేదు. బడ్జెట్‌లో పర్యావరణ సంరక్షణ, మొక్కల పెంపకం, కాలుష్య నివారణలకు తగిన కేటాయింపులు ఉంటాయని ఏ ఒక్క రాజకీయ పార్టీ మేనిఫెస్టోలలో అంశంగా లేకపోవడం పెద్ద లోపం.

-జి.అశోక్, గోదూర్ జగిత్యాలజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పెరుగుతున్న కరోనా కొత్త కేసులు

## ఆరోగ్యమంత్రిత్వశాఖ కీలక ఆదేశాలు!



**న్యూఢిల్లీ, మే 26:** సింగపూర్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో కొత్త వైరస్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం వారంరోజులపాటు దేశంలోని వివిధరాష్ట్రాల్లో ర్యాండమ్‌గా శాంపిల్స్ తీసుకుని సర్వే చేపట్టనున్నారు. మారిన కొవిడ్ స్వరూపం కారణంగా ప్రమాదం, ఆందోళన కలిగించే విషయంకాదని ఆరోగ్య శాఖ మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులతోపాటు నిపుణలు పేర్కొంటున్నారు.ప్రస్తుతం జూన్ రెండో వారం లో జరిగే ర్యాండమ్ శాంపిల్ సర్వే నివేదిక ఆధారంగా తర్వాత వ్యూహాన్ని రూపొందించనున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖలో జరిగిన కీలక సమావేశంలో కొవిడ్ మారిన రూపంద్వారా ప్రభావితమైన రోగులు, రాష్ట్రాలపై చర్చించారు. సమాచారం మేరకు.. కెపి.1, కెపి.2, వేరింట్లకు సంబంధించి 325 వెలుగులోకి వచ్చాయి. ఇందులో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 34 కెపి.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా బెంగాల్‌లో 23 కేసులు రికార్డయ్యాయి. మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్, రాజస్థాన్‌లో ఇద్దరికి సోకినట్లు గుర్తించారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. గోవా, హర్యానా, ఉత్తరాఖండ్‌లో కొత్త వేరియంట్ కేసులు ఒక్కొక్కటి చొప్పున నమోదయ్యాయి. ఇక దేశంలో ఇప్పటి వరకు సుమారు 290 కెపి.2 వేరియంట్ కేసులు నమోదవగా.. ఇందులో మహారాష్ట్రలోనే 148 కేసులు నమోదయ్యాయి.

పశ్చిమ బెంగాల్‌లో 36, రాజస్థాన్‌లో 21, గుజరాత్‌లో 23, ఉత్తరాఖండ్‌లో 16, గోవాలో 12, ఒడిశాలో 17, ఉత్తరప్రదేశ్‌లో 8, కర్ణాటకలో 4, హర్యానాలో 3, హర్యానాలో 3, మధ్యప్రదేశ్, ఢిల్లీలో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్లు, సబ్ వేరియంట్లపై నిఘా వేసేందుకు ర్యాండమైజ్ శాంపిల్స్ సర్వే సేకరించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసులు నమోదైన రాష్ట్రాల్లో రాబోయే రెండు వారాల పాటు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తోపాటు శాంపిల్స్ సేకరించాలని చెప్పింది. అయితే, వేరియంట్లతో ప్రమాదమేమీ లేకపోయినప్పటికీ.. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ పరిస్థితిని నిశితంగా గమనిస్తుందని సంబంధితశాఖ సీనియర్ అధికారులు తెలిపారు. మరోవైపు డాక్టర్ ఎన్‌కె అరోరా కొత్త కేసులతో భయ పడాల్సిన అవసరం ఏమీ లేదని పేర్కొం టున్నారు. వివిధ ప్రాంతాల్లో నమోదవుతున్న కేసులను పరిగణనలోకి తీసుకొని ర్యాండమ్ శాంపిల్ సర్వేకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులు నమోదైన ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని.. ప్రజలంతా ఆరోగ్యంగా ఉన్నారన్నారు.

# ఆగిఉన్న బస్సును ఢీకొట్టిన డంపర్

## 12 మంది మృతి, మరికొందరికి గాయాలు



**లక్నో, మే 26:** రోడ్డుపక్కన నిలిచి ఉన్న బస్సునను ముందునుంచి వస్తున్న డంపర్ ఢీకొనడంతో డంపర్‌పై బస్సు ఎగిరిపడింది. ఈప్రమాదంలో 12 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్‌పూర్ ఖుతార్‌పట్టణంలోని తికునియానుంచి గోలావైపు రెండు కిలోమీటర్లదూరంలో ఒక ధాబా ఉంది. లఖింపూర్‌ఖేరీనుంచి ఒకప్రైవేటు బస్సు శనివారం రాత్రి 11 గంటలప్రాంతంలో ఈ ధాబా వద్ద ఆగింది. కొంతమంది బస్సుదిగి భోజనానికి వెళ్లగా చాలామందిప్రయాణీకులు బస్సులోనే కూర్చున్నారు. అదేసమయంలో ఖుతార్‌నుంచి వస్తున్న బ్యాలస్ట్‌లోడ్ అయిన డంపర్ బస్సును ఢీకొట్టింది. తర్వాత డంపర్ బస్సుపై పడింది.ప్రమాద సమాచారాన్ని స్థానికులు పోలీసులకు చేరవేసారు. ఈ ఘటనలో 12 మంది మృతిచెందగా 30 మందికిపైగాప్ర పయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో సుమారు 75 మందిప్రయాణీకులున్నట్లు సమాచారం. క్షతగాత్రులను వైద్యకళాశాలకు తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. బాధితులంతా సిధౌలిలోని కమ్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బడాజాతా గ్రామానికి చెందిన వారని, పూర్ణగిరి మాతను దర్శించుకునేందుకు వెళుతుండగా ప్రమాదంజరిగిందనిచెప్పారు. మృతుల్లో మహిళలు పిల్లల సంఖ్య ఎక్కువ ఉంది. క్షతగాత్రుల ఆర్తనాదాలతో అక్కడ భయానక వాతావరణం అలుముకుంది. క్రేన్‌సాయంతో డంపర్‌ని తీయడానికి గంటసమయం పట్టింది. ఘటనపై యోగి ఆదిత్యనాథ్ సర్కార్ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చింది.

# ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

## ఏడుగురు నవజాత శిశువుల దుర్మరణం

### ఆసుపత్రి యాజమాని అరెస్టు



**న్యూఢిల్లీ, మే 26:** దేశరాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. తూర్పుఢిల్లీ ప్రాంతం వివేక్ విహార్‌లో ఉన్న శిశు సంరక్షణ ఆసుపత్రిలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఏడుగురు నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోంది. వీరిలో కొంతమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వివరాలప్రకారంశనివారం రాత్రి ఈ సంఘటన జరిగింది. సమాచారం అందినవెంటనే అక్కడికిచేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చారు. మంటలవ్యాప్తికిగల కారణాలపై ఆరాతీస్తున్నారు. కేసునమోదుచేసి పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో ఢిల్లీలోని షహదారాప్రాంతంలో కూడా ఓ నివాసభవనంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది 13 మందిని రక్షించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో గేమింగ్ జోన్‌లో చెలరేగిన మంటల్లో 27 మంది అగ్నికి ఆహుతి అయిన సంగతి తెలిసిందే. ఈఘటన నుంచి తేరుకోకముందే ఢిల్లీలో నవజాత శిశువల మరణం ఆందోళనకరంగా ఉంది. కాగా ఈ ఆసుపత్రి యజమానిని ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని ప్రస్తుతం పూర్తి వివరాలు, అనుమతులు, రిజిస్ట్రేషన్, ఇతర లైసెన్సులు అన్నింటినీ వాకబుచేస్తున్నారు. ఢిల్లీలోని ఆసుపత్రిలోజరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈ కష్టసమయంలో నా ఆలోచనలన్నీ మృతుల కుటుంబాలగురించే. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు.

# 'పోల్' పదనిసలు



ఆదివారం మీర్జాపూర్‌లో ప్రధాని మోడీ బహిరంగసభ సందర్భంగా అభిమానుల సంరంభం

## ఆరో విడతలో 61.20% పోలింగ్

### ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్

**న్యూఢిల్లీ, మే 26:** లోక్‌భ ఎన్నికలకు ఆరోవిడత జరిగిన ఎన్నికల్లో సుమారు 61.20శాతం పోలింగ్ నమోదయిందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆదివారం ఉదయం 11.45 గంటలకు ఎన్నికల సంఘం పోలింగ్ డేటా విడుదలచేసింది. అన్ని పోలింగ్‌కేంద్రాల సిబ్బంది తిరుగుముఖం పట్టారని, వారినుంచి తుది వివరాలు అందిన తర్వాత పోలింగ్‌శాతం మరోసారి అప్‌డేట్ చేస్తామని ఈసీ వివరించింది. తాజాగా వెల్లడించిన డేటాప్రకారం పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా 79.47శాతం పోలింగ్‌నమోదయింది. ఆ తర్వాత ఒడిశాలో 69.56శాతం జార్ఖండ్‌లో 63.76శాతం, హర్యానాలో 60.40శాతం, ఢిల్లీలో 57.67 శాతం, బీహార్‌లో 55.24శాతం, జమ్ము కాశ్మీర్‌లో 54.30శాతం, ఉత్తరప్రదేశ్‌లో 54.03శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరో విడతలో ఆరురాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. మొత్తం 58 నియోజకవర్గాల్లో 889 మంది బరిలో నిలిచారు. జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుంది. దాంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియనుంది. జూన్4న ఫలితాల వెల్లడి అనంతరం లోక్‌సభ ఎన్నికలప్రక్రియ పూర్తవుతుంది.

## సమాజ్‌వాదీకి వేసి పవిత్రమైన ఓటును వృధా చేయొద్దు

### మీర్జాపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**మీర్జాపూర్(యుపి),మే 26:** సమాజ్‌వాదీ పార్టీకి ఓటువేసి వృధా చేయవద్దని సుస్థి రమైన ప్రభుత్వం ఏర్పాటుచేసే పార్టీకే ఓటువేయాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. యుపిలోని మీర్జాపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇండియా కూటమి నేతలగురించి అందరికీ తెలుసునని వారు మతతత్వ కులతత్వ వాదులని ప్రధాని విమర్శలుచేసారు. ఎప్పుడు వారిప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కులం ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. యాదవ కులంలో ఎందరో పేరున్న వ్యక్తులున్నప్పటికీ తమ కుటుంబసభ్యులకే అఖిలేష్ టికెట్లు ఇస్తుంటారని ఎద్దేవా చేసారు. సమాజ్‌వాదీ పార్టీనేతలు పట్టుబడిన టెర్రిస్టులను కూడా విడిచిపెట్టేస్తారు. విభేదించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తుంటారు. ఉత్తరప్రదేశ్, పూర్వాంచల్‌ను మాఫియాకు స్వర్గధామం చేస్తుంటారు. సమాజ్‌వాది ప్రభుత్వంలో లైఫ్ కావచ్చు. ల్యాండ్‌కావచ్చు. ఎప్పుడు లాగేసుకుంటారో ఎవరికీ తెలియదు. మాఫియాను ఓటుబ్యాంకుగా వారు చూస్తుం టారని మోడీ ధ్వజమెత్తారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని కూడా ఇండికూటమి ఇపుడు తమ లక్ష్యంగా చేసుకుందని ఎస్సీఎస్టీ ఒబిసి నుంచి రిజర్వేషన్లను ఊడ పీకాలని చూస్తోందని, మంతం ఆధారంగా రిజర్వేషన్లు ఉండరాదని రాజ్యాంగం స్పష్టంగాచెపుతోం దన్నారు. పోలీస్ పిఏసిలో కూడా ముస్లింలకు 15శాతం రిజర్వేషన్ ఇస్తామని సమాజ్‌వాది పార్టీ ప్రకటించిందని వారి ఓటు బ్యాంకు కోసమే ఎస్సీ, ఎస్టీ ఒబిసి రిజర్వేషన్లను ఊడలాక్కోవాలని అనుకుంటున్నదని చెప్పారు. పేదలు దళితులు వెనుకబడిన తరగతులవారికోసం తాము అంకితభావంతో పనిచేస్తామనిమోడీ భరోసా ఇచ్చారు.

**కప్పులుకడిగి, టీలు అమ్మి వచ్చా...ప్రధాని భావోద్వేగం:** మీర్జాపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ భావోద్వేగానికి లోనయ్యారు. తాను బాల్యంలో కప్పులు,ప్లేట్లు కడిగి, టీలు అందిస్తూ పెరిగానని చెప్పారు. తనకు టీకి మధ్య చాలా లోతైన సంబంధం ఉందని ఆయన పేర్కొంటూ ఒకింత ఉద్వేగానికిలోనయ్యారు. విపక్షాలు తనపై గతంలోచేసిన విమర్శలను ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్న మోడీ తనబాల్యంగురించి చెప్పుకోడానికి తనకేమీ చిన్నతనం లేదని కష్టసుఖాలు మానవులకే ఎదురవుతాయని అన్నారు. దేశ ప్రజలందరి ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టం అని అన్నారు.

# శిథిలాల కింద 670 మందికిపైమాటే..

## పపువాగునియాలో విరిగిపడిన కొండచరియలు



**పోర్టుమోర్స్‌బై(పపువాన్యూగునియా), మే 26:** పసిఫిక్ దేశం అయిన పపువాన్యూగునియాలోని ఎన్గా ప్రావిన్స్‌లో పెద్ద ఎత్తున కొండ చరియలు విరిగిపడి భీభత్సం సృష్టించింది. ఈ ప్రకృతి విపత్తుకారణంగా తొలుత 100 మందికిపైగా మృతిచెందారని భావించారు. అయితే ఈసంఖ్య భారీగానే ఉందని ఐక్యరాజ్యసమితి తాజాగా అంచనావేసింది. దాదాపు 670 మందికిపైగా ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అంతర్జాతీయ వలసల సంస్థ తెలిపింది. సుమారు నాలుగు ఫుట్‌బాల్‌మైదానాలమేర విస్తీర్ణంలో శిథిలాలు పరుచుకున్నాయని అంచనా వేసారు. ప్రమాద సమయంలో తొలుత 60 ఇళ్లు కొండచరియల కింద నేలమట్టమయినట్లు భావించామని, అయితే స్థానికఅ ధికారుల లెక్కల్లోమొత్తం 150 ఇళ్లు శిథిలాలకింద కూరుకుపోయినట్లు తెలిసిందని ఆ విభాగం వెల్లడించింది. సుమారు 670 మందికిపైగా సమాధి అయినట్లు అంచనా వేస్తున్నారు. ఆరునుంచి ఎనిమిది మీటర్ల లోతులో చిక్కుకుపోయిన వారుప్రాణాలతో బయటపడే అవకాశం దాదాపు లేనట్లే అని వలసల సంస్థ అధికారులు తెలిపారు. ఆదివారం నాటికి కేవలం ఐదు మృతదేహాలు మాత్రమే వెలికితీసారు. మరోవైపుప్రాణాలతో బయటపడిన వారిని అధికారులు సురక్షితప్రదేశాలకు తరలిస్తున్నారు. పపువాన్యూగునియా రాజధాని మోర్ట్‌మోర్స్‌బైకి 600 కిలోమీటర్ల దూరంలోని ఎన్గాప్రావిన్స్‌లో ఈ విపత్తు సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుఝామున 3 గంటలకు ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో ఈదుర్ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణనష్టం భారీగా వాటిల్లింది. ఒకవైపు మరిన్ని కొండ చరియలు విరిగిపడే ముప్పుపొంచి ఉండటం మరోవైపుప్రావిన్స్ రాజధాని వాబాగ్ నుంచి సంఘటనాస్థలానికి చేరుకునే మార్గంలో తెగల ఘర్షణల కారణంగా బాధితులకు సహాయక సామగ్రిచేరవేయడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. సహాయక కాన్వాయ్‌లకు సైనికులు భద్రత కల్పిస్తున్నారు.

## దూకుడు తగ్గించిన తైవాన్ కొత్త అధ్యక్షుడు



**తైపీ, మే 26:** తైవాన్ కొత్త అధ్యక్షుడు లాయ్ చింగ్‌తే బాధ్యతలు స్వీకరిస్తూ చేసిన ప్రసంగంలో చైనాపై విరుచుకుపడ్డారు. బీజింగ్‌కు ఈ విషయం ఆగ్రహం రప్పించిన సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిగా ఆ ద్వీపదేశం చుట్టూ డ్రాగన్ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. దీంతో లాయ్‌చింగ్ దూకుడు కాస్త తగ్గించారు. చైనాతో కలిసి సమన్వయం చేసుకుంటూ పని చేసేందుకు సిద్ధమేనన్నారు. ఆదివారం ఒక సమావేశంలో పాల్గొన్న కొత్త అధ్యక్షుడు ఈ వాఖ్యలు చేసారు. ప్రాంతీయ స్థిరత్వం చాలా కీలకమని తైవాన్‌జ లసంధిలో అలజడులను అంతర్జాతీయ సమాజం అంగీకరించదు. ఈ నేపథ్యంలోచైనాతోకలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పరస్పర అంగీకారంతో సంయుక్తంగా ఈ అంశాన్ని స్వీకరించాలని కోరుతున్నానని లాయ్‌చింగ్ బీజింగ్‌కు పిలుపునిచ్చారు. తైవాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లోచైనా వ్యతిరేకిగా పేరుపొందిన లాయ్‌చింగ్‌తే విజయం సాధించారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం సందర్భంగా తమను బెదిరించడం ఆపాలంటూ బీజింగ్‌కు గట్టిగా చెప్పారు. దీనితో ఆగ్రహించిన చైనా తైవాన్‌చుట్టూ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. ఈ క్రమంలోనే దూకుడు తగ్గించిన లాయ్‌చింగ్ ఈ వ్యాఖ్యలు చేసారు.

# మోడీ బసచేసిన హోటల్‌కు బిల్లు ఎగవేత



**బెంగళూరు, మే 26:** ప్రధాని నరేంద్రమోడీ బసచేసిన హోటల్ బిల్లు ఏడాదికాలంగా చెల్లించలేదని హోటల్ యాజమాన్యం అసంతృప్తి వ్యక్తంచేసింది. ఈ క్రమంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ కర్ణాటక అటవీశాఖకు లెటర్‌రాసింది. అయితే అసలు విషయం ఏంటంటే 2023 ఏప్రిల్‌లోనేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ పర్యావరణ అటవీవాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ నిర్వహించిన 50 ఏళ్లప్రాజెక్టు టైగర్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రధానిమోడీ మైసూరు వచ్చారు. ఆ సమయంలోప్రధాని రాడిసన్‌బ్లూ ప్లాజా హోటల్‌లో బసచేసారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను అటవీశాఖ అధికారులు చూసుకున్నారు. కానీ ఆ బిల్లు మొత్తం వడ్డీతోకలిపి ప్రస్తుతం 80 లక్షలు అయిందని దానిని చెల్లించాలని హోటల్ యాజమాన్యం లేఖలో కోరింది. .జూన్ ఒకటవ తేదీలోగా బకాయి ఉనన బిల్లుచెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోటల్ యాజమాన్యం హెచ్చరించింది. ఈ అంశంపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ స్పందించారు. ఈ బిల్లును వెంటనే చెల్లిస్తామని హోటల్ యాజమాన్యానికి చెప్పారు. ఈకార్యక్రమాన్ని నేషనల్ టైగర్ కన్సర్వేషన్ ఏజెన్సీ, కేంద్ర పర్యావరణ అటవీమంత్రిత్వశాఖలు సంయుక్తంగా నిర్వహించాయి. అందుకోసం మొత్తం ఖర్చు 6.33కోట్లు కాగా కేంద్రం రూ.3 కోట్లు విడుదలచేసింది. మిగిలినమ ఒత్తం 3.33 కోట్లు ఇంకా విడుదలకాలేదు. దీనిపై కర్ణాటక ప్రభుత్వం ఎన్టీసిఎతో చర్చలుజరుపుతోంది. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వం ముందుగా బిల్లులు చెల్లింపుచేస్తే రీయింబర్స్ చేస్తామంటూ ఎన్టీసీయే సమాధానమిచ్చింది.

## ఇవిఎంను ధ్వంసం చేసిన బిజెపి అభ్యర్థి అరెస్టు



**భువనేశ్వర్, మే 26:** ఓటు వేసే సందర్భంగా బిజెపి అభ్యర్థి ఇవిఎంను ధ్వంసం చేశాడు. దీంతో పోలింగ్‌కు అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే అయిన ఆ అభ్యర్థిపై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఒడిశాలోని ఖుర్దా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిలికా బిజెపి ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్‌దేవ్ ఈసారి ఖుర్దా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. బెగునియా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కౌన్రిపట్నలో ఓటరు ఆయన ఉన్నారు. కాగా, శనివారం ఆరో దశ పోలింగ్ సందర్భంగా ప్రశాంత్ జగ్‌దేవ్ తన భార్యతో కలిసి పోలింగ్ బూత్‌కు వెళ్లారు. ఇవిఎం మొరాయించడంతో ఓటు వేసేందుకు కొంత సమయం వేచి ఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రిసెడింగ్ అధికారి, ఆయన మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ప్రశాంత్, టేబుల్‌పై ఉన్న ఇవిఎంను లాగడంతో అది కిందపడి పగిలింది. దీంతో పోలింగ్‌కు విఘాతం కలిగింది. మరోవైపు ఇవిఎం ధ్వంసం చేసిన బిజెపి ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ జగ్‌దేవ్‌పై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టంతో పాటు ఐపిసిలోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రశాంత్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఖుర్దా జైలుకు ఆయనను తరలించారు.



## ఇజ్రాయెల్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇస్తాం: హెజ్బొల్లా హెచ్చరిక

**గాజా,మే 26:** గాజాలో హమాస్‌పై ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభించి దాదాపు ఎనిమిదినెలలు కావస్తోంది. ఇప్పటికీ ముగింపుదిశగా ఎలాంటి సంకేతాలు కనిపించడంలేదు. ఈ తరుణంలో ఇరాన్‌మద్దతున్న హెజ్‌బొల్లాగ్రూప్ ఇజ్రాయిల్‌కు హెచ్చరికలు జారీచేసింది. హమాస్‌కు మద్దతుగా దాడులకు దిగుతున్న ఈసంస్థ త్వరలో తమ నుంచి ఇజ్రాయిల్ సర్‌ప్రైజ్ అందుకోబోతోందని ఒక సందేశం విడుదలచేసింది. హెజ్‌బొల్లా సెక్రటరీ జనరల్ హసన్ నస్రల్లాహ్ ఇటీవల విడుదలచేసిన విడియో సందేశంలో ఇజ్రాయిల్‌ను హెచ్చరించారు. బహుశా ఈ మిలిటెంట్‌గ్రూప్ మెరుపుదాడులకు దిగొచ్చనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇప్పటివరకూ జరిగిన పోరులో తాము ఏమీ సాధించలేకపోయామని స్వయంగా ఇజ్రాయిల్ అంగీకరించిందని నస్రల్లాహ్ తన సందేశంలో చెప్పుకొచ్చారు. పైగా ఇటీవల ఐరోపా దేశాలు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడం వారికి పెద్ద ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించారు. హమాస్ పోరాటం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

గాజా రఫాలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలు నిబంధనలను పాటించ డంలేదని నస్రల్లాహ్ ఆరోపించారు. అంతర్జా తీయ కోర్టు ఆదేశించినప్పటికీ రఫాలో దాడులకు పాల్పడుతోందన్నారు.

# నగల దుకాణంలో కట్టల కొద్దీ కోట్లు

**నాసిక్, మే 26:** మహారాష్ట్రంలోని నాసిక్‌లో ఓ నగల దుకాణంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో కట్టలకొద్దీ కోట్లాది రూపాయల నగదు పట్టుబడింది. స్థానిక సురానా జ్యుయెలర్స్ యజమాని అప్రకటిత లావాదేవాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ ఆదివారం దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో సుమారు రూ. 26 కోట్ల నగదు, రూ. 90 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐటి శాఖ అధికారులు తెలిపారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ బృందాలను ఏర్పాటు చేసి ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. జ్యుయెలర్స్ యజమాని కుటుంబసభ్యుల ఇళ్లలో కూడా సోదాలు జరిగినట్లు సమాచారం. ఓ బులియన్ ట్రేడర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో నగదు, ఆస్తులు లభించడం చర్చలకు దారి తీసింది. ప్రస్తుతం ఆ వ్యాపారి సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ప్రయత్ని స్తున్నారు. మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా ఆదాయపు పన్ను శాఖ గట్టి నిఘా పెట్టింది. ఇటీవల నాందేడ్‌లో రూ. 170 కోట్ల విలువైన లెక్కల్లో రాని ఆస్తులను సీజ్ చేసింది. తర్వాత తాజాగా నాసిక్‌లో ఈ దాడులు నిర్వ హించింది. ఆదాయపు పన్ను శాఖ తీసుకున్న ఈ చర్య మహారాష్ట్రలో కలకలం రేపింది. ఈ నోట్లను లెక్కించడానికి ఆదాయపు పన్ను శాఖకు చాలా గంటల సమయం పట్టింది. దీని కోసం పలు బృందాలను పిలిపించగా ఆ తర్వాత బయ టకు వచ్చిన గణాంకాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి.



## జమ్ముకాశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీకి సత్వరమే ఎన్నికలు!



**శ్రీనగర్,మే 26:** సార్వత్రిక ఎన్నికల్లో జమ్ము కాశ్మీర్ నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు పరుగులు తీసారు. దీనితో రాష్ట్రంలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది.ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్ అసెంబ్లీఎన్నికలకు మరికొద్దిరోజుల్లోనే నగరామోగుతుందని తెలుస్తోంది. తమ ఓటుహక్కు వినియోగించుకోవడంద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతంచేసేందుకు ప్రజలు భాగస్వామ్యమైనట్లు స్పష్టం అయిందని సిఇసి రాజీవ్‌కుమార్ అన్నారు. మరోవైపు 2024 సెప్టెంబరులోపు జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్రప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికలతో సమాంతరంగా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టుకు సిఇసి స్పష్టంచేసారు. అందుకు గల కారణాలనుసైతం ఆయనఅత్యున్నత న్యాయస్థానానికి సోదాహరణంగా వివరించారు. సార్వత్రిక ఎన్నికలు పూర్తయిన అనంతరం జమ్ముకాశ్మీర్ ఎన్నికలు నిర్వహిస్తామని రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూన్4వ తేదీ తర్వాత ఎప్పుడైనా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగే అవకాశాలు ఉన్నాయన్నది సుస్పష్టం. 2014 డిసెంబరులో మొత్తం 87 స్థానాలున్న జమ్ముకాశ్మీర్‌కు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పిడిపి 28, బిజెపి 25, ఎన్సీ 15, కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలు గెలిచాయి. ఈ క్రమంలో బిజెపి, పిడిపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. అయితే 2018లో ఈ సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది.



ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# మార్పునకు అడ్డువస్తే సహించేది లేదు

## అబద్ధాలు ప్రచారం చేస్తే బిఆర్‌ఎస్‌కు మనుగడ ఉండదు

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణలో మార్పునకు ప్రతిపక్షాలు అడ్డుపడితే సహించేది లేదని గత ప్రభుత్వంలా అవినీతికి పాల్పడుతూ పొరపాట్లు మేం చేయమని పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లా డుతూ లోక్‌సభ ఎన్నికలలో బిఆర్‌ఎస్, బిజెపి లోపాయి కారిగా కలిసి పనిచేసినా సీట్ల సంఖ్య పెరగడంలేదని అక్కసుతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షావిమర్శలకు ప్రజల వద్దకు వెళ్ళుతున్న మా పాలన తీరు మాత్రమే సమాధానం అని శ్రీధర్‌బాబు అన్నారు. అబద్ధాలు ప్రచారం చేస్తే ఇక బిఆర్‌ఎస్ కనుమరుగు అవుతుందని అన్నారు. మీలో కూడా మార్పు తెచ్చి ప్రజల్లో ఉండేలా చేస్తామని ఆయన అన్నారు. మా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోదని ప్రజాస్వామిక ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఇస్తున్న పథకాలను కెసిఆర్, కెటిఆర్ హరీష్‌రావు పక్కదోవపట్టిస్తు న్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఎంజిఎం ఆసుపత్రిలో 121 సార్లు కరెంటు బ్రేక్‌డౌన్ జరిగిందని ఆయన తెలిపారు. ఎంజిఎంలో హస్పిటల్‌లో ఎలుకలు పేషంట్ల చర్మాన్ని తిన్నాయని కూడా ఆయన గుర్తుచేశారు, బిఆర్‌ఎస్ ప్రభుత్వం సివిల్‌సప్లయ్‌శాఖపై అడ్డగోలు అప్పులు చేసిందని ఆరోపించారు.

# తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ విభజన

## మాదిగ, మాల కార్పొరేషన్లుగా ఏర్పాటు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ షెడ్యూల్ కులాల కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను (ఎస్సీ కార్పొరేషన్) విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని రెండుగా చేస్తోంది. మాల కార్పొరేషన్, మాదిగ కార్పొరేషన్ పేరుతో వేర్వేరుగా ఏర్పాటు చేస్తోంది ఈ మేరకు దీనికి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ కసరత్తు దాదాపు పూర్తి అయినట్లు సమాచారం. మాదిగ కార్పొరేషన్, మాల కార్పొరేషన్ల పరిధిలో ఏ ఏ షెడ్యూల్డ్ కులాలను చేర్చాలనే దానిపై ప్రస్తుతం అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. ఇదే సమయంలో కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన లక్ష్యాలు, మార్గదర్శకాలను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల కోడ్ ముగిసిన తదుపరి ఈ కార్పొరేషన్లపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయనుంది. కాగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా షెడ్యూల్డ్ కులాలన్నింటికీ సబ్సిడీ రుణాలు, వ్యవసాయాభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉపాధి, శిక్షణ అవకాశాలకు సంబంధించిన కార్యక్రమాలను చేపట్టేది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన దళిత బంధు పథకాన్ని ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే అమలు చేసింది.

# రైతుల పేరిట రూ.10 కోట్ల కుంభకోణం

## నాగర్‌కర్నూల్ సహకార సంఘంలో బినామీ రుణాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అవినీతి, అక్రమాలకు నిలయాలుగా మారాయి. వాటిని పర్యవేక్షించే బ్యాంకు, సహకార శాఖలోని కొందరు అధికారులు చూసీ చూడనట్లు వ్యవహ రిస్తుండటంతో సహకార సంఘాల సిబ్బంది, కొందరు పాలకవర్గ సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నాగర్‌కర్నూలు జిల్లా పూర్వ అమ్రాబాద్ మండలంలో రైతుల రుణాల పేరిట దాదాపు 10 కోట్ల రూపాయలను స్వాహా చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బ్యాంకు అధికారులు లోతైన విచారణ జరపగా 1,827 ఖాతాలకు సంబంధించి సుమారు 10 కోట్ల రూపాయల మేర అక్రమంగా రుణాలు మంజూరు అయినట్లు గుర్తించారు. గతంలోని సహకార సంఘం ఛైర్మన్, బ్యాంకు మేనేజరు కుమ్మక్కై తమ పేరిట రుణాలు మంజూరు చేసి ఆ మొత్తాలను స్వాహా చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అందు కోసం అప్పట్లో ప్రతీ గ్రామంలో వారు తమ ఏజెంట్లను నియ మించుకుని రుణాలు ఇప్పిస్తామని రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలతో సహా ఇతర పత్రాలను సేకరించాని చెబుతున్నారు. వాటితో భూమి లేని, మరణించిన రైతుల పేరిట రుణాలు మంజూరు చేసి అందిన కాడికి దండు కున్నారని అంటున్నారు. రుణాలపై విచారణకు వెళ్లిన అధికారులకు తాము అసలు ఎటువంటి రుణాలు తీసుకోలేదని మొం^పెట్టుకున్నారు. తాము ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని, పైగా తమ పేరు మీద రుణాలు ఉన్నాయని, వాటిని కట్టాలంటూ సహకార సంఘం సిబ్బంది వత్తిడి తెస్తున్నారని వాపో యారు. మాకు అసలు భూమి లేకుండా లక్ష రూ పాయల వరకూ రుణం తీసుకున్నట్లు చూపి స్తున్నారని, మా అనుమతి, సంతకాలు లేకుండా లోన్ ఎలా మంజూరు చేస్తారని నిల దీస్తున్నారు. ఈ విధంగా ఒక్కొక్కరిపై 50 వేలు, లక్ష రూపాయలు ఇలా ఇష్టానుసారంగా రుణాలు మంజూరు చేసి వాటిని స్వాహా చేశారని, దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# బోధనాసుపత్రుల్లో బదలీలు పారదర్శకంగా చేపట్టాలి

## డిఎంఇకి వైద్యుల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** వచ్చే నెలలో చేపట్టనున్న బదలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని బోధనాసుపత్రుల వైద్యులు రాష్ట్ర వైద్య విద్య సంచాలకుడు డా.వాణికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమెకు సమర్పించిన వినతి పత్రంలో డా.వి.శేఖర్, జగతీదేవి జూన్‌లో సాధారణ బదిలీలు చేపడతామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఉస్మానియా, గాంధీ, కాకతీయ, నిజామాబాద్ వైద్య కళాశాలలు మినహా ఇతర వైద్య కళాశాలల వైద్యులు బదిలీలపై దురుద్దేశ పూర్వకంగా జీవో నం.48ను జారీ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉస్మాని యా, గాంధీ వంటి పెద్దాసుపత్రులలో కొందరు వైద్యులు దాదాపు పది పదిహేనేళ్లుగా పని చేస్తూ ఇక్కడే పాతుకు పోయారని ఆరోపించారు. కుటుంబాలకు దూరంగా ఎన్నో ఏళ్లుగా కష్ట నష్టాలను భరిస్తూ జిల్లాల బోధనాసుపత్రులలో సేవలు అందిస్తున్నామని తెలిపారు.

ఇప్పటికైనా తమ సేవలు గుర్తించఇ ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు బదిలీ చేసే విధంగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయంపై వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో పాటు శాఖ ముఖ్య కార్యదర్శికి కూడా విన్నవిస్తామని ఈ సందర్భంగా వైద్యులు డా.చంద్రశేఖర్, డా.సాంబ.శివారెడ్డి, డా.మూసా ఖాన్, డా.బెంజమిన్, డా.సూర్యనారాయణ, డా.ఆజం, డా.అరుణ, డా.కవిత, డా.అమరావతి తెలిపారు.

# మతిస్థిమితం లేకుండా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటనలు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కొల్లాపూర్ అచ్చంపేటని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలని మతిస్థిమితం లేకుండా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అంటున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎస్పీగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల పిల్లల్ని కాల్చి చంపిన చరిత్రనీది అని ఆయన అన్నారు.

అనంతపురంలో ఎస్‌పిగా ఉన్నప్పుడు పరిటాలరవి హత్య జరిగింది అపుడు నీపై చర్యతీసుందా ప్రభుత్వం అనిఆయన ప్రశ్నించారు. శ్రీధర్‌రెడ్డి హత్యవెనుక ఎవరు ఉన్నారో విచారణ జరుగుతుందని ఆయన తెలిపారు. బుల్డోజర్‌లకు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడు తోంది కొల్లాపూర్‌లో బుల్డోజర్ ప్రయోగించదని ఆయన హామి ఇచ్చారు.

కెటిఆర్, కెసిఆర్ ఆలోచనవిధానం ఆర్‌ఎస్ ప్రవీణ్ అనుసరి స్తున్నారు అని ఆయన అన్నారు. కెసిఆర్ చేతిలో ఆటబొమ్మ ఆర్‌ఎస్ ప్రవీణ్ అని ఆయన ఎద్దేవా చేశారు. జూన్ 4 తరువాత నాగర్‌కర్నూల్ లో సభ పెట్టి ఆర్‌ఎస్ ప్రవీణ్‌పై చెబుతామని అన్నారు. గువ్వల బాలరాజుకు నయింకు సంబంధాలు ఉన్నాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోపించారు. నయిం డైరీ బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు,

# మోడీ, బిజెపి పతనం ప్రారంభమైంది!

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పతనం ప్రారంభమైందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు అన్నారు. మతమే రాజకీయ ఎజెండా మార్చుకొని హిందూ, ముస్లిమ్‌ల మధ్య రెచ్చగొట్టే రాజకీయ ప్రకటనలు చేస్తూ ఇంకా ఎంత కాలం రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేక పరిస్థితులు ప్రారంభమయ్యాయని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి కూనంనేని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. పన్నులు వసూలు చేసింది తప్ప ఏమీ చేయలేదని కూనంనేని విమర్శించారు. ఎన్నికలకి ముందు మోడీ ఇచ్చిన హామీల్లో ఒక్కటైన అమలు చేశారా? అని ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, గిరిజన, మైనారిటీ యూనివర్సిటీలు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు ఏమయ్యాయని నప్రశ్నించారు. నల్లకుబేరుల జాబితాని విడుదల చేసి స్విస్ బ్యాంకుల ఖాతాదారులను శిక్షించి నల్లధనాన్ని దేశానికి తెస్తానని చెప్పిన మోడీ మాటలు ఏమయ్యాయని కూనంనేని సాంబశివరావు నిలదీశారు. ఎన్నికలకి ముందు ముస్లిమ్‌లపై ద్వేషాన్ని రెచ్చగొట్టి హిందువుల ఓట్లను కొల్లగొట్టడానికి మాయపకీరు లాగా నరేంద్ర మోడీ మారిపోయాడని... ఇది దేశానికి మంచిదికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు బీజేపీ, ఎన్‌డీఏ కూటమి ఓటమికి వ్యతిరేకంగా పనిచేశాయని కూనంనేని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమన్నారు.



పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

# పట్టాలు తప్పిన గూడ్స్‌రైలు బోగీలు

## నిలిచిపోయిన పలురైళ్లు.. దాహం, ఉక్కపోతతో ప్రయాణికుల ఇబ్బందులు

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌ఆర్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మంచినీళ్లు, ఆహారపదార్థాలు అందజేత

**మిర్యాలగూడ, మే 26, ప్రభాతవార్త:** మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం విష్ణుపురం జంక్షన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో అ మార్గంలో వెళ్లే జన్మభూమి, శబరి ఎక్స్‌ప్రెస్ సమీపంలోని స్టేషన్ల వద్ద నిలివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరు కొని యుద్ధప్రాతిపదికన రైల్వేమార్గాన్ని మర మ్మతులు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. గంటల తరబడి నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సికింద్రాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న విష్ణుపురం రైల్వేస్టేషన్‌కు కూతవేట దూరంలోనే ఇంజన్ నుండి 4,5 నెంబర్ బోగీలు లూప్‌లైన్ నుండి మెయిల్‌లైన్‌కు చేరే క్రాసింగ్ వద్ద రెండు బోగీలు పక్కకు ఒరిగిపోయాయి. హఠాత్ సంఘ టనతో అప్రమత్తమైన లోకోపైలట్ రైలును నిలిపివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది ఉన్నతాధికారులకు సమా చారం అందించి సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ మార్గంలోనే ప్రయాణించే సికింద్రాబాద్ నుండి కేరళ వైపు వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్‌ను పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వద్ద నిలిపివేశారు. మిగిలిన రైళ్లను వేర్వేరు స్టేషన్లలో నిలిపివేశారు.

**మానవత్వం చాటిన ఎమ్మెల్యే బిఎల్‌ఆర్**

దామరచర్ల మండలం విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు ప్రమాదంతో మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో గంటల తరబడి నిలిచిపోయిన శబరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో, అహారం, తాగునీరు వసతులు లేక ఇబ్బందులు పడుతుండడంపై సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) తమ ఫౌండేషన్ సభ్యులతో స్టేషన్‌కు చేరుకొని ప్రయాణికులకు ఆహార పదార్థాలు, 3వేల వాటర్‌బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్స్ అందజేశారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. రైల్వే మార్గాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ద రించి, ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# రవ్వా శ్రీహరితో సంస్కృతం సుసంపన్నం

## పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి



రఘునాథశర్మ దంపతులకు రవ్వా శ్రీహరి జీవనసాఫల్య పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ నరసింహారెడ్డి, యాదగిరి, రామచంద్రమూర్తి, వెంకటరెడ్డి, శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 26, ప్రభాతవార్త :** సంస్కృతం, విద్యాపరంగా అత్యున్నతస్థాయికి ఎదిగినా ఎల్లప్పుడూ చిరునవ్వు మొహం, అందరిపట్ల వినయ విధేయతలు కలిగి గొప్ప సంస్కారం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి ఆచార్య రవ్వా శ్రీహరి అని పాట్నా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి అన్నారు. ఆయన తెలుగు లోని సాహిత్యాన్ని సంస్కృతంలోకి అనువదించడం విశేషమని, తెలుగులో చదువుతో ఎలాగో సంస్కృతంలో చదివినా అంతే సులువుగా అర్థమయ్యేరీతిలో అనువదించి అందించారని గుర్తు చేశారు. ఆచార్య రవ్వాశ్రీహరి సంస్కృతాంధ్ర సారస్వత పరిషత్తు సంస్కృత భాష ప్రభావాన్ని, ప్రజాదరణను పెంచడానికి కృషి చేయాలని సూచించారు. సంస్కృతాంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం ఉదయం మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వాశ్రీహరి స్మారక; రవ్వాశ్రీహరి యువ సంస్కృత ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రొఫెసర్ కె.యాదగిరి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి గౌరవ అతిథులు డా. వెల్చాల కొండలరావు, కె.రామ చంద్రమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య ఎ.రాములు, డా. రంగాచార్య, డా. కె.శ్రీనివాస్ తదితరులతో కలిసి సంస్కృతభాష సాహిత్య పరిశోధనా రంగంలో విశేషకృషిచేసిన ప్రముఖ సంస్కృత పండితుడు ఆచార్య శలాక రఘునాథశర్మను; తెలుగుభాషా సాహిత్య పరిశోధనా రంగంలో విశేష కృషిచేసిన ప్రముఖ తెలుగుభాషా సాహిత్య పరిశోధకుడు డా. నలిమెల భాస్కర్‌లను ఘనంగా సత్కరించి ఘనంగా సత్కరించి మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వాశ్రీహరి జీవన సాఫల్య పురస్కారంతోపాటు 50వేల రూపాయల నగదు బహుమతిని; సంస్కృత అధ్యయనంలో ప్రతిభ కనబరచిన 10మంది విద్యార్థులకు ఆచార్య రవ్వాశ్రీహరి యువ సంస్కృత ప్రతిభా పురస్కారా లతోపాటు ఒక్కొక్కరికి వెయ్యి నూటపదహారు రూపాయల నగదు బహుమతిని అందజేసి శుభాభినందనలు తెలిపారు. అనంతరం మిగతా అతిథులు ప్రసంగించారు.

# జూన్ 1 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మూల్యాంకనం

## 17 కేంద్రాల్లో కొనసాగనున్న స్పాట్

### మూడు విడతల్లో కొనసాగనున్న వాల్యూయేషన్

### జూన్ 3 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం జూన్ 1 నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. పరీక్షలు జూన్ 3 వరకు కొనసాగనున్నాయి. అయితే ఈ నెల 30తో మెయిన్ సబ్జెక్టులు పూర్తికానున్నాయి. ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షల మూల్యాంకనాన్ని జూన్ 1 నుంచి ప్రారంభించనున్నారు. జూన్ 3న రెండో విడత, జూన్ 5న మూడో విడత మూల్యాంకనం ప్రారంభం కానుంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం కోసం జగిత్యాలలో కొత్తగా మూల్యాంకన కేంద్రాన్ని ప్రారంభించారు. మొత్తంగా 17 కేంద్రాల్లో మూల్యాంకనం కొనసాగనుంది. జూన్ 1న సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. జూన్ 3 నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుండగా.. జూన్ 5 నుంచి కెమిస్ట్రీ, కామర్స్, హిస్టరీ జవాబు పత్రాల స్పాట్ ప్రారంభం కానుంది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల్‌న విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి



రావినారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గానసభ అధ్యక్షుడు కళావిఎస్ జనార్ధనమూర్తి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావినారాయణరెడ్డి అని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో గానసభ నిర్వహణలో ప్రముఖ కమ్యునిస్ట్ నేత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి సంస్మరణ సభ గానసభలోని కళాలలిత కళావేదికలో జరిగింది. ముందుగా రావి నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం కళావిఎస్ జనార్ధనమూర్తి మాట్లాడారు. చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి అగ్రభాగాన ఉండి నైజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థ అంతమొందించే వరకు అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ స్టేట్‌లో గ్రామగ్రామాన రైతాంగ పోరాటాన్ని పెను తుపానులా హోరెత్తించిన విప్లవకారుడు రావి నారాయణరెడ్డి అని అన్నారు. హైదరాబాద్ సంస్థానంలో విధ్వంసకాండతో నరమేధం సృష్టించిన రజాకార్ల అకృత్యాలను అరికట్టడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏరాపటు చేసి రావి నారాయణరెడ్డి చేసిన సాయుధ పోరాటం ఎంతో గొప్పదన్నారు. ప్రముఖ గాయనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ఉన్నతాధికారి ఆమని మాట్లాడుతూ 1951-52లో తొలి సార్వత్రిక ఎన్నికల్లో కమ్యునిస్ట్ అభ్యర్థిగా నల్లగొండ లోకసభ స్థానం నుంచి పోటీ చేసి నాటి ప్రధానమంత్రి నెహ్రూకంటె ఎక్కువ ఓట్లు సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఘనత రావి నారాయణరెడ్డి సాధించారన్నారు. తన 500 ఎకరాల సొంత భూములను పేదలకు దానం చేసి అణగారినవర్గాలకు అండగా నిలిచిన ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత సత్యనారాయణ మూర్తి, హైకోర్టు న్యాయవాది, ప్రముఖ గాయనీ తోట శ్రీలక్ష్మి, గానసభ పాలకమండలి సంయుక్త కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్జాతీయ సెల్‌ఫోన్ దొంగల ముఠా

## 713 స్మార్ట్‌ఫోన్లు, ఆటో, రెండు కంప్యూటర్లు, లాప్‌టాప్ జప్తు

### పట్టుబడిన నేరగాళ్లలో సుడాన్ దేశస్తుడితోపాటు రిసీవర్లు, టెక్నీషియన్లు

### గ్రేటర్ పరిధిలో చోరీలు, దేశవిదేశాల్లో అమ్మకాలు

### కొన్ని ఫోన్లను పార్టులుగా విడదీసి విక్రయాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న మరో అంతర్జాతీయ దొంగల ముఠాను పట్టుకున్నారు. మొత్తం 31 మంది నేరగాళ్లు పట్టుబడగా ఇందులో 15 మంది చోరీలకు పాల్పడిన వారు కాగా 11 మంది స్వదేశీ, ఒక విదేశీ రిసీవర్లు, నలుగురు టెక్నీషియన్లు వున్నారు. పట్టుబడ్డ ముఠా నుంచి 713 స్మార్ట్ ఫోన్లతో పాటు ఒక ఆటో, రెండు కంప్యూటర్లు, ఒక లాప్‌టాప్‌ను జప్తు చేశారు. ఈ ముఠా గ్రేటర్ పరిధిలో చోరీలు చేస్తూ దేశ, విదేశాల్లో అమ్ముతుండడంతో పాటు కొన్నిసార్లు కొన్ని ఫోన్లను విడి భాగాలుగా చేస్తూ వేరుగా అమ్ముతున్నట్లు తేలింది. దీనికి సంబంధించిన వివరాల ను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.

పాతబస్తీలోని ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ అంజాద్ (35), షాహీన్ నగర్‌కు చెందిన సయ్యద్ ఫయాజ్ హష్మీ (35), షేక్ అన్సార్ (27), సయ్యద్ సాజిద్ (44) (ఈ నలుగురు చిరుద్యోగులు), సంతోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ ముజఫర్ (35) (ఇతను స్విమింగ్ కోచ్), హఫీజ్ బాబానగర్‌కు చెందిన మహమ్మద్ ఖలీద్ (25), మహమ్మద్ దస్తగిర్ (28), మహమ్మద్ హమీద్ (18), మహమ్మద్ మహమూద్ అలీ (30), సొహైల్ ఖాన్ (22), మహమ్మద్ ఖాన్ (24), (వీరు చిరుద్యోగులు), బాలాపూర్‌కు చెందిన షేక్ మునవర్ (22). శాస్త్రీపురం నివాసి సయ్యద్ షరీఫ్ (48), మహమ్మద్ ముస్తాక్ (42), చాదర్‌ఘాట్‌కు చెందిన సయ్యద్ సలావుద్దీన్ (36)లు స్నేహితులు. వీరంతా చాలా కాలంగా చిన్నా చితక ఉద్యోగాలు చేస్తూనే సెల్‌ఫోన్లను దొంగిలించసాగారు. రద్దీగా వున్న బస్సులు, బస్ స్టేషన్లతో పాటు జనం రద్దీ ఎక్కువగా వుండే ప్రాంతాలలో సెల్‌ఫోన్లను దొంగిలించడం, రాత్రి వేళలో ఒంటరిగా వెళ్లే వారిని టార్గెట్ చేస్తూ దారి దోపిడీలకు పాల్పడడం వంటివి చేస్తుంటారు. కాగా వీరు చోరీ చేసే సెల్‌ఫోన్లను ఆసిఫ్‌నగర్ కు చెందిన షేక్ షాబాజ్ (26), ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ ఆసిఫ్ అహ్మద్ (28), మహమ్మద్ గౌస్ (28), రైన్‌బజార్‌కు చెందిన మహమ్మద్ అర్షద్ మొహియుద్దీన్ (45), మహమ్మద్ నవీదుద్దీన్ సలీం (42), గోల్కొండకు చెందిన మహమ్మద్ నజీరుద్దీన్ (50), గాంధీనగర్‌కు చెం దిన మహవీర్ జైన్ (44), చంచల్ గూడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ సిరాజ్ (36), చాద ర్ ఘాట్‌కు చెందిన మజీద్ ఖాన్ (30), ఈదీ బజార్‌కు చెందిన అబ్దుల్ హజీం (30), చంచల్‌గూడకు చెందిన షేక్ జావెద్ అలీ (30)లకు అమ్ముతుంటారు. వీరితోపాటు సుడాన్ దేశానికి చెందిన నానల్‌నగర్‌లో అక్రమంగా వుంటున్న మహమ్మద్ మూస హసన్ గమరలంబియా (26) (ఇతను ఆఫ్రికా దేశాలకు సెల్‌ఫోన్లను స్మగ్లింగ్ చేస్తుం టాడు) వీరంతా సెల్‌ఫోన్లు చోరీ చేసే ముఠా సభ్యుల నుంచి సెల్‌ఫోన్లను టోకుగా కొనడం చేస్తుంటారు. ఇందుకోసం సెల్‌ఫోన్లు కొనే నేరగాళ్లు చోరీలకు పాల్పడే వారికి ముందుగా భారీగా అడ్వాన్స్ కూడా ఇస్తుంటారు. ఖరీదైన ఫోన్లు ఇస్తే అదనంగా కూడా కొంగ ఇస్తుంటారు. కాగా ఈ ముఠాలో సంతోష్‌నగర్‌కు చెందిన సయ్యద్ రహీం (28), ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ అర్బాజ్ ఖాన్(25), మల్లేపల్లికి చెందిన నిజాముద్దీన్(29), సంతోష్‌నగర్‌కు చెందిన ఖాన్ సాదిక్ అహ్మద్ (33) అనే టెక్నీషియన్లు కూడా వున్నారు, చోరీలకు పాల్పడే నేర గాళ్లు సెల్‌ఫోన్లను రిసీవర్లకు ఇస్తే వారు వీటిని టెక్నీషియన్లకు ఇస్తూ వీటిని అన్‌లాకింగ్ చేయడంతో పాటు వాటి ఈఎంఈఐ నంబర్లను చెరిపి వేస్తుంటారు. అనంతరం వాటికి నకిలీ ఈ ఎంఈఐ నంబర్లు మారుస్తూ దేశ, విదేశాలకు అమ్ముతుంటారు. కొన్నిసార్లు చోరీ ఫోన్లను విడి భాగాలుగా మారుస్తూ వాటి పార్టులను మరమ్మతులకు వచ్చే ఫోన్లకు వేస్తూ లాభాలు సంపాదిస్తుంటారు. ఈ ముఠా కార్యకలాపాల తీరు ఇది. కాగా ఈ ముఠా వద్ద 713 స్మార్ట్ ఫోన్లతో పాటు ఒక ఆటో, రెండు కంప్యూటర్లు, ఒక లాప్‌టాప్‌ను జప్తు చేశారు. ఈ ముఠా ఈ ఏడాది ఇప్పటి వరకు జంట నగరాలు, శివార్లలో 25చోట్ల సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడి నట్లు తేలింది. కాగా ఈ ముఠాలో అంజాద్‌పై గతంలో రెండు కేసులుండగా, ఫయాజ్‌పై 19 కేసులు, అర్బాజ్, అర్షద్. నజీరుద్దీన్‌లపై ఒక్కో కేసు మహావీర్ జైన్‌పై మూడు కేసులు మహమూద్ అలీ, మహమ్మద్ ఖాన్, షరీఫ్‌లపై పదేసి కేసులు, ఖలీద్‌పై నాలుగు కేసులు, సాజిద్‌పై 27 కేసులు, ముస్తాక్‌పై రెండు, సలావుద్దీన్‌పై నాలుగు కేసులున్నట్లు తేలింది. పట్టుబడ్డ నేరగాళ్లకు ఆయా ప్రాంతాల పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగించారు. ఈ నేరగాళ్లను పట్టుకునేందుకు నిర్వహించిన ఆపరే షన్‌కు టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ నేతృత్వం వహించగా దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.



సెల్‌ఫోన్ల దొంగల ముఠా నుంచి జప్తు చేసిన సెల్‌ఫోన్లు

# లోపాల పునాదిపై మేడిగడ్డ నిర్మాణం

## నీరు చేరడంతో డొల్లగా మారిన ఏడవ బ్లాక్

## 18, 19 గేట్లు కూడా ఎత్తలేని పరిస్థితి

## 20, 21 గేట్లు కట్ చేసి తొలగించే యత్నం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజిని సీకెంట్‌ఫైల్ పద్దతిలో నిర్మించిన పునాది లోపభూయిష్ఠంగా ఉండటంతో 20వ పిల్లరవద్ద అధికపీడనంతో ప్రవహించేనీరు భూమి పొరల్లోకి చొరబటంతో సాండ్‌బాయిలింగ్ జరగడంతో ఏడవ బ్లాక్ మొత్తం డొల్లగా మారింది. పవర్ ప్రెషర్ గ్రౌటింగ్ విధానంతో సుమారు 23వేల క్యూబిక్‌మీటర్ల ఇసుకను అక్కడ నింపితే కానీ ఏర్పడిన గొయ్యి పూర్తిగా పూడ్చని పరిస్థితి ఏర్పడింది. సెకాంట్ ఫైల్ గోడలు ఉక్కురీబార్‌తో బలోపేతం చేయాల్సి ఉండగా అందులో ఉండే సెకండరీ(పరుష)ఫైల్ ప్రైమరీ (మహిళ) ఫైల్ ఒకదానిపై ఒకటి బలహీనంగా పట్టుకొని ఉండటంతో బురద,నీటి ప్రవాహం చొరబడకుండా 20వ పిల్లరు నియంత్రించలేకపోయింది.
దీనితో సాండ్ బాయిలింగ్ (ఇసుకకొట్టుకొని )జరిగి ఉండటంతో పునాది పూర్తిగా బలహీనమైంది. 15వగేటు విజయవంతంగా ఎత్తినా 16వగేటు ఎత్తేసయంలో ఈ గోతులు ఏర్పడటంతో ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు 20,21 గేట్లు పూర్తిగా తొలగించేందుకు కటింగ్ పనులు వడివడిగా కొనసాగుతున్నాయి. ఈ గేట్లతోపాటు 18,19,గేట్లు కూడా ఎత్తలేని పరిస్థితి బుంగల కారణంగా ఏర్పడటంతో వాటిని కూడా కట్‌చేసి తొలగించాలనే నిర్ణయానికి ఇంజనీరింగ్ నిపుణులు వచ్చారు.
మరోవైపు బ్యారేజి దిగువన ఏడో బ్లాక్ ప్రాంతంలో భారీగా నీరు ఉబికి వస్తుండటంతో దానిని నియంత్రిచండంపై అధికారులు మల్లాగుల్లాలు పడుతున్నట్లు తెలిసింది. ఏడో బ్లాక్‌వైపు పైనుంచి నీరు రాకుండా పనులు చేపట్టాలని నిర్ణయానికి వచ్చినారు. ఏలాంటి ప్రమాదం జరగకుండా నివారించేందుకు బుంగల సమస్య తీర్చేవరకు ఆ ప్రదేశంను ఎవరు సందర్శించకుండా జాగ్రత్తలు చేపట్టారు. మేడిగడ్డ ప్రాజెక్టు ఏడో బ్లాక్ గొయ్యిని వచ్చే రెండు వారాల్లో నింపాల్సిన అవసరం ఉంది. పవర్ ప్రెషర్ గ్రౌటింగ్ విధానంలో ఇసుక నింపి ఏడో బ్లాక్ పొడవునా బ్యారేజికి రెండువైపులా భూమిలోకి షీట్‌ఫైల్స్ పునాది అడుగున ఏర్పాటు చేస్తారు.
ఏడో బ్లాక్ తోపాటు మిగితా బ్లాకులో లోపాలు ఉన్నాయా అనే విషయం అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం రూ.2.46కోట్లు మంజూరు చేశారు. సిడబ్ల్యూపిఆర్‌ఎస్ బృందం మేడిగడ్డ సందర్శించింది.ఢిల్లీకి చెందిన సిఎస్‌ఎంఆర్‌ఎస్ సంస్థ జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్ జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ కూడా ఏడవ బ్లాక్ కాంక్రీట్ స్ట్రక్చర్‌ను పరిశీలించనుంది.
ఫీల్డ్ అండ్ లేబొరేటరీ పరీక్షలు డిజైన్ ప్రిపరేన్ ఆఫ్ డ్రాయింగ్,ఎస్టిమేట్స్ ఆఫ్ సివిల్‌తోపాటు బరాజ్ నమూనాల పరీక్షలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజి మరింత దెబ్బతినకుండా కాపాడుకోవడం తప్ప పునరుద్దరణ ఇప్పట్లో సాధ్యం కాదనే అభిప్రాయం నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. భూభౌతిక స్థితిని తెలుసుకొనేందుకు జిపిఆర్ నిర్వహించారు. భూగర్భంలోని వివిద మట్టిపొరలు పదార్థాల లక్షణాలు సంభవించిన మార్పులు పగుళ్ళ కారణాలు తెలుసుకొనేందుకు శాస్త్రజ్ఞులు టెస్ట్‌లు చేస్తున్నారు. గోండ్వానా, సెడిమెంట్ రాక్ ఉండటంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణంకు అనువైన ప్రాంతంగానే ఉందని నిపుణులు భావిస్తున్నారు.
ఇరువై పిల్లరు కింద బొయ్యారాన్ని సిమెంట్ ఇసుక మిశ్రంతో నిపడంం వల్ల లీకేజి అరికట్టడం సాధ్యంకాదని ఏడవ బ్లాక్‌ను పూర్తిగా తొలగించి పునర్నిర్మాణం చేయడం శ్రేయస్కరం అని కొంత మందినిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సెకాంట్ ఫైల్ నుంచి ఒక్కసారి లీకేజి వస్తే అదిఇక ఎప్పటికి అలాగే ఉంటుందని పౌండేషన్ కింద నుంచి నీరు ప్రవహించి ఇసుక మట్టికోతకు గురి అవడం జరుగుతూనే ఉంటుందని ఇది ఇతర బ్లాక్‌లకు కూడా విస్తరించే ప్రమాదం కూడా ఉంటుదని ఇంజనీర్ నిపుణులు కొంత మంది శనివారం ఈ ఎన్‌సి జనరల్ అనిల్‌కుమార్ నేతృత్వంలో జరిగిన అభిప్రాయపడ్డారు. ఓ అండ్ ఎం ఈఎన్‌సి నాగేందర్‌రావు,సిడివో సిఇ మోహన్‌కుమార్, రామగుండం సిఇ సుధాకర్‌రెడ్డలతో జరిగిన సమావేవంకు హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ శశిధర్‌కూడా హాజరైనారు.
మేడిగడ్డ బ్యారేజిని వరద ముప్పు నుంచి రక్షించేందుకు ఉన్న మార్గాలను జ్యుడిషియల్ కమీషన్ ఆదేశాలమేరకు ఏర్పాటైన కమిటి కూడా సమాలోచనలు చేస్తున్నది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిలు గేట్లు పూర్తిగా వర్షాకాలంలో ఎన్‌డిఎస్‌ఏ సూచనల ప్రకారం తెరిచి ఉంచాలనే నిర్ణయంతో ఈ నిపుణులు కూడా ఏకీభవించారు. ఐతే సెకాంట్‌ఫైల్ నిర్మాణం చేపట్టడం వల్ల మేడిగడ్డ బ్యారేజి ఏడో బ్లాక్‌తో లీకేజి సాండ్ బాయిలింగ్ ఆగుగుతుందా అనే అంశంపై పూర్తిగా విశ్వాసం ప్రకటించ లేకపోయినట్లు తెలిసింది. ఏదీ ఏమైనా ఎలక్ట్రోడ్ రెసిస్టివిటి గ్రౌండ్ పెనేట్రేటింగ్ రాడర్ టెస్టులు బ్యారేజిని తాత్కాలి కంగా కూడా వినియోగించుకోవడం ప్రమాద కరమని బొయ్యారాలు ఏడవ బ్లాక్‌కు మాత్రమే పరిమితం కాకపోవచ్చని సాంకేతిక లోపాలు బ్యారేజి మనుగడను పూర్తిగా అనిశ్చితిలోకి నెట్టిందని నిపుణులు ముక్తకంఠంతో అభిప్రాయానికి వచ్చారని తెలిసింది.

## సిఎం రేవంత్‌రెడ్డితో నందమూరి బాలకృష్ణ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** మొన్నటి దాకా ఏపీలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో అక్కడి ప్రచారంలో బీజీగా ఉన్న బాలకృష్ణ ఎన్నికలు అయ్యాక హైద రాబాద్‌కు వచ్చి ఇప్పుడు మళ్లీ సిని మాలు, బసవతారకం హాస్పిటల్ పనులలో నిమగ్నమయ్యారు. తాజా గా సినిమా షూటింగ్‌లకు కూడా వెళ్తున్నారు. కాగా, ఆదివారం బాల కృష్ణ తెంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన బసవతారకం హాస్పిటల్‌కు చెందిన పలువురి వెంట తీసుకుని బాలకృష్ణ రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, బాలయ్య బాబు ప్రస్తుత ఏపీ రాజకీయాల గురించి మాట్లాడినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి, బాలకృష్ణ కలిసి ఉన్న ఫోటోలు,వీడియోలు వైరల్‌గా మారుతున్నాయి.

## మంత్రి ఉత్తమ్ మాటలన్నీ ఉత్తమాటలే!

### బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** సివిల్ సప్లయ్‌శాఖలో అవకతవకలు జరిగాయన్నది, వందల కోట్ల స్కాం జరిగిందని వాస్తవం అని బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటలన్ని ఉత్త మాటలే అన్నారు.
తాను ఆధారాలతో సహా ప్రశ్నించిన 19 అంశాలకు సమాధానం చెప్పలేక మంత్రి దాటవేయడంతో మంత్రి డొల్లతనం బయటపడిందన్నారు. తాను పూర్తివివరాలతో సోమవారం వెల్లడిస్తానని ప్రకటించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, సన్నబియ్యం కొనుగోలు, రేషన్‌సరుకుల సరఫరాలో చాలా అవకతవకలు జరిగాయని సివిల్ సప్లై శాఖలో జరిగిన అవినీతి అక్రమాలపై 19 అంశాలతో కూడి పలు విషయాలను శనివారం వెల్లడించారు. ఈ మేరకు ఒక బహిరంగ లేఖను సైతం విడుదల చేశారు. సివిల్ సప్లైతో జరిగిన అక్రమాలపై కేంద్ర సంస్థల దర్యాప్తును కోరి వాస్తవాలను ప్రజల ముందు పెట్టే ప్రయత్నం తామే చేస్తామన్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు సిట్టింగ్ ఎంపిల విముఖత

### ఎన్నికల్లో పోటీచేయకూడదని 78 ఎంపిలు దూరం

### మాజీ ప్రధాని థెరిస్సామే కూడా అదే బాటలో..

### సవాళ్లతో రిషిసునాక్ ఎదురీత



**లండన్, మే 26:** బ్రిటన్‌పార్లమెంటుకు వచ్చేనెల 4వ తేదీ ఎన్నికలు ప్రకటించినతర్వాత అధికార కన్సర్వేటివ్స్‌లో రాజీనామాలు పెరిగిపోయాయి. ఇప్పటివరకూ 78 మంది కన్సర్వేటివ్ ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో పోటీచేసేందుకు నిరాసక్తత చూపడంతోపాటు ఉన్నపదవులకు రాజీనామాలు చేస్తున్నారు. రిషిసునక్ ఎన్నికల తేదీలు ప్రకటించినప్పటినుంచి ప్రతి మొదటిశనివారం తనకు అత్యంత సన్నిహితంగా ఉన్న సలహాదారులుతో భేటీ అవుతున్నారు. ఎలాంటిప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఆరోజు మొత్తం సలహాదారులతోనే భేటీ అవుతున్నట్లు తేలింది. 44ఏళ్ల భారతీయ సంతతికి చెందిన రిషిసునక్ ప్రైవేటు సమయం కూడా తన సలహాదారులు, కుటుంబంతోనే గడుపుతున్నారు.
మరోపక్క పార్లమెంటుకు చెందిన సీనియర్ సభ్యులు మొత్తం మూకుమ్మడిగా బయటికెళ్లిపోతున్నారు. ఈసారి ఎన్నికల్లో లేబర్‌పార్టీ విజయం ఖాయం అన్న సర్వేలు వెల్లడి అవుతున్న క్రమంలో రిషిసునక్‌కు రెండోసారి ఎన్నికయి తన పట్టునిరూపించు కోవాల్సిన అనివార్యపరిస్థితులు ఏర్పడుతు న్నాయి. తాజాగా కేబినెట్‌మంత్రులు మిచేల్ గోవ్, ఆండ్రియా లీడసమ్‌లు కూడా ఎన్నికల్లో పోటీకి తమ విముఖతను ప్రకటించారు. ఈసారి జరిగే ఎన్నికల్లో మళ్లీ ఎన్నికయ్యేందుకు విముఖత చూపిస్తున్నారు.
మిచేల్ సామాజిక మీడియాలో విడుదలచేసిన తన లేఖలో దేశవ్యాప్తంగా కన్సర్వేటివ్స్‌కు ఈసారి గట్టి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయని అభిప్రాయపడ్డారు. అన్ని కోణాలనుంచి మననంచేసుకున్న తర్వాత రానున్న ఎన్నికల్లో కన్సర్వేటివ్ అభ్యర్థిగా నిలబడకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. లీడ్‌సమ్ కూడా ఇదే అభిప్రాయంతోఉన్నారు. గోవ్,లీడ్‌సమ్‌లతోపాటు మాజీ ప్రధాని థెరిస్సామే కూడా అదేదారిలో ఉన్నారు. మాజీ రక్షణమంత్రి బెన్‌వాలెస్ ఇప్పటికే కీలక రాజకీయాలనుంచి తాను వైదొలగాల నుకుంటున్నట్లు ప్రకటించారు. కన్సర్వేటివ్స్ పరిస్థితిపై లేబర్ పార్టీ ఎంపి స్టెల్లా క్రీజీ మాట్లాడుతూ బ్రిటన్‌కు ఇప్పటికే విభిన్నప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని చెపుతూ సునక్‌కు విశ్రాంతిరోజు అవసరమేనని ఎద్దేవాచేసారు. అయితే సునక్ ఈ విమర్శలు కొట్టిపారేసారు. తాను ఉత్తర ఇంగ్లండ్ నియోజకవర్గం ప్రచార చర్చల్లో ఉన్నామని అన్నారు.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిటి రవికుమార్, ఆరోగ్యశ్రీ సిఇఒ లక్ష్మీశ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వీరు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతంపలికారు.దేవదేవుని ఆశీస్సులందుకున్నారు.ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్యసేవలను రోగులకు సకాలంలో అందించేందుకు అన్ని చర్యలు తీసుకుందని,కార్పొరేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు జరుగుతున్నాయన్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను అరికట్టాలి

### పలువురు వక్తల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 26, ప్రభాతవార్త:** పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను అరికట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.



సంఘీభావ సభలో అభివాదం చేస్తున్న కోదండరాం తదితరులు

ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిరసిస్తూ పాలస్తీనాకు మద్దతుగా ఆలిండియా తంజీమ్ ఈ ఇన్సాఫ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్యక్షులు మున్నీర్ పటేల్ అధ్యక్షతన సంఘీభావ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిధులుగా తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్‌పాషా, జస్టిస్ చంద్రకుమార్, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్‌లు హాజరై మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధంలో భారత్ జోక్యం చేసుకుని, ఆదేశ సమగ్రతను, ఆదేశ ప్రజల హక్కులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. జీ20 దేశాల అధ్యక్షులుగా ఉన్న భారతదేశం పాలస్తీనాపై ప్రత్యేక చొరవ తీసుకుని ఆదేశంలో ఆకలితో అలమటిస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడుపుతున్న వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని దేశాలు అమెరికాకు వత్తాసు పలుకుతూ ఇజ్రాయిల్ దేశానికి పాలస్తీనాదేశంపై జరిగే దాడికి మద్దతు ఇవ్వటం సిగ్గుచేటని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఆలోచించి, అనేక సంవత్సరాలు పాలస్తీనా, ఇజ్రాయిల్ దేశాల మధ్య ఉన్న గొడవలు సద్దుమణిగే విధంగా తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతిని కోరుకునే మేధావులు, పౌరసమాజం పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించి, పాలస్తీనాకు మద్దతుగా నిలవాలన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఉస్మాన్ అలీ అజారీ, న్యాయవాది అఫ్జల్, కైరుద్దీన్‌సుఫీ, సీపై నేత శ్రీమాన్, ఈ ఇన్సాఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేన్స్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో భారతీయ మహిళల ఘనత



**ప్యారిస్, మే 26:** ఫ్రాన్స్ వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక 77వ కేన్స్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో భారతీయ మహిళలు సత్తాచాటిన విషయం తెలిసిందే. ఈ ఫిలిం ఫెస్టివల్‌లో మల యాళీ చిత్రం ఆల్ వీ ఇమాజిన్‌యాజ్‌లైట్ ప్రతి ష్టాత్మక గ్రాండ్‌ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. భారతీయ నటి అనసూయ సేన్‌గుప్తా ఉత్తమనటి అవారునడ సాధించారు. కేన్స్‌లో ఈ అవార్డు గెలిచిన తొలి భారతీయురాలిగా అరుదైన ఘనత సాధించింది. ఈ చిత్ర వేడుకల్లో భారతీయ మహిళలు సత్తాచాటడంతో కాంగ్రెస్ అగ్రనేతరాహుల్‌గాంధీ వీరిపై ప్రశంసలు కురిపించారు. 77వ కేన్స్ ఫిలిమ్ ఫెస్టివల్‌లో మెరిసిన భారతీయ తారలు ప్రతిష్టాత్మక కేన్స్ ఫిలిమ్ ఫెస్టివల్‌లోగ్రాండ్‌ప్రిక్స్ అవార్డును గెలుచుకున్నందుకు పాయల్ కపాడియాకు అలాగే ఆల్ వి ఇమాజిన్ యాజ్‌లైట్ టీమ్ మొత్తానికి అభినందనలు. దిషేమ్‌లెస్ అనే చిత్రంలో నటనకుగాను అన్ సర్టెయిన్ రిగార్డ్ కేటగిరీలో ఉత్తమనటిగా అవార్డు గెలుచుకున్న అనసూయ సేన్‌గుప్తాకు అభినందనలు ఈ మహిళలు చరిత్ర లిఖించి మొత్తం భారతీయ చిత్రపరిశ్రమకి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# తప్పు రుజువు చేసి ఉరిశిక్ష వేయండి

### 18 యేళ్లుగా హత్యలు, దాడులు లేని ప్రజాసేవలో ఉన్నా

### లక్ష్మీపల్లి శ్రీధర్‌రెడ్డి హత్యకు నాకు సంబంధం లేదు

### నేనని నిరూపిస్తే చిన్నంబావి చెట్టుకు ఉరి వేసుకుంటా!

### మాజీ జడ్పీటిసి కృష్ణప్రసాద్‌యాదవ్

**చిన్నంబావి, మే 26, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన బిఆర్‌ఎస్ కార్యకర్త శ్రీధర్‌రెడ్డి హత్యకు తనకు ఎలాంటి సంబంధం లేదని వీపనగండ్ల మాజీ జడ్పీటిసి సభ్యుడు కృష్ణప్రసాద్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1999 నుండి జూపల్లి కృష్ణారావు వెంట రాజకీయాలలో ఉన్నానని 2006 నుండి ఐదేళ్ల జడ్పీటిసిగా మరో ఐదేళ్ల తన భార్య ఎంపిపిగా పని చేసిందని జూపల్లి కృష్ణారావు సహకారంతో ఉమ్మడి వీపనగండ్ల మండలాన్ని లక్ష్మీపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని అన్నారు. లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్‌రెడ్డికి తనకు ఎలాంటి వ్యక్తిగత కక్షలు, రాజకీయంగా విభేదాలు లేవని, శ్రీధర్‌రెడ్డి హత్య జరిగిన విషయం తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యానని కృష్ణప్రసాద్ యాదవ్ తెలిపారు. బిఆర్‌ఎస్ కార్యకర్త శ్రీధర్‌రెడ్డి హత్యకు గల కారణాలు, దాని వెనక ఎవరున్నారో హత్య ఎవరు చేశారో అనే కోణంలో పోలీసులు నిస్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నారని పోలీసుల విచారణకు తాను అన్ని విధాలుగా సహ కరిస్తానని ఆయన అన్నారు. శ్రీధర్‌రెడ్డి హత్య విచారణ పూర్తి కాకుండానే బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిలు హత్య నేరం తనపై, మంత్రి జూపల్లి కృష్ణారావుపై మోపడం సమంజసం కాదని అన్నారు. మచ్చలేని నాయ కుడు కాబట్టే జూపల్లి కృష్ణారావును ఆరుసార్లు ఎమ్మెల్యేగా కొల్లాపూర్ నియోజ కవర్గ ప్రజలు గెలిపించి గుండెల్లో పెట్టుకున్నారన్నారు. సొంత పార్టీలో గ్రూపు రాజకీయాల వల్లే శ్రీధర్‌రెడ్డి హత్యకు గురయ్యాడని ఆయన ఆరోపించారు. పార్టీ లో, ప్రభుత్వంలో ఎలాంటి పదవులు చేపట్టకుండా ఒక కార్యకర్తగా ఉంటూ మండలంలో ఎమ్మెల్యేకు సొంత వ్యవహారాలు చక్క బెడుతూ ఉన్న శ్రీధర్‌రెడ్డి ఎదుగుదలను ఓర్వలేక సొంత పార్టీవారే ఈ దారుణానికి ఒడిగట్టారని అన్నారు. పోలీసుల పూర్తి విచారణకు సహకరిం చకుండా సోషల్ మీడియాలో తప్పుడు రాతలతో ప్రభుత్వాన్ని, ప్రజలను, పోలీసు యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఒకరిపై నిందారోపణలు చేయకుండా పోలీస్ యంత్రాం గానికి సహకరించి త్వరగా శ్రీధర్‌రెడ్డి హంత కులను శిక్షంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# 50 రోజుల్లోనే రూ.1,100 కోట్ల కుంభకోణం

### చిత్తశుద్ధి ఉంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### ప్రభుత్వం స్పందించకపోతే న్యాయ పోరాటమే కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** ఇలా అధికారంలోకి వచ్చిందో లేదో అలా అవినీతికి తెరలేపిందని, 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. సన్న బియ్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపిస్తూ... సిఎం రేవంత్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరపించాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. పౌర సరఫరాల శాఖలో జరిగిన భారీ కుంభకోణంలో సిఎం రేవంత్‌రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ స్కామ్‌లో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ మొత్తం స్కామ్‌లో బిజెపి పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉందని, బిజెపి పార్టీ శాసనసభా పక్ష నేతనే స్వయంగా అవినీతి జరిగిందని చెబుతున్నా... కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. 35లక్షల టన్నుల ధాన్యం సేకరణకు గ్లోబల్ టెండర్లు పిలవడం వెనక అధికార పార్టీ అవినీతి దాగుందని కెటిఆర్ చెప్పారు. సన్నబియ్యం కొనుగోళ్ల కోసం జనవరి 25న కమిటీ వేసి, అదే రోజు గైడ్‌లైన్స్ జారీ చేసి అదే రోజు టెండర్లు ఆహ్వానించడం వెనక మతలబు ఇదేనని ఆరోపించారు. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా వారిని పక్కన పెట్టి గ్లోబల్ టెండర్లు పిలిచిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్రీయ బండార్ సంస్థ మనీలాండరింగ్‌కు పాల్పడటంతో తమ ప్రభుత్వం బ్లాక్ చేయగా... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూల్స్ బ్రేక్ చేసి కేంద్రీయ బండార్‌తో పాటు నాలుగు సంస్థలకు వంత పాడుతోందని విమర్శించారు.
ఈ సంస్థలు రాష్ట్రంలోని 4వేల మంది రైస్ మిల్లర్లకు బెదిరింపులకు గురి చేస్తున్నాయని కెటిఆర్ ఆరోపించారు. మధ్యాహ్న బోజన పథకం కోసం 2.20లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరుతో మరో కుంభకోణం జరిగిందని కెటిఆర్ ఆరోపించారు. ఈ రెండు స్కాంలు కలిపి రూ.1100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. ఈ కుంభకోణం గురించి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్‌సింగ్ 15 రోజుల కిందట మొదటిసారి నిర్దిష్ట ఆరోపణలు చేశారని, కానీ దానిపై సిఎం రేవంత్‌గానీ, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగానీ ఈ రోజు వరకు పెదవి విప్పడం లేదన్నారు. ఈ స్కాంలలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కేంద్రం కానీ, ప్రభుత్వం అధీనంలోకి ఎఫ్‌సిఐ కానీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రజల జేబులు నింపే పని చేతేనైతలేదు కానీ, కాంగ్రెస్ పెద్దలు మాత్రం తమ జేబులు నింపుకోవడంలో బిజిబిజీగా ఉన్నరన్నారు. ఎఫ్‌సిఐ దీనిపై సిబిఐ,ఈడీకి ఫిర్యాదు చేయాలన్నారు.ఈ వ్యవహారంలో కేంద్రం,ఎఫ్‌సిఐ,రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే తాము న్యాయ పోరాటానికి దిగుతామని, దోషులను ప్రజల ముందు నిలబెడతామని కెటిఆర్ చెప్పారు. మీ మంత్రి (ఉత్తమ్‌కుమార్‌రెడ్డి) కడిగిన ముత్యమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.




ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్

# వైద్యవిద్యలో స్థానికతపై స్పష్టత ఏది?

### జూన్ మూడో వారంలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

### కన్వీనర్ కోటాలో 100 శాతం సీట్లు స్థానికులకే ఇవ్వాలి

### ప్రభుత్వానికి తల్లిదండ్రుల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అవతరించి పదేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో వైద్య విద్య ప్రవేశాలకు సంబంధించి స్థానికతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు మెడికల్ కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లు 10 శాతం తెలంగాణ విద్యార్థులకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్నాయి. జూన్ మూడో వారంలో రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేదంటే వైద్య విద్య అభ్యసించే అవకాశాలను తెలంగాణ విద్యార్థులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం 2014 నుంచి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లకు తెలంగాణతో పాటు ఏపీ విద్యార్థులు సైతం పోటీపడే వెసులుబాటు కల్పించారు. ఇదే విధానం కొనసాగితే 2014 తరువాత ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కళాశాలల్లో కూడా 15 శాతం అన్ రిజర్వ్‌డ్ కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల దాదాపు 520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీనిని నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ రిజర్వ్‌డ్ కోటాను కేవలం పాత 20 మెడికల్ కళాశాలలకు మాత్రమే పరిమితం చేసింది. దీనికోసం ఏపీ రీఆర్గనేజేషన్ యాక్ట్, ఆర్టికల్ 371 డి నిబంధనలకు లోబడి తెలంగాణ స్టేట్, డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్‌కు సవరణ చేస్తూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ప్రస్తుతం వచ్చే నెల జూన్ 2తో విభజన చట్టానికి కాలం చెల్లుతుండటంతో పాత మెడికల్ కాలేజీలోని 100 శాతం కన్వీనర్ కోటా సీట్లకు కూడా తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కళాశాలలు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేరింది. దీంతో తెలంగాణలో 2850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఇప్పుడు 8340 సీట్లకు పెరిగింది. కాగా, ఎంబీబీఎస్, పీజీ సహా ఇతర వైద్య విద్య అభ్యసించాలనుకునే తెలంగాణ బిడ్డలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలంటే స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. కన్వీనర్ కోటాలోని 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చూడాలనీ, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని వైద్య వృత్తిని అభ్యసించాలనుకునే వైద్య విద్యార్థుల అవకాశాలను మెరుగుపరచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## మాస్ ప్రేక్షకులను మెప్పించే చిత్రం
# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'
### - ప్రముఖ నటి అంజలితో ఇంటర్వ్యూ

**ట్రైలర్ చాలా బాగుంది. మీ పాత్ర మాస్‌గా, కొత్తగా ఉంది?**

థాంక్యూ అండీ. ఈ పాత్ర చేయడం నాక్కూడా కొత్తగా ఉంది. ఇలాంటి పాత్ర చేయడం, ఈ తరహా సంభాషణలు నా నోటినుంచి రావడం ఇదే మొదటిసారి. అసలు ఈ సంభాషణలు నిజంగా సినిమాలో ఉంచుతారా అనుకున్నాను. చిత్రీకరణ, డబ్బింగ్ సమయంలో కొత్త అనుభూతిని పొందాను.

**ఈ సినిమాలో మీరు రత్నమాల పాత్ర చేయడానికి అంగీకరించడానికి ప్రధాన కారణం?**

పాత్రను మలిచిన తీరు చాలా బాగుంటుంది. కృష్ణ చైతన్య మొదటిసారి కలిసి ఈ కథ చెప్పినప్పుడు.. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేయడానికి కారణం ఏంటని అడిగాను. చతన్యకృష్ణ ఏమన్నారంటే.. నాకు అద్భుతంగా నటించే నటి కావాలి. అందుకే మీ దగ్గరకు వచ్చాను, మీరు ఈ పాత్రకు న్యాయం చేయగలరు అన్నారు. ఆయన ఏ నమ్మకంతో చెప్పారో తెలియదుకానీ.. ఇంత మంచిపాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది.

**ఈ సినిమాలో విశ్వక్‌సేన్ పాత్రతో మీ బంధం ఎలా ఉండబోతుంది?**

మా పాత్రల బంధం స్వీగా ఉంటుంది. మా పాత్రల పేర్లు కూడా ఒకేలా ఉంటాయి. ఆయన రత్నాకర్, నేను రత్నమాల. ఇద్దరినీ రత్న అని పిలుస్తారు. నా ఆహార్యం, నేను పలికే సంభాషణలు కొత్తగా ఉంటాయి. మనసులో ఏది అనుకుంటే అది బయటకు చెప్పే పాత్ర. రత్నమాల నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర అవుతుంది.

**రామ్‌చరణ్‌గారితో 'గేమ్ ఛేంజర్' చేయడం ఎలా ఉంది?**

రామ్‌చరణ్‌గురించి ఎప్పటికే చాలాసందర్భాల్లో చెప్పాను. పాత్ర కోసం నూటికి నూరుశాతం న్యాయం చేయడానికి పరితపిస్తారు. ఆయన తన పాత్ర విషయంలోనే కాకుండా.. సినామాలోని ఇతర పాత్రధారులకు కూడా అంతే సహకారం అందిస్తారు.

**విశ్వక్‌సేన్ గురించి?**

విశ్వక్ నాకు ముందునుంచి మంచి స్నేహితుడు. అందుకే మామధ్య సెట్‌లో మంచి సమన్వయం ఉంటుంది. ఒకరి గురించి ఒకరికి బాగా తెలుసు కాబట్టి.. ఎటువంటి సన్నివేశాల్లోనూ మేము నటించడానికి ఇబ్బంది పడలేదు.

**దర్శకుడు కృష్ణ చైతన్య గురించి?**

మాకు ఏం చెప్పారో అదేతీశారు. దర్శకుడు ఏం ఆలోచించాడో.. దానిని అలాగే తెరమీదకు తీసుకురావడం అనేది చాలా మంచి లక్షణం. కృష్ణ చైతన్య ఏదైతే రాసుకున్నారో.. దానిని ఇంకా మెరుగ్గా తరమీదకు తీసుకొచ్చారు.

**నిర్మాత గురించి?**

వరుస విజయవంతమైన చిత్రాలను అందిస్తున్న సినతార లాంటి సంస్థలో పనిచేయడం సంతోహంగా ఉంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడరు. అలాంటి నిర్మాణ సంస్థ తోడుకావడంవల్లే.. ఈ సినామా స్థాయి మరింత పెరిగింది.


## 31న రానున్న
# 'భజే వాయువేగం'



'భజే వాయువేగం' సినిమా నా కెరీర్‌లో బలమైన ముందుడుగు పడుతుంది.ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో కార్తికేయ ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ మూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్టర్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా 'భజే వాయు వేగం' ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్‌కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషన్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి.కో ప్రోడ్రూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న 'భజేవాయువేగం' సినిమా వరల్ట్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ధీరజ్ మొగలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థఈ చిత్రాన్ని దేశ వ్యాప్తంగా విడుదల చేస్తోంది. ఈ రోజు భజే వాయువేగం ట్రైలర్‌ను హైదరాబాద్ ఐమాక్స్‌లో ఘనంగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూవీ కాన్సెప్టర్స్ చైతన్య మాట్లాడుతూ, మా భజే యవాయవేగం సినిమా ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. మీ దగ్గరి నుండి రివ్యూస్ వస్తాయని ఆశిస్తున్నాను థ్యాంక్స్ అన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ భజే వాయువేగం మంచి ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్,ఒక కామన్‌మెన్ అసాధారణ సమస్యలో ఇరుక్కుంటే అందులో నుంచి ఎలా బయటపడ్డాడు అనేది అన్ని ఎమోషన్స్ కలిపి ఇంట్రస్టింగ్ స్క్రీన్‌ప్లే చూపిస్తున్నామని అన్నారు.డైలాగ్ రైటర్ మధు శ్రీనివాస్ మాట్లాడుతూ, భజే వాయువేగం ట్రైలర్ చూస్తే మీరంతా ఈ సినిమా క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ అనుకుంటారు. ఇది అసాధారణమైనక్రైమ్ బ్యాక్‌గ్రౌండ్‌లో నడిచే యాక్షన్ ప్యాకేజీ ఈ సినిమా. దీనిలోనేను పార్ట్ అయినందుకు హ్యాపీగా ఉంది.హీరోకార్తికేయ, దర్శకుడు ప్రశాంత్‌కు థ్యాంక్స్ చేపుతున్నాన్నారు.

హీరోయిన్ ఐశ్యర్యమీనన్ మాట్లాడుతూ, భజే వాయువేగం సినిమా ట్రైలర్ నచ్చిందనే అనుకుంటున్నాను. భజేవాయువేగం సినిమా తప్పక చూడండి అన్నారు. హీరో కార్తిఏయ మాట్లాడుతూ, నేను ఇప్పటి దాకా చేసిన సినిమాల్లో కథ విన్నప్పటి నుంచి ఎప్పుడు రిలీజ్ అవుతుందనే ఎక్కువ ఎదురు చూసిన సినిమా ఇది. ఈ మూవీ టీజర్ రిలీజ్‌చేసిన మెగాస్టార్ చిరంజీవి చాలా థ్యాంక్స్ అని అన్నారు.

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ట్రైలర్ రిలీజ్



కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ సినిమా సినిమాకీ తన స్థాయిని పెంచుకుంటూ పోతున్న మాస్ కా దాస్ విశ్వక్‌సేన్.. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించాడానికి వస్తున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహాశెట్టి కథానాయిక. భారీ అంచనాలతో మే 31న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం మే 25న హైదరాబాద్‌లో జరిగింది. ఈ చిత్రం ఘనవిజయం సాధించడమే కాకుండా తన కెరీర్‌లో ఉత్తమ చిత్రరాలలో ఒకటిగా నిలుస్తుందని సినిమాపట్ల తనకున్న నమ్మకాన్ని అభిమానులతో పంచుకున్నారు విశ్వక్‌సేన్. 'లంకల రత్నం' అనే పాత్రలో విశ్వక్‌సేన్ కనిపిస్తున్నారు. ఈ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో సందేహంలేదు. ఆకట్టుకునే పోరాట సన్నివేశాలు, బలమైన భావోద్వేగాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగాసాగింది. సాంకేతికంగా ఈ సినిమా ఉన్నతంగా ఉండబోతోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అనిత్ మదాడి కెమెరా పనితనం కట్టిపడేసింది. ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా కూడా తనదైన నేపథ్య సంగీతంతో ఆటకట్టుకున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో రూపొందుతోన్న ఈ చిత్రానికి వెంకట్ ఉప్పుటూరి, గోపిచంద్ ఇన్నుమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## నాలోని కొత్తకోణాన్ని ఆవిష్కరించిన చిత్రం
# 'లవ్, మౌళి': నవదీప్




సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్‌గా 2.0గా కనిపించబోతున్న చిత్రం లవ్, మౌళి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్‌లో అందరిలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని పెంచిఆయి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్‌కి అడ్డాగా మారిన సిస్పేస్ బాధ్యతలు తీసుకుంది. ఈ చిత్రానికి సెన్సారువారు 'ఏ' సర్టిఫికెట్ అందజేశారు. ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఈసందర్భంగా హీరో నవదీప్ మాట్లాడుతూ అన్ని లాంగ్వేజెస్‌లో రకరకాల కొత్త కంటెంట్‌తో సినిమాలు వస్తున్నాయి. అదే కోవలో తెలుగులో రాబోతున్న వైవిధ్యమైన సినిమా ఇది. చిరపుంజి, మేఘాలయలోని అందమైన ప్రదేశాల్లో షూట్ చేసిన చిత్రమిది. ఈ కథ విన్నప్పుడు అక్కడే చేయాలని అనిపించింది. మంచి బ్యూటిఫుల్ సినిమా తీశామనే నమ్మకం కలిగింది. ఈ పర్సనల్ లైఫ్‌లో నా ప్రమేకథలు, నా లవ్ స్టోరీల్లో ఉన్న పాయింట్‌ను టచ్ చేశాం. ఈ 20 ఏళ్ల కెరీర్ తరువాత నాలో వున్న కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ చేసిన సినిమా ఇది అన్నారు. దర్శకుడు అవనీంద్ర మాట్లాడుతూ ఇందులో నేటి యువత రానికి కావాల్సిన అంశాలున్నాయి. ప్రేమలో వున్న వారి రిలేషన్స్ ఎలా ఉన్నాయి, నేటి యువతరం ప్రేమించి పెళ్లి చేసుకున్న బ్రేకప్‌లు అవుతున్నాయి. కాంప్రమైజ్ అయితే తప్ప రిలేషన్స్ నిలబడవా? అనే ప్రశ్నకు నాకు దొరికిన పరిష్కారాన్ని కూడా ఈ చిత్రంలో చూపెడెతున్నాం. ఈ సినిమా కోసం నవదీప్ చాలా కష్టపడ్డాడలు. ఆయనకు అందుకు తగిన ప్రతిఫలం లభిస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఈ చిత్రం నటీనటులు: నవదీప్, పంఖురి గిద్వానీ, భావన సాగి, మిర్చి హేమంత్, మిర్చి కిరణ్ తదిరులు. రచన, దర్శకత్వం, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్: అవనీంద్ర. సంగీతం: గోవింద్ వసంత.

# 31న 'హిట్ లిస్ట్'



తమిళ డైరెక్టర్ విక్రమన్ కొడుకు విజయ్ కనిష్క హీరోగా సముద్రఖని, శరత్ కుమార్, గౌతమ్ వాసుదేవ మీనన్, ముఖ్యపాత్రలో నటించిన సినిమా హిట్‌లిస్ట్.సూర్య కతిర్ కాకల్లాలర్, కే. కార్తికేయన్ దర్శకత్వంలో ఆర్.కే. సెల్యూలాయిడ్స్ పై డైరెక్టర్ కె.ఎస్.రవికుమార్ గారు నిర్మిస్తున్న సినిమా. గతంలో ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచగా. నేడు ఈ సినిమా సంబంధించిన టీజర్ వెర్సటైల్ హీరో సూర్య చేతులు మీదుగా లాంచ్ చేశారు.

యాక్షన్,సస్పెన్స్, క్రైమ్ జోనర్‌లో వస్తున్న ఈ టీజర్ ఇటీవల విడుదలై ఆడియన్స్‌ని ఆకట్టుకుంటోంది. కాగా నేడు ఈ సినిమా సంబంధించిన ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ వెడుకలు జరిగాయి.ఈవెంట్‌కి ముఖ్య అతిథులుగా మురళీ మోహన్, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, విచ్చాశారు. వీరితోపాటు నిర్మాత, దర్శకుడు కె.ఎస్.రవికుమార్, హీరో విజయ్ కనిష్క, దర్శకులు సూర్య కతిర్, కాకల్లార్, కే. కార్తికేయన్, తెలుగు రిలీజ్ నిర్మాతలు శ్రీనివాస్‌గౌడ్, బెక్కం రవీంద్ర పాల్గొన్నారు.

మురళీ మోహన్ మాట్లాడుతూ, హీరో విజయ్ కనిష్క నాన్నగారు విక్రమన్ గారిని ఇనస్ప్రిరేషన్‌గా తీసుకుని చిన్నప్పటి నుంచి ఇండస్ట్రీలో ఉండి మొదటి సినిమా అయినా చాలా అద్భుతంగా నటించారు. సినిమా ఖచ్చితంగా మన సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.తెలంగాణ అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ, నన్న ఈ సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు కె.ఎస్.రవికుమార్ టీంకి నా అభినందనలు తెలుపుతున్నారు. ఈ సినిమా మంచి విజయం అవుతుందని టీమ్ అందరికీ సక్సెస్ అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత కె.ఎస్. రవికుమార్ మాట్లాడుతూ, నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో టెన్‌ఇయర్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను.ఇప్పుడు విజయ్ కనిష్కని నేను లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది.హీరో విజయ్ కనిష్క మాట్లాడుతూ,నాకు తెలుగు సినిమాలంటే చాలా ఇష్టం. కచ్చితంగా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. ఈ సినిమా సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.నిర్మాత శ్రీనివాస్ గౌడ్,బెక్కం రవీంద్ర మాట్లాడుతూ,మమ్మల్ని సపోర్ట్ చేసి ఆశీర్వదించడానికి వచ్చినందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమా సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను.నటీనటులు: విజయ్ కనిష్క్, శరత్ కుమార్, సముద్రఖని, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మునిష్కాంత్ కింగ్స్‌లే, సితార,స్మృతి వెంటక్, రామచంద్ర రాజు(కెజి ఎఫ్ గరుడ),రామచంద్రన్,ఐశ్వర్య దత్త, అభనక్షత్రం, టెక్నిషియన్స్ : నిర్మాణం : ఆర్.కె. సెల్లు లాయిడ్స్, నిర్మాత : కె.ఎస్.రవికుమర్, ఎడిటర్ : జాన్ అబ్రహం,



## పాన్‌ఇండియా చిత్రంగా
# 'ప్రేమించొద్దు'

శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్‌పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి,సారిక, మానస ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ప్రేమిచొద్దు' శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాతనంలో సినిమా రూపొందింది. పాన్ ఇండియా చిత్రంగా 5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్‌ని జూన్ 7న విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో శిరీన్ శ్రీరామ్ తనకు సాయి రాజేష్ చేసిన అన్యాయం, తన కథను కాపీ కొట్టి బేబీగా తీయడంపై మరోసారి స్పందించారు. నా ఐడియా కాపీ కొట్టి సాయి రాజేష్ బేబీ అనే సినిమా తీశాడు. సాక్ష్యాలతో సహా సాయిరాజేష్ మీద 'బేబీ లీక్స్' అనే బుక్ అందుబాటులోకి తెచ్చాను అన్నారు 'ప్రేమించొద్దు' దర్శకుడు శిరిన్‌శ్రీరామ్ శిరిన్ శ్రీరామ్ మాట్లాడుతూ, పోలీసులు,కోర్టు, మీడియా వల్ల న్యాయం జరుగు తుందని నమ్ముతాం. 2012నుంచి నాకు శిరిన్‌తో పరిచయం.జూన్ 7న ప్రేమించొద్దు రాబోతోంది. శిరీన్‌డ్రీమ్‌ను సాయి రాజేష్ నాశనం చేశాడు. మీడియానే న్యాయం చేయాలి అనిఅన్నారు.

లాయర్ నిఖిలేష్ తొగరి మాట్లాడుతూ, ఫేస్‌బుక్ ద్వారా శిరిన్ పరిచయం ఆయన తీసిన షార్ట్ ఫిల్మ్ చూశాను. ఒకసారి ఫోన్ చేసి బేబీ కాపీ గురించి చెప్పాడు. సాక్ష్యం ఎలా పట్టుకొస్తావ్ అని అడిగితే. ప్రతీ దాన్ని డేట్స్‌తోసహా భద్రపర్చుకున్నారు. ఇవన్నీ చూసి షాక్ అయ్యాను.శిరీన్ తన ప్రమోషన్స్‌లో తాను ఉంటే ఛాంబర్లు లేఖలు రాస్తున్నారట. అందుకే మీడియాముందుకు వచ్చి సాక్ష్యాలను బుక్ రూపంలో తీసుకొచ్చి అందరికీ చూపిస్తున్నాడు.

# 'పరాక్రమం' టీజర్ విడుదల



బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్‌కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'పరాక్రమం'. శృతిసమన్వి, నాగలక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్‌కుమార్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఆదివారం 'పరాక్రమం' సినిమా టీజర్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్, దర్శకులు బుచ్చిబాబు, జ్ఞానసాగర్ ద్వారక, నిర్మాత ఎస్‌కెఎన్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ.. నేను 2004లో జూనియర్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీకి వచ్చాను. చాలా మంది డైరెక్టర్స్‌కు ఆడిషన్స్ ఇచ్చాను. వారికి నా యాక్టింగ్ అర్థం కాలేదు. నువ్వేంటి మాట్లాడినట్లు డైలాగ్స్ చెబుతున్నావ్ అనేవారు. నాకు ఇక్కడ సూట్ కాదని అర్థమైంది. నా యాక్టింగ్ తెలిసిన డైరెక్టర్ నేనే కావాలి అనుకుని దర్శకుడిగా మారాను. నేను దర్శకుడిగా రెండు తమిళ చిత్రాలు, ఒక తెలుగు సినిమా చేశారు. అవి మూడు డిజాస్టర్స్ అయ్యాయి. దాంతో నేనే నటించాలని డిసైడ్ అయ్యి నిర్బంధం, నిర్బంధం-2, మాంగళ్యం సినిమాలు చేశాను. కల నాది వెల మీది కాన్సెప్ట్‌లో యూట్యూబ్‌లో ఆ సినిమాలను ఉంచితే మంచి రెస్పాన్స్ వచ్చింది. వారందరి సపోర్ట్‌తో, ఎంకరేజ్‌మెంట్‌తో 'పరాక్రమం' సినిమా చేశాను. నాకు ఇండస్ట్రీలో నచ్చిన ముగ్గురు వ్యక్తులు ఎస్‌కెఎన్, బుచ్చిబాబుగారు, విశ్వక్‌సేన్. ఇలాంటి ఇంపార్టెంట్ టైమ్‌లో నాకు సపోర్టుగావచ్చిన విశ్వక్‌కుథ్యాంక్స్ అని అన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ.. నేను యానిమేషన్ ఎడిటింగ్ కోర్సులు చేస్తున్నప్పటి నుంచి మా సర్కిల్‌లో సరోజ్‌కుమార్ పేరు వింటున్నా. సరోజ్‌కుమార్ తనదైన ఒక మూవీ వరల్డ్ క్రియేట్ చేసుకున్నారు. ఆయనకు పరాక్రమం పెద్ద విజయాన్ని ఇవ్వాలని, ఆయన ఎదగాలని కోరుకునే వ్యక్తుల్లో నేను ఒకరిని అన్నారు.

దర్శకుడు బుచ్చిబాబు మాట్లాడుతూ.. బండి సరోజ్‌కుమార్ కల్ట్ మ్యాన్. పరాక్రమం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక మాట్లాడుతూ.. బండి సరోజ్‌కుమార్ అన్న మూవీస్ టైటిల్స్ చాలా బాగుంటాయి. నటుడిగా సరోజ్ పర్‌ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంటాడు. సమాజానికి దూరంగా రుషిలా బతుకుతుంటారు ఆయన. పరాక్రమం సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాని అన్నారు.

నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ.. బండి సరోజ్‌కుమార్‌తో నాకున్నది చిన్న పరిచయమే. అయినా ఆయనపై మంచి అభిప్రాయం ఏర్పడింది. సినిమా మీద ప్యాషన్‌ఉన్న వ్యక్తి ఆయన. పరాక్రమం సినిమా చూశాక ప్రతి ఫ్రేమ్‌లో ఆయన హృదయం కనిపించింది. ఈ సినిమాతో బండి సరోజ్‌కుమార్‌కు మంచి గుర్తింపురావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# అమ్మకి సివిల్స్ బహుమతి !



భార్యాభర్తలిద్దరూ కష్టపడితే కానీ పిల్లల కడుపు నింపలేని పరిస్థితి! అయినా కడుపున పుట్టిన వారి కోసం పెద్ద కలలే కన్నారా దంపతులు. పైసా పైసా కూడగట్టి, ఒంటి మీదున్న కాస్త బంగాన్నీ తాకట్టు పెట్టి చదివించారు. ఆ కష్టం తెలుసు కనుకే ఆ అమ్మాయీ బంగారాన్ని మించిన విజయాన్ని సాధించి, అమ్మానాన్నల కళ్లల్లో ఆనందానినన నింపింది. సివిల్స్ విజేత స్వాతి మోహన్ రాథోడ్ గూర్చి తెలుసుకుందాం...

మా పరిస్థితి మీకొద్దంటే బాగా చదువుకోవాలి చిన్నప్పట్నుంచీ అమ్మ చెప్పే ఈ మాటలు వింటూ పెరిగింది స్వాతి. తననీ, తన ముగ్గురు తోబుట్టువులనీ పెంచడానికి తల్లిదండ్రులు ఎంత కష్టపడ్డారో కళ్లారా చూసిందామె. అమ్మానాన్నలిద్దరూ కూరగాయలు అమ్మితేగానీ ఇల్లు గడిచేది కాదు. అయినా తమ పరిస్థితి పిల్లలకు రావొద్దని వారిని బాగా చదివించాలనుకున్నారు. ముంబయిలోని ప్రభుత్వ పాఠశాలలోనే ఇంటర్ వరకూ చదివించారు. కానీ, ఆ మహానగరంలో ఖర్చులు భరించడం ఆ కుటుంబానికి భారంగా తోయడంతో సోలాపూర్‌కి మాకం మార్చారు. అక్కడే జాగ్రఫీలో డిగ్రీ, పిజి పూర్తిచేసింది స్వాతి. నిజానికి ఆ సమయంలో పిల్లల పోషణ, వారి చదువులు ఆ కుటుంబానికి పెద్ద భారమే. అయినా వెనకాడలేదు వాళ్లమ్మ. తన మెడలోని బంగారాన్ని అమ్మి మరీ, స్వాతిని చదువుకునేలా ప్రోత్సహించింది. అందుకే అమ్మ త్యాగానికి తగిన ఫలితం దక్కేలా చేయాలనుకుంది స్వాతి. సివిల్స్ కల నెరవేర్చుకుని ఆ విజయాన్ని ఆమెకు బహుమతిగా ఇవ్వాలనుకుంది. కష్టపడి చదివింది. కానీ వరుస వైఫల్యాలు వెక్కిరించాయి. ఒకటీ రెండూ కాదు ఏకంగా ఐదుసార్లు విఫలమైంది. ఈ సారి ఎలాగైనా సాధించాలని పట్టుదలగా రేయింబవళ్ళు కష్టపడింది. చివరికి తన శ్రమ ఫలించి, 492వ ర్యాంకు సాధించింది. ఫలితాలు చూడగానే స్వాతి కళ్లలో కన్నీళ్లాగలేదు. తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రయోజనం చేకూర్చానన్న ఆనందం ఆమెది. విధులను బాధ్యతగా నిర్వర్తించడమే కాదు. అమ్మానాన్నలకు బాగా చూసుకోవడం, తనలాంటి ఆడపిల్లలకు సాయం చేయడం.. తన ముందున్న లక్ష్యాలంటోంది. కలలు ఎవరైనా కనొచ్చు. దానికి ధనిక, పేద తేడా లేదు. అయితే వాటిని సాధించుకోవడానికి ధైర్యంగా పోరాడగలగాలి. అదే మనల్ని విజేతల్ని



# పర్యావరణ పరిరక్షణలో విద్యుత్ తగ్గించటానికి..



క్యాజువల్ ఫ్రైడ్ గురించి మనకు తెలిసిందే! కొన్ని కార్పొరేటర్ సంస్థలు తమ ఉద్యోగులకు ప్రతి శుక్రవారం క్యాజువలన దుస్తులు ధరించే వెసులుబాటు కల్పిస్తాయి. మరి 'డబ్ల్యూఎహెచ్ మండేస్' గురించి మీకు తెలుసా? ప్రతి సోమవారం ఇస్త్రీ లేని దుస్తులు ధరించడం ఈ రోజు ముఖ్యోద్దేశం. ప్రముఖ పరిశోధన సంస్థ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్)' తాజాగా ఈ కార్యక్రమానికి నాంది పలికింది. తమ ఉద్యోగులు ప్రతి సోమవారం ఇస్త్రీ చేయని ముడతల దుస్తులతోనే ఆఫీస్‌కి రావాలని కోరుతోంది. ఇదంతా ఎందుకనేగా మీ సందేహం? పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందీ సంస్థ. సిఎస్ఐఆర్ మొదటి మహిళా డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్ కలైసెల్వి అధ్వర్యంలో ఈ ఎకో-ఫ్రెండ్లీ ఇనీషియేటివ్‌ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఈ ప్రోగ్రామ్ గురించి ఆమె ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ఈ క్రమంలోనే ఎవరికి వారు వ్యక్తిగతంగా కొన్ని సవాళ్లు స్వీకరించడంతోపాటు పలు సంస్థలూ ఈ దిశగా కృషి చేస్తున్నాయి. వివిధ ప్రచార కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాయి. ఇదేవిధంగా సిఎస్ఐఆర్ కూడా తమ వంతుగా పర్యావరణాన్ని సంరక్షించేందుకు మే 1-15 వరకు స్వచ్ఛతా పఖ్వాడా అనే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది ఇంధన వినియోగాన్ని తగ్గించి తద్వారా పర్యావరణ కలిగే హానిని కొంతవరకైనా తగ్గించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ఇందులో భాగంగా ప్రారంభించిందే ఈ ప్రోగ్రామ్. డబ్ల్యూ ఎహెచ్ అంటే (ముడతలు మంచివే) అని అర్థం.

**ఇస్త్రీ వద్దు. ముడతలే ముద్దు!** ఇలా ప్రతి సోమవారం తమ ఉద్యోగుల ఇస్త్రీ చేయని దుస్తులు ధరించడం వల్ల వ్యక్తిగతంగా 200 గ్రాముల కార్బన్ డయాక్సైడ్ విడుదలను ఆపొచ్చని అంటున్నారు ఈ కార్యక్రమ రూపకర్త. సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ కలైసెల్వి. ప్రతి సోమవారం మా సంస్థ ఉద్యోగులు ఇస్త్రీ చేయని దుస్తులు ధరించేలా మేం ప్రోత్సహిస్తున్నాం. ఒక జత దుస్తులు ఇస్త్రీ చేయడం వల్ల సుమారు 200 గ్రాముల కార్బన్ డయాక్సైడ్ విడుదలవు తుంది. అదే ఆ జత బట్టలు అలాగే ధరిస్తే ఆ వాయువు విడుదల కాదు. తద్వారా పర్యావరణం కలుషితం కాదు. ఇలా ఒక్కక్కరుగా మా ఉద్యోగులంతా 'వాహ్ మండేస్' కార్యక్రమంలో భాగవడం పర్యా వరణాన్ని కొంతవరకైనా సంరక్షించుకో గలుగుతాం అంటున్నారామె.



ఇంధనాన్ని ఆదా చేసే లక్ష్యంతో సిఎస్ఐఆర్ పలు ప్రామాణిక కార్యాచరణ విధివిధానాల్ని రూపొందించుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న తమ ప్రయోగశాలల్లో వీటిని అమలు చేస్తున్నారు. పని ప్రదేశంలో విద్యుత్ ఛార్జీల్ని పది శాతం తగ్గించాలన్నది కూడా లక్ష్యాల్లో ఒకటి. ఈ క్రమంలో సిబ్బందిలో సైతం ఈ దిశగా అవగాహన పెంపొందించడానికి 'వాహ్ మండేస్' ప్రారంభించారు. ఇక ఈ విధివిధానా లన్నీ ఈ ఏడాది జూన్-ఆగస్టు మధ్య కాలంలో యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నారట! ఇవే కాదు. 'ధరిత్రీ దినోత్సవం' సందర్భంగా ఢిల్లీలోని తమ కేంద్ర కార్యాలయంలో అతిపెద్ద క్లైమేట్ క్లాక్‌ను ఏర్పాటుచేసింది సంస్థ. ఉద్గారాల విడు దల, పర్యావరణ మార్పుల గురించి ఇది గ్రాఫ్ రూపంలో వివరిస్తుంది. ఈ కార్యక్రమాలనినటి వెనక సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్‌గా కలైసెల్వి కీలక పాత్ర పోషిస్తున్నారు.

# ఎండవేళ చర్మం జాగ్రత్త !



పెరుగుతున్న ఎండ వేడి,చెమట. పొక్కులు, దద్దుర్లకు కారణమవుతాయి. నొప్పి, దురదతోపాటు చర్మమూ దెబ్బతింటుంది. వీటి బారిన పడొద్దంటే ఈ చిట్కాలు పాటించండి.

**కోల్డ్ కంప్రెషర్ :** ఎండ తగ్గేవరకూ ఇంట్లోనే ఉండటం అందరికీ సాధ్యం కాదు. కాబట్టి, బయటికి వెళ్లొచ్చాక చర్మం ఎర్రగా మారితే.. ఐస్ క్యూబ్‌లను మెత్తని వస్త్రంలో పెట్టి, సమస్య ఉన్నచోట మృదువుగా అద్దండి చాలావరకూ ఉపశమనం కలుగుతుంది.

**ఓట్‌మీల్ స్నానం..** ఓట్‌మీల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువ. రోజూ ఒకపూట ఓట్‌మీ పొడర్ రెండు స్పూన్లు స్నానం చేసే నీటిలో కలిపి, వాటితో స్నానం చేయండి. కావాల్సిన తేమ అందడమే కాదు చర్మ సమస్యలూ దరిచేరవు.

**. హైడ్రేటెడ్‌గా ఉండాలి...** శరీరానికి తగినన్ని నీరు అందకపోయినా సమస్యే! కనీసం 2 లీటర్లు తాగితే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా స్నానమయ్యాక కొన్ని చుక్కల కొబ్బరినూనెగానీ మాయిశ్చరైజర్‌గానీ తప్పక రాయండి. దద్దుర్లకు ఆస్కారం ఉండదు. వీటితోపాటు శరీరానికి గాలి తగిలేలా వదులుగా, లేతవర్ణాల్లో ఉండే దుస్తులనే ధరించాలి. ఎండలోకి వెళ్లాల్సి వస్తే రెండు గంటలకోసారి కనీసం ఎన్‌ఫీఎఫ్ 30 ఉండే సన్‌స్క్రీన్ లోషన్‌ను రాస్తుండాలి.

# సరైన పద్ధతిలో శుభ్రం



వేసవి వచ్చిందంటే చాలు.. పచ్చకాయ నుంచి మామిడి వరకూ ఎన్నో పండ్లను తింటుంటాం. త్వరగా పక్వానికి రావాలని కొన్ని రకాల మందులు వాటిపై చల్లుతుంటారు. ఒకసారి నీటితో శుభ్రం చేస్తే చాలు తినేయొచ్చు అనుకుంటాం. కానీ వాటిపై ఉండే రసాయనాలు అంత తొందరగా పోవు. కాబట్టి వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేసి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలానో చూసేద్దాం.

◆ ఒక గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో స్పూన్ బేకింగ్ సోడా వేసి పండ్లను 15 నిమిషాలు నానబెట్టాలి. తరవాత వాటిని మంచి నీటితో శుభ్రం చేసుకుంటే క్రిములన్నీ తొలగిపోతాయి.

◆ మూడు వంతుల నీటికి ఒక వంతు వైట్ వినెగర్ కలపాలి. పండ్లను ఆ మిశ్రమంలో పది నిమిషాలు ఉంచి ఆపై చేత్తో రుద్ది కడిగితే రసాయనాలు తొలగిపోతాయి.

◆ స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో పండ్లు వేసి అరగంట పాటు నానబెట్టాలి. ఆపై నీటితో చక్కగా శుభ్రం చేస్తే చాలు. వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగిపోతుంది. ◆ ఇవన్నీ చేయలేమనుకుంటే కనీసం మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను వెంటనే నీటిలో ఒక పది నిమిషాల పాటు ఉంచాలి. తరవాత మళ్లీ వేరే నీటితో శుభ్రం చేసుకుని తిన్నా మంచిదే.

# గింజలతో చక్కని చిత్రాలు









కుంచెతో వేసిన బొమ్మల్లోనే ఆయా పోలికలు తెప్పించడం కష్టం. అలాంటిది ధాన్యం గింజలను పరచి జీవం ఉట్టిపడేలా చూపడం మాటలా? జంతువులే కాదు.. ఎందరో ప్రముఖులనూ గింజలతో చిత్రించి, అబ్బురపరిచారు. చూసి ఆనందించండి !


















## చెలి చిట్కా

పులిహోర చేసేటప్పుడు అన్నం వుడికేసమయంలో ఒక చెంచా నెయ్యికాని, వెన్నకాని వేస్తే అన్నంముద్ద కాకుండా పొడిపొడిగా ఉంటుంది

# కుంభకర్ణుడి నిద్రకు కారణం

ఆధ్యాత్మికం

ఎంత లేపినా నిద్ర లేవకపోతే కుంభ కర్ణుడిలా నిద్ర ఏంటి అని అంటాం. అసలు కుంభ కర్ణుడు అంతలా నిద్రపోవటానికి కారణం ఏంటి? అసలేం జరిగింది? కైకసి పుత్రులైన రావణ, కుంభకర్ణ, విభీషణులు బ్రహ్మదేవుణ్ని సంతోషపెట్టి వరాలు పొందాలని ఘోరమైన తపస్సు ప్రారంభిస్తారు. రావణుడు వెయ్యి సంవత్సరాల తపస్సు పూర్తికాగానే ఒక తలను పూర్ణాహుతి కావిస్తూ పదివేల సంవత్సరాలు తపస్సు చేసి తన పదో తలను కూడా అహుతి చేయబోతుండగా బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటాడు. తనకు మరణం లేని వరం ప్రసాదించమంటాడు. అలాంటి వరం ప్రసాదించడం అసాధ్యమంటూ మరేమైనా కోరుకొమ్మంటాడు బ్రహ్మ మానవులు తనకు గడ్డిపరకల వంటివారని, కనుక దేవతలు, గరుడ, గంధర్వ, పన్నగ, యక్షుల చేతిలో చావు లేకుండా వరం కోరుతాడు రావణుడు. అలాగేనని అనుగ్రహించిన బ్రహ్మ రావణుడు బలి ఇచ్చిన తొమ్మిది తలలు తిరిగి పుట్టేలా కూడా వరం ఇస్తాడు. కుంభకర్ణుడు గ్రీష్మ రుతువులో అగ్ని మధ్య నిలబడి, వర్షరుతువులో వానలో తడుస్తూ, శిశిరరుతువులో నీటి నడుమ నిలబడి పదివేల సంవత్సరాలు తపస్సు చేస్తాడు, అతడి తపస్సుకు మెచ్చి పరమేష్టి, వరమీయ సంకల్పించగానే అతడికి వరాలు ప్రసాదించవద్దని దేవతలు అడ్డుపడతారు. సరస్వతీదేవి కుంభకర్ణుడి నాలుకపై ప్రవేశపెట్టి బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటే నిర్దయ బదులు సరస్వతీదేవి ప్రేరణత నిద్దుర కావాలంటాడు కుంభకర్ణుడు. తథాస్తు అంటాడు కమలాసనుడు. ముగ్గురు సోదరులు ఒకేసారి పదివేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసినా వారి బుద్ధులను బట్టి వరాలు పొందగలిగారు. లోకాలను జయించి చిరంజీవి కావాలనుకున్న రావణుడి కోరిక నెరవేరలేదు. కోరకకుండానే చిరంజీవి కాగలిగాడు విభీషణుడు. కుంభకర్ణుడు శయన మందిరంలో నిద్రావస్థలో ఉండిపోయాడు.

# మీ చర్మానికి ఏం క్రీమ్



ఒక్కొక్కరిదీ ఒక్కో చర్మ తీరు అన్న విషయం తెలిసిందేగా! అలాంటప్పుడు అమ్మకో, స్నేహితురాలికో నిప్పిన క్రీమ్ మీకెలా నప్పుతుంది? కాబట్టి, మీ చర్మానికి ఏం కావాలో తెలుసుకుని వాడితేనే.. కావాల్సిన ప్రయోజనం పొందుతారు కాబట్టి..

**జిడ్డు చర్మమా?** విపరీతంగా నూనెలు కారుతోంటే.. హైలురోనిక్ యాసిడ్ ఉననన సీరమ్ లేదా క్రీము వాడండి. ఇది జిడ్డును తగ్గంచడమే కాదు, చర్మ ఆరోగ్యాన్నీ సంరక్షిస్తుంది. జిడ్డే కాదు, రంధ్రాలు పెద్దగా తెరుచుకున్నట్లు కనిపిస్తోంటే నియాసినమైడ్ ఉత్తమ ఎంపిక.

**ఇక పొడిచర్మమైతే..** లాక్టిక్ యాసిడ్, గ్లైకాలిక్ యాసిడ్‌లు ఎంచుకుంటే సరి. ఇవి చర్మరంధ్రాల్లోకి చేరిన మృతకణాలు తొలగించి, యాక్నే రాకుండా చూస్తాయి. మరీ ఎండిపోయనట్లు కనిపిస్తోంటే హైలురోనిక్ యాసిడ్, సెరమైడ్ నరకీములు వాడొచ్చు. ఇవి చరనమంలో తేమను బయటికి పోకుండా ఆపి, మెరిసేలా చూస్తాయి. యవ్వనంగా కనిపించాలంటే ఆర్గాన్, జొజొబా ఆయిల్ ఉన్న క్రీములను వాడితే సరి.

**. మొటిమలు ఎక్కువా?** అయితే సాల్సిలిక్ యాసిడ్, క్లే ఆధారిత ఉత్పత్తులను ఎంచుకోండి. నియాసినమైడ్ చర్మరంధ్రాలను శుభ్రం చేసి, యాక్నేని రానివ్వదు. జెంజాల్ పెరాక్సైడ్ ఉన్నవీ వీటి బారి నుంచి రక్షించేవే. ముప్పై దాటకుండానే ముఖంపై ముడతలు సాధారణం అయి పోయాయి కదూ! రెటినాల్ ఉననన క్రీములు ఆడండి. వృద్ధాప్యఛాయల్ని ఇది నెమ్మదింపజేస్తుంది. అయితే రానరతి మాత్రమే వాడాలి. పగలు కనీసం 30 ఎస్‌పిఎఫ్ ఉన్న సన్‌స్క్రీన్ లోషన్ తప్పనిసరి. ఇంకా కొలాజెన్, పెప్టైడ్ ఉన్న. రకాలను ఎంచుకుంటే తగినంత తేమతోపాటు, చర్మ సాగే గుణం కోల్పోకుండా కాపాడతాయి.

# మామిడి బజ్జీలు



**కావల్సినవి :** బియ్యపిండి- కప్పు, శెనగపిండి-ముప్పావు కప్పు, మామిడికాయ తురుము- అరకప్పు, ఉల్లిపాయలు-అరకప్పు, ఉల్లికాడలు- అరకప్పు, కొత్తిమతీర-పావు కప్పు, చాట్ మసాలా-అర టీస్పూను, కరివేపాకు- టేముల్‌స్పూను, పుదీనా-టేముల్ స్పూను, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి-రెండు రెబ్బలు, జీలకర్ర పొడి- అర టీస్పూను, పచ్చిమిర్చి-ఒకటి బేకింగ్‌సోడా-చిటికెడు, వాము-పావు టీస్పూను, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా, ఉప్పు తగినంత,

**తయారీ :** ముందుగా అల్లం, వెల్లుల్లిని మెత్తని పేస్ట్‌లా చేసుకొని పెట్టుకోవాలి. ఆపై మిగిలిన పదార్థాలన్నింటినీ ఒక బౌల్‌లో వేసి నీళ్లు పోస్తూ బజ్జీల పిండిలా జారుడుగా కలుపుకోవాలి. ఆ తర్వాత నూనె వేడి చేసి ఈ మిశ్రమాన్ని మనకు నచ్చిన సైజులో బజ్జీల్లా వేసుకొని వేయించుకోవాలి. బంగారం రంగు వచ్చిన తర్వాత దింపి సర్వ్‌చేస్తే సరి.




# మలేసియా మాస్టర్స్ ఫైనల్స్‌లో సింధు ఓటమి

**ఢిల్లీ:** భారత్ షట్లర్ పీవీ సింధు భారత్‌ను తీవ్ర నిరాశ పరిచింది. కౌలాలంపూర్‌లో ఆదివారం జరిగిన మలేషియా మాస్టర్స్ ఫైనల్లో చైనాకు చెందిన వాంగ్ జి యి చేతిలో 21-16, 5-21, 16-21 తేడాతో పరాజయం పాలైంది. దీంతో రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సెమీ ఫైనల్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన బుసానన్ ఒంగ్‌బమ్రుంగ్ ఫాన్‌పై కళ్లు చెదిరే స్మాష్‌లతో అలరించిన సింధు, ఫైనల్లో ఆ దూకుడు కనపరచ లేకపోయింది. హోరా హోరీగా సాగిన మొదటి గేమను వాంగ్ 21-16తో ముగించింది. అనంతరం రెండో గేమ్‌లో సింధు రెచ్చిపోయి ఆడింది. స్మాష్‌లు, రిటర్న్‌లతో వాంగ్ జిపై పూర్తి ఆధిపత్యం కనపరిచింది. దీంతో రెండో గేమ్ 5-21 తేడాతో సింధు వశం అయింది. అయితే చివరి గేమ్‌లో మాత్రం భారత్ షట్లర్ వెనుకబడి పోయింది. మూడవ గేమ్‌ను 16-21తో కోల్పోయి రన్నరప్‌తో సరిపెట్టుకుంది.



## వరల్డ్ కప్ కోసం అమెరికాకు రోహిత్ టీమ్

### తొలి బృందంలో కెప్టెన్ తోపాటు 10 మంది

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ కోసం కెప్టెన్ రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా తొలి బృందం అమెరికా చేరుకుంది. ఈ బృందంలోని ప్లేయరున శనివారం రాత్రి ముంబాయి ఎయిర్ పోర్టులో ఫ్లైట్ ఎక్కారు. రోహిత్ శర్మతో పాటు, సూర్యకుమార్ యాదవ్, ఖలీల్ అహ్మద్, అక్షర్ పటేల్, శుభ్‌మన్ గిల్, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, శివమ్ దూబే అమెరికాకు చేరుకున్నారు. వీరితో పాటు టీమిండియా కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా ఉన్నారు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజను ఆదివారంతో ముగియడంతో విరాట్ కోహ్లీతో పాటు, జైస్వాల్, శాంసన్ సంజూ, చహల్, రిజర్వ్ ప్లేయర్లు ఆవేశ్ ఖాన్, ఖలీల్ అమ్మద్, రింకూ సింగ్ నేడో, రేపో అమెరికాకు బయలు దేరనున్నారు. కాగా జూన్ 2 నుండి ప్రారంభమయ్యే టీ-20 వరల్డ్ కప్-2024కు అమెరికా, న్యూజిలాండ్ దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా జూన్ 5న న్యూయార్క్‌లోని నవుసా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో తన తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో ఆడనుంది. ఇదే నెల 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్న భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఇదే స్టేడియంలో హైవోల్టేజీ మ్యాచ్ జరనుంది.

# టి 20 సిరీస్‌లో వెస్టిండీస్ విధ్వంసం

## 16 పరుగుల తేడాతో సఫారీలపై విండీస్ విజయం

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ప్రారంభానికి ముందు టోర్నీ ఆతిథ్య దేశాల్లో ఒకటైన వెస్టిండీస్‌కు శుభ సూచకమైన విజయాన్ని చవిచూసింది. సొంత గడ్డపై దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీ 20 సిరీస్‌ను వెస్టిండీస్ జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టైటిల్‌ను కైవసం చేసుకుంది. జమైకా వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో విండీస్ 16 పరుగుల తేడాతో సఫారీలను చిత్తు చేసి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 స్కోరు తేడాతో చేజిక్కించుకుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు చేయగా, ఛేదనలో తొలుత పోటీ ఇచ్చి, ఆ తర్వాత పట్టు విడిచిన సఫారీలు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 191 పరుగులకు పరిమితమై లక్ష్యానికి 17 పరుగుల దూరంలో నిలిచిపోయాయి. కాగా ఈ మ్యాచ్‌లో బ్యాటర్లు విజృంభించడంతో వెస్టిండీస్ భారీ స్కోరు చేసింది. బ్రాండన్ కింగ్ 36 పరుగులు, కైల్ మేయర్స్ 32 పరుగులు, రోస్టన్ ఛేజ్ 67 పరుగులు, ఆండ్రీ ఫ్లెచర్ 29 పరుగులు, రొమారియా షెపర్డ్ 26 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్‌లతో సత్తా చాటారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడి, పీటర్, ఫెహ్లుక్వాయో తలో 2 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు విండీస్ స్పిన్నర్ గుడకేశ్ మోటీ (4-0-22-3) అడ్డుకట్ట వేశాడు. మోటీ తన స్పిన్ మాయాజాలంతో ప్రొటీస్ బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. మోటీతో పాటు రోస్టన్ ఛేజ్ (4-0-26-1), షెపర్డ్ (4-0-23-1) కూడా సత్తా చాటడంతో దక్షిణాఫ్రికాకు ఓటమి తప్పలేదు. ఆదిలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు డికాక్ 41 పరుగులు, రీజా హెండ్రిక్స్ 34 మెరుపు వేగంతో పరుగులు రాబట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.





# ఐసిసి టి 20ల్లో రోహిత్‌ను అధిగమించిన బాబర్

**ఢిల్లీ:** అంతర్జాతీయ టీ 20ల్లో టీమిండియా కెప్టెన్, బ్యాటర్ రోహిత్ శర్మను పాకిస్థాన్ క్రికెట్ జట్టు కెప్టెన్, బ్యాటర్ బాబర్ అజమ్ అధిగమించాడు. అంతర్జాతీయ టీ 20 మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్‌ను దాటేశాడు. ఎడిజ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ 20 మ్యాచ్‌లో 32 పరుగు చేయడం ద్వారా బాబర్ ఈ ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌తో జరిగని మ్యాచ్‌లో బాబర్ 26 బంతుల్లో 32 పరుగులు చేశాడు. అయితే ఈ స్కోర్ పాకిస్థాన్ జట్టును గెలిపించలేకపోయినా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో తన స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. తాజాగా చేసిన స్కోర్‌తో బాబర్ అజమ్ అంతర్జాతీయ టీ 20 మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్న రోహిత్ శర్మను వెనక్కి నెట్టి దాన్ని ఆక్రమించుకున్నాడు. రోహిత్ శర్మ మొత్తం 151 ఇంటర్నేషనల్ టీ 20 మ్యాచ్‌ల్లో 143 ఇన్నింగ్స్ ఆడి 139.97 స్ట్రైక్ రేట్‌తో 3,974 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో బాబర్ అజమ్ 3,987 పరుగులతో రోహిత్ శర్మను అధిగమించి రెండో స్థానంలోకి చేరుకున్నాడు. బాబర్ మొత్తం 118 మ్యాచ్‌లలో 111 ఇన్నింగ్స్ ఆడి 129.91 స్ట్రైక్ రేట్‌తో 3,987 పరుగులు చేశాడు. ఈ జాబితాలో భారత్‌కు చెందిన స్టార్ బ్యటర్ విరాట్ కోహ్లీ 4,037 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.



## వరల్డ్ వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ (ఐడబ్ల్యూఎఫ్) వరల్డ్ యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణంతో మురిసింది. భారతన యువ లిఫ్టర్ బేదాబ్రత్ భరాలీ తన శక్తియుక్తులన్నింటినీ ఒడ్డి స్వర్ణంతో మెరిశాడు. పెరూలోని లిమా వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్‌లో దీన్ని సాధించాడు. పురుషుల 73 కిలోల విభాగంలో బరిలోకి దిగిన బేదాబ్రత్ భరాలీ స్నాచ్‌లో 136 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 160 కిలోలతో మొత్తంగా 296 కిలోలు ఎత్తి అగ్రస్థానంలో నిలిచాడు. కాగా పురుషుల 81 కిలోల కేటగిరీలో సాయిరాజ్ స్నాచ్‌లో కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు.

# వర్షంతో కారు పాడైతే నో ఇన్సూరెన్స్..

**ముంబై, మే 26:** ఈ రోజుల్లో రోజువారీ అవసరాలకు కారును వాడే వారి సంఖ్య పెరుగుతుంది. అయితే రానున్న వర్షాకాలం అందువల్ల భారీ వర్షపాతం, వరదలు, విపరీతమైన ప్రమాదాలు కారు దెబ్బతీసే ప్రమాదం ఉంది. దాని మరమ్మతుల సమయంలో మనం ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా వరదల కారణంగా కార్లు మునిగిపోవడం లేదా కుండపోత వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న నాలాల్లో కార్లు కొట్టుకుని పోవడం వంటి భయానక విడియోలు మనం చూస్తూనే ఉంటాం. ఈ ఇబ్బంది నుంచి బయటపడడానికి చాలా మంది సమగ్రమైన కారు బీమా పాలసీలు తీసుకుంటూ ఉంటారు.



అయితే కారు బీమా తీసుకునే సమయంలో అవగాహన లోపంతో చేసే చిన్న తప్పులు పెద్ద నష్టాన్ని కలుగచేస్తాయి. సాధారణంగా హైడ్రో స్టాటిక్ లాక్ లేదా హైడ్రోలాక్ అని పిలుస్తారు. చాలా సమగ్ర బీమా పాలసీలు హైడ్రోలాక్‌ను కవర్ చేయవు. ఎందుకంటే ఇది తరచుగా కారు వినియోగదారుడి నిర్లక్ష్య ప్రవర్తన పరిగణిస్తారు. సీజ్ చేసిన ఇంజిన్‌ను రిపేర్ చేయడం చాలా ఖరీదైనది. అందుకే చాలా బీమా కంపెనీలు ఇటువంటి పరిస్థితుల కోసం రూపొందించిన యాడ్-ఆన్ కవర్‌లను అందిస్తాయి. వీటిని తరచుగా ఇంజిన్ ప్రొటెక్ట్ లేదా ఇంజిన్ కవర్ అని పిలుస్తారు. ముఖ్యంగా వర్షాకాలంలో మీ కారు ఇంజిన్‌కు నీటి-సంబంధిత నష్టం గురించి మీరు ఆందోళన చెందుతుంటే అటువంటి యాడ్-ఆన్‌ను పరిశీలించాలి. ఒక సమగ్ర కారుబీమా సాధారణంగా ప్రకృతి చర్యల వల్ల మీ కారుకు జరిగే నష్టాన్ని కవర్ చేస్తుంది. కారుపై చెట్టు లేదా విద్యుత్ స్తంభం పడిపోవడం లేదా గుంతలు మీ కారు సస్పెన్షన్ సిస్టమ్‌ను దెబ్బతీయడం వంటి సంఘటనలు ఇందులో ఉండవచ్చు. ఈ కవరేజ్ సాధారణంగా అవసరమైన మరమ్మతుల కోసం చెల్లిస్తుంది. అయితే మీరు మీ బీమా పాలసీ కోసం జీరో డిప్రిసియేషన్ యాడ్-ఆన్‌ను ఎంచుకుంటేనే మీ కారుకు జరిగిన నష్టాలు, మరమ్మతుల కోసం మీరు 100శాతం క్లెయిమ్ పొందవచ్చు. జీరో డెప్ లేదా బంపర్-టు-బంపర్ ఇన్సూరెన్స్ అని కూడా పిలుస్తారు. ఇది ఒక రకమైన వాహన బీమా, ఇది తరుగుదల కోసం లెక్కలు లేకుండా మరమ్మతులు లేదా దెబ్బతిన్న కారు భాగాలను మార్చడానికి పూర్తి ఖర్చు కోసం కవరేజీని అందిస్తుంది. అంటే కారులో కొంత భాగాన్ని దాని బంపర్‌ని మార్చవలసి వచ్చినప్పటికీ బీమా కంపెనీ ఎలాంటి తరుగుదల లేకుండా కొత్త పార్ట్ మొత్తం ఖర్చును కవర్ చేస్తుంది. వరదల సమయంలో కారు పాడైపోయినా లేదా ధ్వంసమైనా ఇది సాధారణంగా సమగ్ర బీమాకు సంబంధించిన మొత్తం నష్టపాలసీ కింద కవర్ అవుతుంది. ఈ సందర్భంలో బీమాదారు కారు బీమా చేయబడిన మొత్తాన్ని మీకు చెల్లిస్తారు. కొండచరియలు విరిగిపడడం వల్ల వాహనంపై వడగళ్లు లేదా రాళ్లు పడడం వంటి ఇతర రకాల వర్షాలకు సంబంధించిన నష్టాలకు సమగ్ర కారు బీమా సాధారణంగా వర్తిస్తుంది. కురుసునతన్న వర్షాల కారణంగా రోడ్డు పరిస్థితుల కారణంగా కారు పాడైపోతే పాలసీకి సంబంధించిన ప్రత్యేకతలను బట్టి బీమా కంపెనీ మరమ్మతు ఖర్చులను భరిస్తుంది.

# ఎల్ఐసి ధన్‌వృద్ధి పాలసీ ఉపసంహారణ

**ముంబై, మే 26:** దేశంలో అతిపెద్ద బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. తన ధన్ వృద్ధి పాలసీని ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. ఇది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, వ్యక్తిగత జీవిత బీమా పాలసీ. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా పాలసీదారులు రక్షణ, పొదుపు రెండింటి ప్రయోజనాలను ఏకకాలంలో పొందుతున్నారు. పాలసీదారుడు పాలసీ వ్యవధిలో మరణిస్తే, అతని నామినీ కూడా గ్యారెంటీ రిటర్న్‌ల ప్రయోజనాన్ని పొందుతారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం, ఎల్ఐసి ధన్ వృద్ధి పాలసీ ప్లాన్ 869, యుఐఎన్ 512ఎన్362వి02 ఫిబ్రవరి 2న ప్రారంభించింది. ఇది ఏప్రిల్ 1, 2024న ఉపసంహరించుకుంది. 10, 15, 18 సంవత్సరాల కాలానికి ఈ పాలసీలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పాలసీని కొనుగోలు చేయడానికి కనీస వయస్సు 90 రోజుల నుంచి 8 సంవత్సరాల వరకు ఉంది. గరిష్ట వయస్సు 31 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంది. ఈ పాలసీపై రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. ఈ పాలసీలో మీరు రూ.1.25 లక్షల కనీస హామీ మొత్తాన్ని పొందుతున్నారు. అయితే ఎల్ఐసి ఈ పాలసీని నిలిపివేసింది. మీరు దానిని సరెండర్ చేయాలనుకుంటే, పాలసీని సరెండర్ చేయడానికి సంబంధించిన నియమాల గురించి మేము మీకు తెలియచేస్తున్నాము. ఎల్ఐసి నిబంధనల ప్రకారం, పాలసీని కొనుగోలు చేసిన తర్వాత, పాలసీదారు తన అవసరాన్ని బట్టి ఎప్పుడు కావాలంటే అప్పుడు పాలసీని సరెండర్ చేయవచ్చు. ఇలా చేసినప్పుడు, ఎల్ఐసి సరెండర్ విలువ లేదా ప్రత్యేక సరెండర్ విలువను చెల్లిస్తుంది. మొదటి మూడేళ్లలో పాలసీ సరెండర్‌పై ఎల్ఐసి సింగిల్ ప్రీమియంలో 75శాతం సరెండర్ విలువగా చెల్లిస్తుంది.

## వాణిజ్యం

# గోల్డ్ లోన్ తీసుకునేవారికి హెచ్చరిక..

**ముంబై, మే 26:** అత్యవసర సమయాల్లోప్రజలు ఎక్కువగా గోల్డ్ లోన్ కోసం వెళుతుంటారు. పైగా ఎటువంటి డాక్యుమెంట్లు అవసరం లేకుండా లోన్స్ పొందటం వీలుండడంతో ప్రజలు దీనిని ఎంపిక చేసుకుంటుంటారు. అయితే దేశంలో ఇటీవలి కాలంలో విపరీతంగా పెరుగుతున్న పసిడి రుణాలపై ఆర్‌బిఐ ఆందోళన చెందుతున్న విషయం విదితమే. 2024లో బంగారు రుణాల పెరుగుదల 17శాతంగా ఉన్నాయి. ఇప్పుడు సర్క్యులేషన్లే ఉన్న ఒక వార్త ప్రకారం గోల్డ్ లోన్ ఇఎంఐలను చెల్లించని వ్యక్తుల బంగారు రుణాలను తిరిగి రెన్యూవల్ బ్యాంకులు అన్ని శాఖలను కోరినట్లు తెలుస్తోంది. అటువంటి గోల్డ్ లోన్ కస్టమర్ రుణం మొత్తాన్ని తిరిగి చెల్లించమని, రుణాన్ని మూసివేయమని సకాలంలో రుణ చెల్లింపులు చేయని ఖాతాదారుల లోన్స్ రెన్యువల్ చేయవద్దని దేశంలోని చాలా బ్యాంకులు తమ శాఖలకు సూచించినట్లు సమాచారం. అయితే ఒకసారి లోన్ అకౌంట్ క్లోజ్ అయిన తర్వాత కస్టమర్లు మళ్లీ కొత్త లోన్ తీసుకోవచ్చని తెలుస్తోంది. ఒక వ్యక్తి గోల్డ్ లోన్ తీసుకుని కొన్ని కారణాల వల్ల అతను నెలవారీ రుణాన్ని తిరిగి చెల్లించలేకపోవడం తరచుగా జరుగుతుంటాయి. అటువంటి పరిస్థితిలో కొంత సమయం తర్వాత రుణ మొత్తం పెరుగుతుంది. ఇది కస్టమర్‌పై ప్రభావం చూపుతుంది. అదే సమయంలో బంగారం ధర కూడా కాలక్రమేణా పెరుగుతోంది. ఇటువంటి సమయంలో కస్టమర్లు తాము రుణం తీసుకున్న బ్రాంచ్‌లో గోల్డ్ లోన్ రెన్యూవల్ చేసుకుంటారు. ఇది వారికి భారీ జరిమానాలు, వాయిదాల డిఫాల్ట్ నుంచి ఉపశమనం అందిస్తుంది. అయితే రుణాన్ని రెన్యూవల్ చేసుకునేందుకు ఎక్కువ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా కస్టమర్ బంగారం విలువలో 75శాతం వరకు గోల్డ్ లోన్ పొందుతారు. బ్యాంకులు గోల్డ్ లోన్ విషయంలో నెలవారీ లోన్ ఇఎంఐ చెల్లింపు పద్ధతితో



పాటు ఏకకాలంలో రుణాన్నిపొంది గడువుచివరిలో అసలు, వడ్డీ మొత్తాన్ని కలిపి చెల్లించేందుకు వెసులుబాటును కలిగి ఉంటాయి. ప్రస్తుత ఆర్‌బిఐ చర్యలు గోల్డ్ లోన్స్ విషయంలో దీర్ఘకాలిక నష్టాలను తగ్గించడానికి సమీప భవిష్యత్తులో రుణదాతలవ్యాపారంలో అస్థిరతనుపెంచుతాయని రేటింగ్ ఏజెన్సీ ఫిట్చ్ అభిప్రాయపడింది.

# సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా వ్యక్తిగత రుణం సాధ్యమే..

**న్యూఢిల్లీ, మే 26:** క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక శ్రేయస్సుకు కీలకమైన కొలమానం. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుంచి 850 వరకు ఉంటాయి. 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ అనుకూలమైనదిగా పరిగణిస్తారు. అయితే 400-500 మధ్య స్కోర్ తక్కువగా పరిగణిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ 600 నుంచి 700 మధ్య ఉంటే మీరు లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. మీరు ప్రస్తుతం మంచి ఆదాయాన్ని కలిగి ఉంటే లేదా భవిష్యత్తులో అధిక సంపాదనకు అవకాశం ఉంటే మీరు మీ రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ఇది చూపిస్తుంది. ఇది మీ లోన్ ఆమోదం అవకాశాలను బాగా మెరుగుపరుస్తుంది. మీ జీవిత భాగస్వామి లేదా కుటుంబసభ్యుడు మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉంటే రుణం కోసం దరఖాస్తు చేయడం వల్ల మీ లోన్ ఆమోదం పొందే అవకాశాలు



పెరుగుతాయి. వారి బలమైన క్రెడిట్ చరిత్ర మీ తక్కువ క్రెడిట్ స్కోర్‌ను భర్తీ చేయగలదు. కొంత మంది రుణదాతలు తక్కువ క్రెడిట్ స్కోర్‌లతో కూడా మీరు కొలేటరల్‌ను అందిస్తే, నిర్దిష్ట రుణదాతలు మీ వ్యక్తిగత రుణాన్ని ఆమోదించవచ్చు. ఇందులో షేర్లు, ఆస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు లేదా బంగారం వంటి ఆస్తులు ఉండవచ్చు. మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చడానికి సమయం పట్టినప్పటికీ, మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని సరిదిద్దడంపై దృష్టిపెట్టడం ఉత్తమ దీర్ఘకాలిక పరిష్కారం. ఇప్పటికే ఉన్న అప్పులను తిరిగి చెల్లించాలి. అలాగే మీ ఖర్చు అలవాట్లను మెరుగుపర్చాలి. సకాలంలో ఇఎంఐ చెల్లింపులు చేయాలి. అలాగే యుటిలిటీ బిల్లులను సకాలంలో చెల్లించాలి. ఈ చిన్న దశలు మీ క్రెడిట్ స్కోర్‌ను క్రమంగా పునరుద్ధరిస్తాయి.

# ఇక నుంచి విడియో రూపంలో ఐపిఒ సమాచారం..

**ముంబై, మే 26:** కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) కీలక నిర్ణయం తీసు కుంది. ఈ నిర్ణయంతో పెట్టుబడిదారులకు లబ్ధి చేకూరనుంది. సెబి ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)ని ప్రారంభించే కంపెనీలకు కొత్త నిబంధనలను జారీ చేసింది. సాధారణంగా ఏదైనా కంపెనీ ఐపిఒగా రావాలంటే, సెబీకి దరఖాస్తు చేసుకోవాలి. సెబీకి ఆర్హెచ్పీ, డిఆర్హెచ్పీ ఫైల్ చేయాలి. ఈ పత్రాల్లో కంపెనీ సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుంది. అయితే ఈ సమాచారాన్ని సామాన్య ఇన్వెస్టర్లు అర్థం చేసుకోవడం కష్టంగా ఉంటుంది. అందుకే సెబి కంపెనీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని విడియో రూపంలో తీసుకురావాలని సెబి ఆదేశించింది. దీని వల్ల సాధారణ పెట్టుబడిదారులు ఆర్హెచ్పీ, డీఆర్హెచ్పీని అర్థం చేసుకోవడానికి వీలుం టుంది. ఇటీవలి సర్క్యులర్‌లో, డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి), రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పి), మెయిన్-బోర్డ్ పబ్లిక్ ఇష్యూల కోసం ప్రైస్ బ్యాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లను సులభంగా ఆడియో-విజువల్ ఫార్మాట్‌లో రూపొందించాలని సెబి పేర్కొంది. ఇంటర్‌నెట్, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఫైన్‌ఫ్లూన్సర్‌ల ద్వారా మైక్రో బ్లాగింగ్ ప్లాట్ ఫారమ్‌లలో పబ్లిక్ ఇష్యూకి సంబంధించి అందించిన ఏదైనా ఇతర పత్రం, కంటెంట్ లేదా సమాచారంపై ఆధారపడవద్దని పెట్టుబడిదారులను కోరే బహిర్గతం కూడా ఏవి కంటెంట్‌లో తప్పనిసరిగా ఉంటుందని రెగ్యులేటర్ తెలిపింది. మార్గదర్శకాల ప్రకారం, ఏవి కంపెనీ వ్యాపారం, ప్రమోటర్, నిర్వహణ, ఆర్థిక సమాచారం, పెండింగ్‌లో ఉన్న చట్టపరమైన విషయాలు, నష్టాలు, సాధారణంగా డ్రాఫ్ట రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌లో ఉండే ఇతర వివరాలను కవర్ చేయాల్సి ఉంటుంది. మొదట్లో ఈ విడియోలు ఇంగ్లిష్, హిందీలో అందుబాటులోకి వస్తాయి. జులై 1 నుంచి డిఆర్‌హెచ్‌పిలను ఫైల్ చేసే కంపెనీలకు స్వచ్ఛందంగా దీన్ని అమలు చేయవచ్చు. అయితే అక్టోబర్ ఒకటి తర్వాత దాఖలు చేసిన డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌లకు విడియో తప్పనిసరి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.